
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

11-11-2022 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 281, పేజీలు : 10+4 వెల : 6.50


160 మందితో బిజెపి గుజరాత్ అభ్యర్థుల జాబితా 5లో

బాణాసంచా ఫ్యాక్టరీలో పేలుడు, ఐదుగురు మృతి

## ఢిల్లీ లిక్కర్ స్కాం

# మరో ఇద్దరు అరెస్ట్



### శరత్‌చంద్రారెడ్డి కీలక సూత్రధారి

### వారం రోజుల కస్టడీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు10:** ఢిల్లీ మద్యం కుంభకోణం వ్యవహారంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) దూకుడు పెంచింది. మద్యం వ్యాపారంతో సంబంధం ఉన్న మరో ఇద్దరిని అరెస్ట్ చేసింది. తెలుగు రాష్ట్రాలకు చెందిన శరత్ చంద్రారెడ్డి, మద్యం వ్యాపారి వినయ్‌బాబును అరెస్ట్ చేసినట్లు ఈడీ వర్గాలు వెల్లడించాయి. ఈ ఇద్దరికి రూ.కోట్ల విలువైన మద్యం వ్యాపారం ఉందని ఈడీ పేర్కొంది. ఢిల్లీ మద్యం పాలసీకి అనుగుణంగా ఈఎండీలు చెల్లించినట్లు శరత్‌పై అభియోగాలున్నాయి. శరత్ చంద్రారెడ్డి అరబిందో గ్రూపులోని కంపెనీలకు, ట్రైడెంట్ లైఫ్ సైన్సెస్ సంస్థలోనూ డైరెక్టర్‌గా ఉన్నారు. మద్యం కుంభకోణం కేసులో ట్రైడెంట్ లైఫ్ సైన్సెస్‌ను ఎఫ్ఆర్ఐలో గతంలో సిబిఐ ఎఫ్ఆర్ఐలో చేర్చింది. ఈ వ్యవహారంలో మనీలాండరింగ్ ఆరోపణలపై ఈడీ దర్యాప్తు చేస్తోంది. దీనిలో భాగంగా సెప్టెంబర్ 21,22,23 తేదీల్లో ఢిల్లీలో శరత్ చంద్రారెడ్డిని ఈడీ అధికారులు ప్రశ్నిస్తున్నారు. ఢిల్లీ లిక్కర్ పాలసీకి అనుగుణంగా ఈఎండీలను శరత్ చెల్లించారు.

ఈ క్రమంలోనే ఆయన్ను విచారించిన ఈడీ... గురువారం డిల్లీలో అరెస్ట్ చేసింది. ఈ కేసులోనే గతంలో హైదరాబాద్‌కు చెందిన రాబిన్ డిస్ట్రిబ్యూషన్ ఎల్ఎల్‌పీ డైరెక్టర్ బోయినపల్లి అభిషేక్‌ను సిబిఐ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. శరత్ చంద్రారెడ్డి, వినయ్‌బాబులను ఈడీ అధికారులు ఢిల్లీ లోని రౌస్ అవెన్యూ ప్రత్యేక ≫2

# గ్రామీణ సహకారం మరింత పటిష్టం



## ●పారదర్శకంగా సహకార సంఘాల నిర్వహణ ●సంస్థల్లో కంప్యూటీకరణ, ఇంటర్నెట్ ●మల్టీపర్పస్ కేంద్రాలకు రూ. 12 వేల కోట్లు ●49 శాతం మండలాలకు డిసిసిబి నెట్‌వర్క్ సదుపాయం : సిఎం జగన్

**విజయవాడ.నవంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** రైతులకు సహకార వ్యవస్థ ఆర్థికంగా వెన్నుదన్ను నిలవాలన్న సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల నుంచి జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల వరకు అనేక నూతన మార్పులు చోటుచేసుకుంటున్నాయి. సీఎం జగన్ మార్గదర్శనంలో గ్రామీణ సహకార వ్యవస్థ పటిష్టానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ పెట్టింది.నష్టాల బాటలో ఉన్న సహకార సంఘాలను ఆర్థికంగాపరిపుష్టం చేస్తోంది. ఇప్పటికే గ్రామీణ సహకార వ్యవస్థల్లో పలు సంస్కరణలను తీసుకుని వచ్చింది.వాణిజ్య బ్యాంకుల తరహాలో సహకార బ్యాంకింగ్ రంగంలో కంప్యూటీకరణతో పాటుగా పూర్తి స్థాయిలో ఇంటర్నెట్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వస్తోంది. నిర్వీర్యంగా మారిన గ్రామీణ సహకార వ్యవస్థకు పూర్వవైభవాన్ని తీసుకుని వచ్చే దిశలో ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వ్యవసాయం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు అత్యంత ప్రాధాన్యత కూడుకున్నదని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి భావిస్తున్నారు.

ఈ క్రమంలో పెట్టుబడి అవసరాలతో పాటుగా ఆర్థికంగా సమృద్ధి సాధించే దిశలో సహకార వ్యవస్థను తీర్చిదిద్దుతుంది.సహకార వ్యవస్థ,ఏపీ సమాచార, పౌరసంబంధాల వర్గాల సమాచారాన్ని అనసరించి సిఎం జగన్మోహనరెడ్డి అధికారులకు సహకార సంఘాలకు సంబంధించి పలు మార్గదర్శకాలు జారీ చేసారు.సహకార వ్యవస్థకు సంబంధించి సిఎం జగన్ అధికారుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నారు.సహకార సంఘాలు పంట రుణాలకు మాత్రమే పరిమితయ్యే స్థితి నుంచి అన్ని రకాల అడ్వాన్సులు ఇచ్చే దిశకు తీసుకుని రావాల న్నారు. సహకార వ్యవస్థ పటిష్టంగా ఉంటే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా ఉంటుందన్నారు. ఆ దిశలో ఆయన అధికారులకు కీలకాదేశాలు ఇచ్చారు.

కోపరేటివ్ వ్యవస్థలో చోటు చేసుకున్న అవినీతి, అలసత్వం వంటి పరిస్థితుల్లో పూర్తి మార్పును తీసుకుని వచ్చే దిశలో ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు.గత ప్రభుత్వాలు తమ ప్రయోజనాల కోసం సహకార వ్యవస్థను బలహీన పర్చిందన్నారు. మన ప్రభుత్వం ఈ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకుని వస్తోంది.ఆప్కాబ్‌ను రైతులకు అత్యంత ప్రయోజనం కలిగించే దిశలో పటిష్టం చేయాలన్నారు. లాభాలల్లో ఉన్న జిల్లా సహకార బ్యాంకులు అనుసరిస్తున్న విధానాలపై నష్టాల్లో వున్న డిసిసిబిలకు అవగాహన కలిగించాలన్నారు. బ్యాంకింగ్ రంగంపై రైతులనుంచి వచ్చే ఫిర్యాదులు, సలహాలు, సూచనలు కుడా స్వీకరించి దానిపై తగిన విధంగా చర్యలను తీసుకోవాలని సీఎం జగన్మోహనరెడ్డి అన్నారు.

ఆర్బీకెల్లో కియోస్కలను సమర్ధవంతంగా వాడుకోవాలన్నారు. బ్యాంకింగ్ కార్యకలపాల్లోను క్లియోస్కల ద్వారా అప్‌లోడ్ చేసే సదుపాయంకుడా ఉండాలన్నారు. రైతులకు సంబంధించి డాక్యుమెంట్లును కియోస్కల ద్వారా అఫ్‌లోడ్ చేసే సదుపాయంకుడా ఉండాలన్నారు.అందుకు అనుగుణంగా కియోస్కల్లో మార్పులు, చేర్పులు చేయాలన్నారు, వ్యవసాయ అనుబంధ రంగాల్లో విప్లవాత్మక మార్పు దిశగా ప్రభుత్వం తీసుకు ≫2

## కడియద్దలో భారీ విస్ఫోటం

### బాణాసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు

### నలుగురు మృతి, పలువురికి తీవ్ర గాయాలు

**తాడేపల్లిగూడెం,నవంబరు 10,ప్రభాతవార్త:** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం కడియద్ద గ్రామంలో గురువారం రాత్రి భారీ విస్ఫోటనం సంభవించింది. అన్నవరం అనే వ్యక్తికి చెందిన బాణసంచా తయారీ కేంద్రంలో ఈ భారీ విస్ఫోటనం సంభవించింది. ఈ ప్రమాదంలో నలుగురు చనిపోగా, మరి కొందరు తీవ్రంగా గాయపడినట్లు ప్రాథమిక సమాచారం. మృతులు, గాయపడిన వారు ఎంతమంది అనేది పూర్తిగా తెలియరాలేదు. ఈ పేలుడు ధాటికి కడియద్ద గ్రామానికి సుమారు పది కిలో మీటర్ల దూరంలో ఉన్న తాడేపల్లిగూడెం పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీ, ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతాల్లో భూమి స్వల్పంగా కంపించిందంటున్నారు. ఘటనా స్థలంలో పెద్ద ఎత్తున చెలరేగిన మంటలను రెండు ఫైర్ ఇంజిన్లతో అగ్ని మాపక సిబ్బంది అదుపు చేస్తున్నారు. చెలరేగుతున్న మంటలు, భారీ శబ్దాలతో జనం భయభ్రాంతులకు గురవుతున్నారు. గాయపడిన వారిని తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అయితే భారీ విస్ఫోటనం జరిగిన ప్రదేశానికి చేరుకునేందుకు మార్గం సరిగా ≫6

# ప్రధాని పర్యటనకు భారీ ఏర్పాట్లు



ఏర్పాట్లను పరిశీలిస్తున్న విజయసాయి రెడ్డి తదితరులు

### మూడు లక్షల మందితో బహిరంగ సభ

### రూ.15 వేల కోట్ల ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు

### ఏర్పాట్లను పరిశీలించిన విజయసాయిరెడ్డి, మంత్రి గుడివాడ అమర్‌నాథ్, వైవి సుబ్బారెడ్డి

**విశాఖపట్నం, నవంబరు 10, ప్రభాతవార్త :** రెండు రోజుల పర్యటన నిమిత్తం విశాఖకు వస్తున్న ప్రధాని నరేంద్రమోడీకి రాష్ట్ర ప్రభుత్వం తరపున ఘన స్వాగతం పలకడంతో పాటు, ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో 12వ తేదీన మూడు లక్షల మందితో ప్రధాని బహిరంగ సభ నిర్వహించనున్నామని పార్లమెంటరీ పార్టీ నాయకులు, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ప్రధాని పర్యటన ఏర్పాట్లను, ఉమ్మడి విశాఖ జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రాంతీయ సమన్వయకర్త, టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌తో కలిసి గురువారం సాయంత్రం పరిశీలించారు. అనంతరం విలేకర్లతో విజయసాయిరెడ్డి మాట్లాడుతూ, విశాఖ, అనకాపల్లి జిల్లాలో నుంచి ప్రధాని సభకు రెండు లక్షల మంది హాజరవుతారన్నారు. శ్రీకుకాళం, విజయనగరం, ఎఎస్ఆర్ జిల్లాల నుంచి సుమారు లక్ష మంది జనం హాజరు కానున్నారని చెప్పారు. సుమారు 30 ఎకరాల ప్రాంగణంలో ప్రధాని సభా కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా 15వేల కోట్ల రూపాయల విలువైన వివిధ ప్రాజెక్టులను ప్రధాని జాతికి అంకితం చేస్తారని తెలియజేశారు. ఈ ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి, రాష్ట్ర ప్రజల ప్రయోజనాలకు ఎంతగానో ఉపయోగపడతాయని విజయసాయిరెడ్డి చెప్పారు. ఇది రాజకీయ సభ, ఎన్నికల సభ కాదని విజయసాయిరెడ్డి స్పష్టంచేశారు. ఎపి అభివృద్ధికి ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కలిసి కృషిచేస్తున్నారని వివరించారు. విశాఖ రైల్వే జోన్ విషయమై ప్రధానితో చర్చించనున్నామని విలేకర్ల అడిగిన ప్రశ్నకు విజయసాయిరెడ్డి సమాధానం చెప్పారు.

భోగాపురం ఎయిర్‌పోర్టుకు శంకుస్థాపన చేసే అంశాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామని, దీనిపై నిర్ణయం తీసుకోవడానికి సమయం చాలకపోవడంతో, ప్రధాని ప్రస్తుత పర్యటనలో ఈ కార్యక్రమం లేదన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణను నిరసిస్తూ కార్మికులు చేస్తున్న ఆందోళనను విలేకర్లు విజయసాయిరెడ్డికి దృష్టికి తీసుకురాగా, విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను తమ పార్టీ ముందు నుంచి వ్యతిరేకిస్తోందని, ప్రయివేటీకరణను నిరసిస్తూ ముందుగా పాదయాత్ర చేసింది తామేనని విజయసాయిరెడ్డి గుర్తుచేశారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటకీరణ అంశాన్ని మాకన్నా.. బిజెపి వాళ్లని అడిగితే బాగుంటుందని విజయసాయిరెడ్డి సూచించారు. స్టీల్‌ప్లాంట్‌లో రాష్ట్ర ప్రభుత్వానికి ఒక రూపాయి వాటా కూడా లేదని, ఇది పూర్తిగా కేంద్ర ≫2



### ప్రధాని పర్యటన వివరాలు ఇవీ..

**విశాఖపట్నం, నవంబరు 10, ప్రభాతవార్త :** ప్రధాని మోడీ శుక్రవారం సాయంత్రం విశాఖకు రానున్నారు. ప్రధాని విశాఖ పర్యటన నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. దాదాపు ఏడు వేల మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టారు. బాంబ్ స్క్వాడ్ బృందాలతో నగరాన్ని జల్లెడపడుతున్నారు. వీఐపీల నుంచి సామాన్య ప్రజల వరకు ప్రధాని పర్యటనలో పాల్గొనేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. విశాఖపర్యటనలో ప్రధాని మోడీ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకు స్థాపన చేయనున్నారు. ≫2

### ప్రజలను దోచుకుంటున్న

## సర్కార్

### మంగళగిరిలో లోకేష్


**మంగళగిరి, నవంబరు10, ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం కుడి చేత్తో పది రూపాయలు ఇచ్చి ఏడమ చేత్తో వందరూపాయాలు కొట్టేస్తుందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి నియోజకవర్గ పరిధిలోని తాడేపల్లి పట్టణం ప్రకాష్‌నగర్‌లో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాదుడే బాదుడు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ గెలిచిన వెంటనే కొండ ప్రాంతాల్లో నివసిస్తున్న వారికి ఇళ్ళ పట్టాలు ఇస్తామని హామి ఇచ్చి ఆర్కే ప్రజల్ని మోసం చేశారని అన్నారు. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ఇంటి పన్ను, చెత్తపన్ను కరెంట్ చార్జీలు, ఆర్టీసీ చార్జీలు విపరీతంగా పెంచి ప్రజల్నిల దారుణంగా దోచుకుంటున్నారని లోకేష్ ఆగ్రహం వ్యక్తంచేశారు. బాదుడే బాదుడు కార్యక్రమంలో భాగంగా నారా లోకేష్ తాడేపల్లి ప్రకాష్‌నగర్‌లో ఇంటింటికీ వెళ్ళి ప్రజల సమస్యలు నేరుగా అడిగితెలుసుకున్నారు. ఇటీవల మరణించిన టిడిపి కార్యకర్తల ఇళ్ళకు వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న కార్యకర్తలను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్పొరేషన్ వాటర్ అర్ధరాత్రి పూట ఇస్తున్నారని ఆసమయంలో నీళ్లు పట్టుకో ≫2

## శబరిమలైకి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, నవంబరు 10 ప్రభాతవార్త:** ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి శభరిమలై వెళ్లే శ్రీఅయ్యప్ప స్వామి భక్తుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్-కొల్లాం- సికింద్రాబాద్- కొట్టయాం-సికింద్రాబాద్‌ల మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లురైల్వే వర్గాలు తెలిపాయి.

సికింద్రాబాద్ నుంచి కొల్లాం వెళ్లే నెంబర్07117 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 20, డిసెంబర్ 04, 18, జనవరి 08 తేదీల్లో ప్రతి ఆదివారం సాయంత్రం 4:00 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి సోమవారం రాత్రి 11:00 గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొల్లాం నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్07118 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 22, డిసెంబర్ 06, 20, జనవరి 10 తేదీల్లో కొల్లాం నుంచి ప్రతి మంగళవారం తెల్లవారు జామున 2:30 గంటలకు బయల్దేరి బుధవారం ఉదయం 9:05 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ రైళ్ల మార్గం మధ్యలో కాచిగూడ, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్ నగర్, వనపర్తిరోడ్, గద్వాల, కర్నూలు, ద్రోణాచలం (డోన్), గుత్తి, తాడిపత్రి, ఎర్రగుంట్ల, కమలాపురం, కడప, రాజంపేట కోడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలారుపేట, సేలం, ఈరోడ్, తిరుప్పూర్,కోయంబత్తూరు, పాల్ఘాట్, త్రిశూల్, అలువ, ఎర్నాకులం, కొట్టాయం, చంగన్‌చెర్రి, తిరువళ్ల, ≫2

# ప్రధాని మోడీతో భేటీ కానున్న పవన్!



**విజయవాడ,నవంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** భారత ప్రధాని నరేంద్రమోడీ పర్యటనల్లో ఆసక్తి పరిణామాలు చోటు చేసుకునే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఈనెల 11,12 తేదిల్లో నరేంద్రమోడీ విశాఖలోను, పరిసర ప్రాంతాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.ఆయనతో కలసి అభివృద్ధి సిఎం జగన్‌కు పలు శంకుస్థాపనల్లో పాల్గొంటారన్నది అధికారిక సమాచారం.ఈ నేపథ్యంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కుడా రేపు విశాఖ వెళ్తున్నట్లు ఆ పార్టీ వర్గాల సమాచారం. ఆయనతో ప్రధాని మోడీ అధికారికంగా ప్రత్యేకంగా భేటీ అవుతున్నారు.ఈ విషయాన్ని బిజెపి,జెఎస్‌పి నేతలు స్పష్టంగానే చెబుతున్నారు.పవన్‌తో మోడీ తాజా పరిణామాలపై చర్చించే అవకాశం ఉందంటున్నారు.మరో వైపు కేంద్రం అనుసరిస్తున్న విధానాలపై తీవ్రంగా విరుచుకుపడుతున్న విపక్షాలతో పవన్ అంటకాగేందుకు చేస్తున్న ప్రయత్నాలను మోడీ ప్రశ్నించే అవకాశం ఉందంటూ కొందరు వ్యాఖ్యానిస్తున్నారు.

విశాఖ స్టీల్‌ప్లాంట్ విషయంలో ఈ మధ్య పవన్ ఘాటైన వ్యాఖ్యలను చేసారు. అంతేకాకుండా విశాఖ పరిణామాలనంతరం ఆయన బిజెపి నాయకులపైన వ్యంగ్యాస్త్రాలు సారించారు.ఈ అంశాలు పార్టీతో ఆయనకున్న మైత్రీ బంధంపైన పవన్‌కు ప్రధాని మార్గనిర్దేశనం చేసే అవకాశం ఉందంటున్నారు. ప్రధానిరాక సందర్భంగా భారతీయ జనతా పార్టీ నిర్వహించే భారీ ర్యాలీలో పవన్ పాల్గొంటారని ప్రచారం జరుగు తున్నా ఈ విషయంపై స్పష్టత రావాల్సివుంది. పవన్ విశాఖ పర్యటన మాత్రం ఖరారైందని జెఎస్‌పి వర్గాలు అధికారికంగానే వెల్లడించాయి. పవన్ హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయం శుక్రవారం ఉదయం ప్రత్యేక విమానంలో బయలుదేరి విశాఖ పట్టణం చేరుకుంటారు. రెండు రోజులపాటు విశాఖలో పర్యటిస్తారని జెఎస్‌పి వర్గాలు చెబుతున్నాయి.



అటవీ అమరవీరులకు నివాళులు అర్పిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

# ఎకో టూరిజం అభివృద్ధి

### అటవీ సంరక్షణ అందరి బాధ్యత

### అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో మంత్రి పెద్దిరెడ్డి

**తిరుపతి ప్రెస్‌క్లబ్,నవంబరు 10 ప్రభాతవార్త:** అటవీ సంరక్షణ అనేది కేవలం అటవీ శాఖది మాత్రమే కాదని,అది ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత అని రాష్ట్ర అటవీ,పర్యావరణ,విద్యుత్,భూగర్భ,గనుల శాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని తిరుపతిలోని ఎస్వీ జూపార్కు ఎదురుగా సంస్మరణ సభ జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి పెద్దిరెడ్డి విధి నిర్వహణలో ప్రాణ త్యాగాలు చేసిన అటవీ అమరవీరులకు పుష్పగుచ్ఛాలు సమర్పించి, రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో భాగంగా కొంతమంది అటవీ అధికారులకు ఆయుధాలను ఆయన చేతులమీదుగా అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పూర్వ కాలం నుండి ఎంతో మంది అటవీ సంపదను దోచుకుంటుంటే,ఆ సంపదను రక్షించే పనిలో అటవీ శాఖ సిబ్బంది నిమగ్నమై ఉన్నారని తెలిపారు.

అటవీ సిబ్బంది ఎదుర్కొంటున్న కష్టాలను తెలుసుకున్న దివంగత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి సిఎంగా ఉన్న సమయంలో తాను అటవీ శాఖా మంత్రిగా అధికారులకు 360 కొత్త వాహనాలను అందించడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎర్రచందనం అధికంగా ఉన్న 24 డివిజన్ల అధికారులకు గన్‌మ్యాన్‌లను అందించా ≫2

## పూరీ ఆలయానికి నడచి వెళ్లిన రాష్ట్రపతి 5లో



గురువారం కేంద్ర హోంమంత్రి అమిత్‌షా హిమాచల్ ప్రదేశ్‌లోని గురుద్వారాను సందర్శించిన దృశ్యం

# మరో ఇద్దరు అరెస్ట్

≫ కోర్టుకు తీసుకెళ్లారు. మధ్యహ్నం రెండు గంటల తర్వాత న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. ఇద్దరినీ 14 రోజుల కస్టడీకి ఇవ్వాలని న్యాయమూర్తిని ఈడీ తరఫు న్యాయవాది కోరారు. అయితే వారం రోజుల పాటు ఈడీ కస్టడీకి కోర్టు అనుమతించింది. ఇరు పక్షాల వాదనలు విన్న స్పెషల్ సిబిఐ కోర్టు ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. కేసు తదుపరి విచారణను 17వ తేదీకి వాయిదా వేసింది. ఇరువురి నిందితులను వారి భార్యలు కలిసేందుకు కోర్టు అనుమతించింది. సాయంత్రం 5 గంటల నుంచి 6 గంటల మధ్య కుటుంబ సభ్యులు వారిని కలవవచ్చని స్పష్టం చేసింది.

కాగా, ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో శరత్ చంద్రారెడ్డిని కీలక సూత్రదారిగా పేర్కొన్నట్లు ఈడీ అధికారులు తెలిపారు. ఢిల్లీ లిక్కర్ మార్కెట్‌లో 30శాతం తన గుప్పిట్లో పెట్టుకున్నారని,బినామీ కంపెనీల ద్వారా నిబంధనలకు విరుద్ధంగా 9 రిటైల్ జోన్స్‌ను శరత్‌రెడ్డి పొందారని కస్టడీ రిపోర్ట్‌లో ఈడీ పేర్కొంది, శరత్‌చంద్రారెడ్డి ఆధ్వర్యంలో సౌత్ గ్రూప్ ఏర్పాటు చేశారని ఈడీ స్పష్టం చేసింది. సౌత్ గ్రూప్ ద్వారా రూ.100 కోట్లు, వినయ్ నాయర్ ద్వారా రూ.100 కోట్లు ముడుపులు చెల్లించారని,శరత్‌చంద్రారెడ్డికి చెందిన 3 కంపెనీల ద్వారా ఇప్పటి వరకు రూ.64.35 కోట్లు అక్రమంగా సంపాదించారని ఈడీ తెలిపింది. రూ.60 కోట్లు ఇండో స్పిరిట్స్ కంపెనీకి తరలించాలని ఈడీ వెల్లడించింది. ప్రొసీడ్స్ ఆఫ్ క్రైమ్ క్లియర్‌గా కనిపిస్తున్నందునే ఆయనను కస్టడీకి ఇవ్వాలని కోరుతున్నామని కోర్టుకు విన్నవించారు.

**ఇడీ అధికారులు ఉద్యోగుల్ని వేధిస్తున్నారు**

కేసుకు సంబంధించిన వాదనలు వినిపించిన శరత్‌చంద్రారెడ్డి తరఫు లాయర్... లిక్కర్ స్కామ్‌లో ట్రైడెంట్, ఆర్గోనామిక్స్, అవంతిక కంపెనీల పాత్ర ఉందని ఈడీ ఆరోపిస్తోందని అన్నారు. వాటిపై శరత్‌రెడ్డి కంట్రోల్ ఉన్న విషయాన్ని సదరు కంపెనీ ఉద్యోగులు చెప్పారని ఈడీ పేర్కొన్న విషయాన్ని కోర్టుకు తెలిపారు. శరత్ వద్ద పనిచేసే ఉద్యోగి విచారణకు వెళ్లి వచ్చిన తర్వాత అతని వినికిడి శక్తి దెబ్బతిందని,దీన్ని బట్టి స్టేట్‌మెంట్స్ ఎలా రికార్డు చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చని అన్నారు.

కేసు విషయంలో ఈడీ ప్రొసీజర్ ఫాలో కావడం లేదన్న లాయర్... శరత్‌చంద్రారెడ్డి కంపెనీ ఉద్యోగులను ఈడీ అధికారులు వేధిస్తున్నందున చాలా మంది ఉద్యోగాలు వదిలి వెళ్తున్నారని కోర్టుకు చెప్పారు. శరత్‌రెడ్డి కంపెనీ ఉద్యోగిని గాయపరిచారంటూ ఆయన తరఫు లాయర్ చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని చెప్పారు. శరత్‌రెడ్డి అరెస్ట్ అనంతరం ఈ అంశాన్ని తెరపైకి తేవడం వెనుక అంతర్యం ఏంటని ఈడీ ఈరఫు న్యాయవాది ప్రశ్నించారు.

# గ్రామీణ సహకారం మరింత పటిష్టం

≫వస్తున్న సంస్కరణల్లో భాగంగా మల్టీ పర్పస్ సెంటర్ల నిర్మాణంపైన సిఎం జగన్ మాట్లాడుతూ గిడ్డంగుల నిర్మాణం వేగవంతంగా జరుగుతుందన్నారు. నిర్దిష్ట వ్యవధిలో నిర్మాణాల పూర్తికి కార్యచరణ ప్రణాళికను రూపొందించాలన్నారు.ప్రతి ఆర్బీకే పరిధిలోను మల్టీపర్పస్ సెంటర్లు ఏర్పాటు కావాలన్నారు. వీటిలో గిడ్డంగులు, డ్రైయింగ్ యార్డులు, కోల్డురూమ్‌లు, పంటల స్థిరీకరణ కేంద్రాలు,ఇతర వ్యవసాయ పరికరాలు, సామాగ్రి ఉండాలన్నారు.పాలవెల్లువ కార్యక్రమం రైతాంగ ప్రయోజనానికి ఉద్దేశించిందన్నారు.వ్యవసాయంలో అంతర్భాగంగానే పాడిపరిశ్రమను గుర్తించాలన్నారు. సహకార బ్యాంకింగ్ రంగాల్లోను, సంఘాల్లోను పాతుకుని పోయిన అవినీతిని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు.సహకార వ్యవస్థను బలోపేతం చేసి,సమర్ధవంతంగా నడపడానికి యాజమాన్య విధానాల్లో ఎన్ఏబీసీ ఓఎన్ఎస్ సిఫార్సులకు అనుగుణంగా చర్యలను చేపడతామని తెలిపారు.సమగ్రమైన బ్యాంకు సేవల కోసం ఆప్కాబ్, డిసిసిబిలనుంచి పీఏసీఎస్‌ల వరకు కంప్యూటీకరణ చేయాలన్నారు.మల్టీ పర్పస్ కేంద్రాల్లో నిర్దేశిత సేవల కోసం రూ.12వేలకోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు.సహకార రంగం పునర్ వ్యవస్థీకరణపైన,పాలవెల్లువ,రైతుభరోసా కేంద్రాల పరిధిలో మల్టీపర్పస్ కేంద్రాలపై సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు.నిర్వీర్యదశలో. కడప, కర్నూలు, అనంతపురం, ఏలూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల వ్యవహారంలో గతంలో లైసెన్స్‌లు కుడా రద్దయ్యే అవకాశం ఉందని అధికారులు ఇచ్చిన సమాచారాన్ని అనుగుణంగా వాటి పూర్వ అభివృద్ధి జరుగుతున్న కృషిని గురించి సీఎం జగన్ అధికారులను ఆరా తీసారు.గతంలో సహకార వ్యవస్థపై సీఎం జగన్ సంబంధిత అధికారులతో నిర్వహించిన సమావేశంలో 45శాతం పీఏసీఎస్‌లు పూర్తిగా నష్టాల్లో ఉన్నాయని సీఎం జగన్‌కు వారు వివరించారు..49శాతం మండలాలకు డిసిసిబి బ్రాంచ్ నెట్‌వర్కు అనుసంధానం లేకుండా పోయిందని స్పష్టం చేసారు.తక్కువగా రుణాలు ఇవ్వడంతో పాటు మోసాలు అధికంగా జరుగుతున్నాయని అధికారులు సీఎం జగన్‌కు ఆ సందర్భంగా వివరించారు.

సహకార బ్యాంకులు కేవలం పంట రుణాలకే వెలడవుతున్నట్లు చెప్పారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని సైతం వినియోగించుకోవడం లేదని స్పష్టం చేసారు.ఈ దశలో సీఎం జగన్మోహనరెడ్డి జోక్యం చేసుకుని గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో అత్యంత కీలకమైన సహకార రంగ వ్యవస్థ ఇంత దారుణమైన స్థితిలో ఉండటం సరికాదన్నారు,.ఈ వ్యవస్థను పరిపుష్టం చేసి,సహకార వ్యవస్థలో విపవాత్మకమైన మార్పులు తీసుకుని వచ్చే దిశలో ప్రభుత్వం అడుగులు వేసో_ందన్నారు.ఇందుకు వీలుగా పీఏసీఎస్‌ల్లో క్రెడిట్ సేవలతో పాటుగా నాన్ క్రెడిట్ సేవలుకుడా విస్తరించాలన్నారు. పీఏసీఎస్ నెట్ వర్కును మరింతగా విస్తరించాలన్నారు.ఇందుకు అనుగుణంగా మార్గాన్వేషణ జరగాల్సి వుందన్నారు.ఆప్కాబ్, జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల బోర్డుల్లో నిపుణులైన వారిని నియమించాలన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రతిపాదనలు చేయాలన్నారు.ఇందులో భాగంగా ప్రతి మూడు రైతు భరోసా కేంద్రాలకు ఒక పీఏసీఎస్ ఉండేలా చూడాలన్నారు. వ్యవసాయం, బ్యాంకింగ్, ఆర్థిక,అకౌంటెన్సీల్లో నిపుణులైన వారిని బోర్డుల్లోకి తీసుకుని రావాలని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి సూచించారు.బోర్డుల్లో మూడింట ఒక వంతు మందిని డైరెక్టర్లుగా నియమించాలని సూచించారు.

బోర్డులో సగం మంది ప్రతి రెండున్నర సంవత్సరాలకు విరమించేలా ఏపీపీఎస్ యాక్ట్‌కు సవరణ తీసుకుని రావాలన్నారు. పీఏసీఎస్‌ల్లో కుడా మూడింట ఒక వంతు మంది వృత్తినిపుణులును తీసుకుని రావాలన్నారు. తదనుగుణంగా వచ్చిన సిఫార్సులన్నింటిని ఆమోదిస్తున్నట్లు వెల్లడించారు. ఇందుకు అనుగుణంగా చట్ట సవరణకు అనుమతినిస్తున్నట్లు సీఎం జగన్ వెల్లడించారు.

# అభివృద్ధి

≫ మన్నారు.రాష్ట్రంలో 1939 నుండి నేటి వరకు 23 మంది అటవీ అధికారులు,సిబ్బంది విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు.

అందులో అత్యధిక శాతం మన జిల్లాకు చెందిన వారు ఉన్నారని,ఎర్ర చందనం కాపాడుకునే బాధ్యతలో వారు అసువులు బాసారని, విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన వారి కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. రాష్ట్రంలోని రాజమండ్రికి చెందిన ఐఎఫ్ఎస్ అధికారి పి.శ్రీనివాస్ 1991లో కర్ణాటకలోని చమరాజనగర్‌లో విధులు నిర్వహిస్తూ నవంబర్ 10న గంధపు చెక్కల స్మగ్లర్ వీరప్పన్ చేతిలో అసువులు బాసారని,అప్పటి నుండి ఆరోజును అటవీ అమరవీరుల సంస్మరణ దినంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. రాష్ట్రంలో ఉన్న 1.62 లక్షల చదరపు కి.మీ ప్రాంతంలో 37 వేల 392 చదరపు కి.మీకు పైగా అటవీ ప్రాంతం విస్తరించి ఉందని,ప్రస్తుతం 22.94 శాతం మాత్రమే ఉందని,అటవీ విస్తరణను మరింతగా పెంచేందుకు సిఎం జగన్ కృషి చేస్తున్నారని తెలిపారు.

ఇందులో భాగంగా తాను పంచాయితీరాజ్ మంత్రిగా ఉండి అవెన్యూ ప్లాంటేషన్ చేశామని, ఫారెస్ట్ నర్సరీ అభివృద్ధి చేయడం,అటవీ జంతువుల సంరక్షణతో పాటు,ఆదాయార్జనపై కూడా దృష్టి పెట్టి ఇప్పటికే ఎకె టూరిజంను అందుబాటులోకి తెస్తున్నామన్నారు.



సిఎం జగన్‌ను తమ సంప్రదాయంలో సన్మానిస్తున్న ఎంపీ మాధవ్, మాదాసి కురవ, మాదారి కురవ కులాల నాయకులు

# సిఎంను సన్మానించిన కురవనేతలు

**విజయవాడ,నవంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని హిందూపురం లోక్‌సభ నియోజకవర్గ సభ్యుడు గోరంట్ల మాధవ్ గురువారం కలుసుకున్నారు. ప్రభుత్వం మాదాసి కురవ,మాదారి కురవ కులాలకు ఇచ్చే కుల దృవీకరణ పత్రాలను గతంలో ఆర్డీవోలు ఇచ్చేవారు. ఈ మ్యాండెట్‌ను మారుస్తూ ఈ దృవీకరణ పత్రాలను ఇచ్చే అధీకృత అధికారాన్ని మండల తహశీల్దార్లకు ఇస్తూ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది.ఈ నేపథ్యంలో మాదాసి కురవ, మాదారి కురవకులాల సంఘం నాయకులతో కలిసి ఎంపీ గోరంట్ల మాధవ్ సీఎం జగన్‌ను ఆయన మజిలీ కార్యాలయంలో కలుసుకున్నారు.తమ సామాజిక వర్గాల వారికి కల్పించిన నూతన సదుపాయం పట్ల సిఎం జగన్‌కు మాధవ్ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మాదాసి కురవ,మాదారి కురవ కులాల నాయకులు తమ సంప్రదాయ ప్రకారం కంబలి కప్పి ముఖ్యమంత్రి జగన్‌ను సన్మానించారు. తమ సామాజికవర్గానికి ఎదురవుతున్న పలు సమస్యలువారు సిఎంకు వివరించారు.

తమ వర్గాలను అణచివేయాలనే ప్రయత్నిస్తున్న ఘటనలను వివరించారు. సీఎం జగన్ అండ లేకుంటే తమకు ఆయా వర్గాలు ఇబ్బందులు కలిగించేవనే అభిప్రాయం వ్యక్తం చేసారు. సిఎం జగన్ వారి సమస్యల పట్ల సానుకూలరీతిలో స్పందించారు.తమ ప్రభుత్వం బిసిలకు ఎన్నటికి అండగా ఉంటుందని సీఎం జగన్ వారికి స్పష్టం చేసారు.

## దోచుకుంటున్న సర్కార్

≫ వడానికి అనేక ఇబ్బందులు పడుతున్నాం అంటూ నారా లోకేష్‌వద్ద మహిళలు ఆవేదన వ్యక్తంచేశారు.స్థానిక ఎమ్మెల్యే గెలిచిన వెంటనే కొండ ప్రాంతాల్లో నివసిస్తున్న వారికి ఇళ్ళ పట్టాలు ఇస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చి మోసం చేశారని తమ బాధను స్థానిక ప్రజలు నారా లోకేష్‌వద్ద వ్యక్తంచేశారు.తాగునీరు,డ్రైనేజీ,రోడ్డు సమస్యల గురించి ఎ న్నిసార్లు వేడుకున్నా అధికారులు స్పందించడం లేదంటూ స్థానికుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అర్ధరాత్రి నీళ్ళు ఇవ్వడం వలన మహిళలు అనేక ఇబ్బందులు పడుతున్నారు.పైగా కలుషితమైన నీరు వస్తుందని స్థానికుల చెబుతున్నారు.ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్ళి సమస్య పరిష్కారానికి కృషిచేస్తాను అని లోకేష్ హామీ ఇచ్చారు.

## భారత్ జోడో యాత్రలో రాహుల్ వెంట నడిచిన ఎన్‌సిపి నేతలు

**నాందేడ్:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ప్రస్తుతం మహారాష్ట్రలో కొనసాగుతోంది. నాలుగోరోజు నాందేడ్ జిల్లాలో సాగిన యాత్రలో ఎన్‌సిపి నేతలు జయంత్‌పాటిల్, ఎంపి సుప్రియాసూలే రాహుల్‌తో కలిసి యాత్రలో సాగారు. కాంగ్రెస్ నేతలపైకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌ని ఉసిగొల్పి నియంత్రించాలని చూస్తున్నారని, భయపడబోమని రాహుల్ అన్నారు. బిజెపి అధికారం చేపట్టిన తర్వాత పార్లమెంట్ లోపల, బయటా ప్రతిపక్షాల గొంతు నొక్కేస్తుందని రాహుల్ ఆరోపించారు.

# వివరాలు ఇవీ..

≫శుక్రవారం సాయంత్రం 7.25 గంటలకు మోడీ విశాఖ చేరుకోను న్నారు. షీలానగర్ నుంచి ఐటీఐ వరకు రోడ్ షోలో పాల్గొనే అవకాశముంది. అనంతరం ఐఎన్ఎస్ చోళాలో బసచేస్తారు. శనివారం ఉదయం ఏయూ ఇంజ నీరింగ్ కాలేజీ మైదానంలో భారీ బహిరంగ సభలో పాల్గొననున్నారు. ఇదే వేదికపై నుంచి రూ.15,233 కోట్లు విలువైన తొమ్మిది ప్రాజెక్టులకు వర్చువల్‌గా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఇందుకు సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. రూ.7,614 కోట్లు విలువైన ఐదు ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు. మరో రూ.7,619 కోట్లతో పూర్తి చేసిన నాలుగు ప్రాజెక్టులకు ప్రధాని మోడీ ప్రారంభించి జాతికి అంకితం చేయనున్నారు.

# భారీ ఏర్పాట్లు

≫ప్రభుత్వానికి చెందిందని, అందువలన దీనిపై పూర్తి హక్కులు కేంద్రానికి వుంటాయని, ఈ విషయాన్ని వారిని అడగాలని విజయసాయిరెడ్డి విలేకర్లకు సూచించారు. కాగా, 15 వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం ప్రధాని హోదాకు సరిపోదని టిడిపి నాయకులు పేర్కొన్న విషయాన్ని విలేకర్లు విజయసాయిరెడ్డి దృష్టికి తీసుకురాగా, ఐదు లక్షల కోట్ల రూపాయల అక్రమార్జన చేసిన చంద్రబాబు నాయుడుకి 15 వేల కోట్లు రూపాయలు తక్కువగానే కనిపిస్తాయని విమర్శించారు. ప్రధాని సభ ప్రాంగణంలో ఉన్న చెట్లను తొలగించామని వస్తున్న విమర్శలపై విజయసాయిరెడ్డి సమాధానమిస్తూ.. చట్ట విరుద్ధంగా తామేమీ చేయలేదని ఆయన స్పష్టంచేశారు. ఈ పర్యటనలో కలెక్టర్ మల్లికార్జున, ఎంపీ సత్యనారాయణ, నెడ్ క్యాప్ ఛైర్మన్ కెకె రాజు, మేయర్ హరి వెంకట కుమారి, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, ఎమ్మెల్యే నాగిరెడ్డి, బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ సుధాకర్, రాష్ట్ర బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఛైర్మన్ నర్తు రామారావు, జిల్లా కలెక్టర్ మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు, పోలీసు శాఖ ఉన్నతాధికారులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# ప్రత్యేక రైళ్లు

≫ చెంగనూరు, మవెలికెర, కాయకులం, సంస్థాన్‌కోట, రైల్వే స్టేషన్‌లలో నలుస్తాయి. అలాగే సికింద్రాబాద్ నుంచి కొల్లాం వెళ్లే నెంబర్ 07121 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సికింద్రాబాద్ నుంచి ఈ నెల 27 డిసెంబర్ 11, 25, జనవరి 03, 15 తేదీల్లోప్రతి ఆదివారం మధ్యాహ్నం 2:40 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి, సోమవారం రాత్రి 11:00 గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొల్లాం నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07122 ప్రత్యేక ఎక్ స్ప్రెస్ రైలు ఈనెల 29, డిసెంబర్ 13, 27, జనవరి 03, 17 తేదీల్లో ప్రతి మంగళవారం మధ్యాహ్నం 2:30 గంటలకు కొల్లాం నుంచి బయల్దేరి బుధవారం ఉదయం 10 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. అలాగే సికింద్రాబాద్ నుంచి కొల్లాం వెళ్లే నెంబర్ 07123 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 21, 28 తేదీల్లో ప్రతి సోమవారం మధ్యాహ్నం 2:30గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి, మంగళవారం రాత్రి 11:50 గంటలకు కొల్లాం చేరుకుటుంది. తిరుగు ప్రయాణంలో కొల్లాం నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07124 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 23, 30 తేదీల్లో ప్రతి బుధవారం మధ్యాహ్నం 2:30 గంటలకు కొల్లాం నుంచి బయల్దేరి గురువారం ఉదయం 11:00 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ మద్యలో ఈరైళ్లు చెర్లపల్లి, భువనగిరి, జనగాం, ఖాజీ పేట, వరంగల్లు, మహబూబాబాద్, డర్నకల్, ఖమ్మం, మధిర, విజయవాడ, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలార్‌పేట, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, కోయంబత్తూరు, పాల్ఘాట్, త్రిశూర్, అలువ ఎర్నాకులం, కొట్టాయం, చెంగనచెర్రి, తిరువల్ల, చెంగనూరు, మవెలికెర, కాయకులం, సంస్థానం కోట రైల్వే స్టేషన్‌లలోనిలుస్తాయి. సికింద్రాబాద్ నుంచి కొట్టాయం వెళ్లే నెంబర్ 07125 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 20, 27 తేదీల్లో సికింద్రాబాద్ నుంచి ప్రతి ఆదివారం సాయంత్రం 6:50 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి సోమవారం రాత్రి 9:00 గంటలకు కొట్టాయం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కిట్టాయం నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07126 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 21, 18 తేదీల్లో సోమవారం రాత్రి 11:00 గంటలకు కొట్టయాం నుంచి బయల్దేరి, బుధవారం తెల్లవారు జామున 4:00 గంటలకు సికింద్రాబాద్ చేరుకుటుంది. మార్గ మద్యలో ఈ రైళ్లు చెర్లపల్లి, నల్గొండ, మిర్యాలగూడనడికూడి పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుటూరు, తెనాలి బాపట్ల, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలారుపేట, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, కోయంబత్తూరు, పాల్ఘాట్, త్రిశూర్, అలువ, ఎర్నాకులం రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

## వారం - వర్జ్యం

**11-11-2022 శుక్రవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, కార్తిక మాసం, కృష్ణ పక్షం, కార్తి విశాఖ

తదియ సా.05-49; మృగశిర ఉ.06-00

వర్జ్యం ఉ.10-00 ల 11-44

రా.కా.ఉ.10-30-12.00

యమగండం మ.3-00 ల 4-30 వ

దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ

మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** వృత్తి విద్యా కోర్సుల పట్ల ఆసక్తి ఏర్పడుతుంది. ప్రయాణ సూచన.

**వృషభం:** ఆకస్మిక సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు.

**మిథునం:** శుభ కార్యాలకు హాజరవుతారు. వృధా ఖర్చులను నియంత్రిస్తారు.

**కర్కాటకం:** వాక్చాతుర్యంతో ముఖ్యమైన పనులు చక్కబెట్టుకుంటారు.

**సింహం:** వ్యతిరేకతలు ఎదురైనా ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**కన్య:** వివాదాలకు దూరంగా వుండడం మంచిది. కోర్టు వ్యవహారాలు సానుకూలం.

**తుల:** చిరు వ్యాపారులకు పెట్టుబడులు లాభిస్తాయి. కుటుంబంలో మనస్పర్థలు.

**వృశ్చికం:** ఆరోగ్య సమస్యలుంటాయి. క్రయ-విక్రయాలు సామాన్యం.

**ధనుస్సు:** శారీరక, మానసిక అలసటకు లోనవుతారు. వ్యాపారులకు పోటీ అధికం.


**మకరం:** ప్రభుత్వ సంబంధమైన పనులు వాయిదా. సంతానాభివృద్ధి సంతృప్తికరం.

**కుంభం:** స్త్రీలకు ఆరోగ్య సమస్యలు. ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**మీనం:** వృద్ధుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తారు. విదేశీ ప్రయాణ సూచనలున్నాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం



**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 63.90కోట్లు

మరణాలు-66.10 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 1016

మరణాలు - 3

**తెలంగాణలో**

తాజా కేసులు- 30

మృతులు -0

**SINGAM KUIL VIOLET THURSDAY**
DrawDate on:10/11/22

| | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:160 | DAY - KUIL SERIES Dr No:160 |
| 1st Prize Rs.100000/- 172347 | 1st Prize Rs.100000/- 797468 |
| 2nd Prize Rs.7000/- 21160 | 2nd Prize Rs.7000/- 10469 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00100 12585 16457 20322 45762 | 23130 28430 49396 64436 77943 |
| 57127 61795 71025 71240 95103 | 81397 90089 92634 93152 97187 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1091 1468 2329 3654 4406 4443 6820 | 0491 0612 1140 2308 3390 3546 6234 |
| 7477 9593 9941 | 7267 7664 8210 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1835 2303 2540 4335 4664 6007 7325 | 0935 1737 3087 3439 4978 5148 5522 |
| 7643 8171 8590 | 7520 7535 8790 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0040 1935 4184 5835 6868 7742 9322 | 0011 1663 2752 4313 5884 7200 8805 |
| 0063 2025 4495 6005 6971 7759 9334 | 0176 1898 2890 4600 5893 7333 8830 |
| 0106 2039 4537 6023 6995 7775 9537 | 0340 1994 3158 4722 5934 7556 8851 |
| 0168 2050 4538 6144 7067 7787 9587 | 0353 2013 3244 4768 5993 7729 8919 |
| 0191 2386 4821 6228 7096 7828 9610 | 0463 2016 3296 4911 6053 7755 9136 |
| 0403 2848 4893 6268 7098 7923 9654 | 0547 2131 3431 4980 6097 7798 9409 |
| 0532 2856 4988 6272 7134 8003 9661 | 0549 2160 3531 5023 6135 7982 9470 |
| 0629 3003 5036 6319 7149 8156 9735 | 0641 2163 3542 5042 6300 8147 9604 |
| 0963 3024 5101 6401 7311 8247 9919 | 0725 2341 3886 5173 6345 8207 9810 |
| 1168 3129 5626 6405 7355 8815 9939 | 0751 2505 4057 5279 6657 8213 9812 |
| 1294 3172 5668 6443 7427 8915 | 0784 2527 4130 5445 6754 8413 |
| 1343 3327 5699 6540 7545 9000 | 0865 2662 4168 5446 6755 8480 |
| 1467 3454 5719 6591 7548 9006 | 0941 2669 4213 5504 7014 8561 |
| 1676 3517 5727 6760 7639 9130 | 1046 2687 4220 5625 7025 8650 |
| 1843 3519 5734 6786 7725 9140 | 1645 2732 4250 5665 7163 8764 |

**ROSA DEER PLATINUM THURSDAY**
DrawDate on:10/11/22

| | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:160 | DAY - DEER SERIES Dr No:160 |
| 1st Prize Rs.100000/- 243873 | 1st Prize Rs.100000/- 742396 |
| 2nd Prize Rs.7000/- 23396 | 2nd Prize Rs.7000/- 24118 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09829 12800 26430 30045 43852 | 13493 15010 18958 23971 46911 |
| 48759 62323 64751 78987 85103 | 61720 79709 83979 84212 89753 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0148 0450 2034 2590 2976 3523 5669 | 2139 2219 2601 3054 4016 4484 5022 |
| 6085 6183 9608 | 6515 7408 8838 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0961 2970 3443 3918 4853 5422 5927 | 0371 1036 2623 2942 3746 3792 5550 |
| 9017 9489 9759 | 6698 6990 9419 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0301 1393 2948 4408 6397 7612 9170 | 0063 1928 3007 4284 6675 7938 9373 |
| 0433 1533 3101 4556 6404 7640 9309 | 0124 1960 3072 4545 6804 7994 9413 |
| 0489 1728 3108 4649 6497 7785 9350 | 0192 2003 3193 4796 7102 8267 9462 |
| 0671 2056 3220 4720 6499 7906 9390 | 0298 2010 3291 4959 7152 8293 9476 |
| 0678 2246 3257 4869 6516 7929 9648 | 0436 2167 3433 5160 7186 8312 9478 |
| 0763 2297 3459 5196 6577 7957 9690 | 0460 2182 3552 5305 7369 8490 9657 |
| 0804 2303 3592 5320 6652 8006 9717 | 0518 2250 3629 5315 7459 8491 9747 |
| 0959 2347 3606 5369 6761 8090 9726 | 0576 2295 3645 5350 7496 8494 9815 |
| 0986 2351 3636 5459 6806 8447 9734 | 0886 2336 3723 5609 7511 8582 9846 |
| 1159 2364 3940 5633 6971 8754 9872 | 0894 2378 3790 5615 7632 8794 9939 |
| 1179 2365 3998 5842 7017 8823 | 0915 2442 3842 5655 7693 8827 |
| 1240 2583 4115 5988 7120 8824 | 0981 2489 3878 5731 7778 8985 |
| 1268 2618 4133 6000 7144 8832 | 1069 2649 3890 5790 7811 9026 |
| 1281 2733 4141 6046 7168 8872 | 1189 2734 4152 6056 7828 9144 |
| 1372 2815 4269 6282 7263 8882 | 1343 2968 4190 6356 7936 9171 |

**THANGAM VAIRAM GAME THURSDAY**
DrawDate on:10/11/22

| | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:160 | DAY - VAIRAM SERIES Dr No:19 |
| 1st Prize Rs.100000/- 567423 | 1st Prize Rs.50000/- 386742 |
| 2nd Prize Rs.7000/- 54003 | 2nd Prize Rs.7000/- 23016 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01210 12307 13276 26128 26990 | 09339 12100 17174 25262 31484 |
| 36326 38539 43285 59968 67668 | 47962 70447 77869 86011 92360 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1766 3665 3737 4536 4611 5479 6952 | 0502 1881 2981 6177 6277 6356 6534 |
| 8690 9572 9747 | 7312 7877 9704 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0040 0181 0373 1598 2220 4522 6955 | 0426 1439 2671 3107 3773 4511 5258 |
| 7234 7677 9275 | 7624 8568 8601 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0098 1725 2968 4442 5708 7159 8692 | 0330 2052 3596 5471 6799 7469 9358 |
| 0241 1751 3151 4505 5724 7286 8747 | 0456 2064 3599 5509 6829 7496 9382 |
| 0255 1919 3420 4507 5850 7328 8829 | 0457 2128 3672 5558 6854 7526 9387 |
| 0317 1924 3425 4726 5882 7732 8848 | 0512 2168 3901 5665 6887 7844 9446 |
| 0386 1938 3478 4813 5943 7783 8865 | 0663 2333 3909 5713 6930 8204 9496 |
| 0454 1982 3485 4844 5957 7896 9038 | 0695 2372 3916 5812 7041 8215 9535 |
| 0679 2010 3596 4853 6210 7989 9157 | 0800 2412 3966 5845 7102 8322 9613 |
| 0818 2273 3715 4880 6249 8003 9297 | 1146 2428 4186 5970 7142 8384 9672 |
| 1071 2388 3789 4907 6265 8109 9499 | 1150 2707 4596 6038 7163 8469 9701 |
| 1092 2454 3923 5149 6381 8197 9634 | 1368 2754 4846 6095 7207 8562 9711 |
| 1175 2505 3988 5164 6538 8221 | 1397 2918 4853 6118 7210 8581 |
| 1177 2595 4111 5316 6703 8330 | 1535 3119 5194 6358 7247 8693 |
| 1266 2695 4213 5577 6834 8479 | 1664 3220 5311 6517 7269 9037 |
| 1526 2703 4318 5601 6926 8617 | 1846 3246 5364 6518 7395 9087 |
| 1695 2915 4378 5669 7021 8652 | 1901 3529 5393 6792 7446 9289 |

**NALLANERAM MANI GAME THURSDAY**
DrawDate on:10/11/22

| | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:160 | DAY - MANI SERIES Dr No:19 |
| 1st Prize Rs.50000/- 643308 | 1st Prize Rs.50000/- 822519 |
| 2nd Prize Rs.7000/- 08172 | 2nd Prize Rs.7000/- 02123 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01869 23482 41496 44211 50053 | 12633 36035 46451 46669 53619 |
| 57418 64851 73518 87803 89336 | 54320 57445 63200 73510 93037 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0750 4865 5003 5908 7884 8299 8951 | 0380 0688 0694 0987 1862 2281 3265 |
| 9042 9447 9914 | 4611 9002 9250 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1287 1329 1478 2229 2555 2594 6821 | 0335 0795 4298 5228 7188 7735 7981 |
| 9408 9847 9995 | 8575 8842 9643 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0039 1899 3829 4911 6326 7763 9285 | 0041 1721 3087 4132 5376 7508 8993 |
| 0204 2163 4076 4955 6403 7857 9324 | 0077 1904 3161 4196 5413 7559 9173 |
| 0223 2494 4084 5038 6451 7954 9339 | 0161 1907 3225 4271 5880 7659 9369 |
| 0308 2678 4096 5048 6597 7984 9592 | 0399 1923 3304 4309 5902 7802 9562 |
| 0337 2773 4097 5098 6615 7991 9693 | 0471 1979 3450 4562 6186 8133 9713 |
| 0737 2810 4150 5153 6808 8101 9713 | 0524 2045 3466 4589 6204 8173 9718 |
| 1104 2867 4203 5240 6875 8226 9761 | 1038 2046 3528 4771 6250 8200 9795 |
| 1193 2929 4412 5247 6999 8298 9926 | 1421 2084 3533 4835 6343 8221 9840 |
| 1219 2954 4432 5465 7119 8398 9960 | 1427 2366 3599 4948 6552 8227 9977 |
| 1365 3079 4453 5784 7215 8443 9984 | 1432 2524 3629 5050 6794 8323 9988 |
| 1467 3139 4658 5822 7224 8528 | 1433 2650 3654 5112 6820 8473 |
| 1475 3394 4680 5946 7301 8624 | 1470 2717 3745 5185 7337 8474 |
| 1505 3432 4735 6051 7333 8723 | 1497 2725 3821 5231 7340 8503 |
| 1594 3631 4746 6144 7417 9092 | 1532 2889 4014 5256 7380 8856 |
| 1884 3635 4841 6263 7668 9148 | 1681 2961 4080 5372 7428 8967 |

**KUMARAN VISHNU FIRE THURSDAY**
DrawDate on:10/11/22

| | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:160 | DAY - VISHNU SERIES Dr No:160 |
| 1st Prize Rs.50000/- 825147 | 1st Prize Rs.50000/- 336427 |
| 2nd Prize Rs.7000/- 48920 | 2nd Prize Rs.7000/- 68607 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10905 16232 17723 22980 52894 | 10831 19216 20466 32146 50630 |
| 59426 83533 92893 96127 99858 | 56939 62918 82598 93728 98951 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2617 3201 3672 4133 4139 4571 6737 | 0770 1236 2177 3138 3946 4550 6866 |
| 6797 8651 9672 | 7723 8410 8608 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0743 1397 1764 1807 3625 3747 4273 | 0375 0621 1213 2251 6235 7480 7551 |
| 5442 8997 9887 | 9101 9201 9711 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0024 1721 3499 4973 6438 7732 8501 | 0606 2277 4042 5532 7111 8293 9157 |
| 0109 1818 3567 5027 6476 7781 8656 | 0622 2324 4046 5550 7183 8408 9170 |
| 0516 1847 3813 5081 6591 7894 8695 | 0969 2411 4188 5653 7363 8575 9220 |
| 0567 1983 4070 5174 6806 7906 8718 | 1058 2865 4235 5679 7479 8609 9230 |
| 0608 2054 4124 5195 6887 7934 8937 | 1254 2889 4343 5839 7549 8662 9258 |
| 0622 2113 4159 5340 6920 7948 9193 | 1451 3030 4375 5905 7602 8672 9567 |
| 0731 2436 4243 5347 6951 7976 9492 | 1501 3226 4392 5954 7675 8792 9710 |
| 0813 2465 4248 5436 7127 8039 9730 | 1506 3358 4483 6110 7744 8880 9803 |
| 0840 2801 4323 5448 7171 8055 9740 | 1618 3450 4535 6203 7937 8908 9818 |
| 1233 2839 4500 5601 7242 8072 9747 | 1642 3498 4627 6406 8003 8968 9939 |
| 1280 2967 4684 5835 7305 8190 | 1748 3642 4681 6467 8055 8989 |
| 1420 2969 4727 5991 7373 8250 | 1783 3745 4932 6572 8072 9006 |
| 1480 3243 4735 6263 7383 8271 | 1905 3809 5002 6605 8110 9023 |
| 1513 3302 4831 6389 7534 8358 | 1979 3829 5115 6809 8149 9026 |
| 1661 3485 4891 6403 7659 8361 | 2145 3955 5219 6926 8283 9058 |

**SWARNALAXMI LION SILVER THURSDAY**
DrawDate on:10/11/22

| | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:160 | DAY - LION SERIES Dr No:19 |
| 1st Prize Rs.50000/- 241529 | 1st Prize Rs.50000/- 816635 |
| 2nd Prize Rs.7000/- 63740 | 2nd Prize Rs.7000/- 73136 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17316 28237 28739 39407 41135 | 16331 27377 38528 38743 49560 |
| 52301 63247 74547 85622 96705 | 51124 62388 73949 84989 95434 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0749 2668 3448 4084 5399 5981 6646 | 1165 3148 3224 4212 5252 7058 8006 |
| 7453 7767 8831 | 8385 9023 9057 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1044 2481 3107 3183 3569 4664 5321 | 3004 4198 4329 6065 6243 6896 7572 |
| 5651 7547 8733 | 7763 8125 8418 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0033 1660 2486 4553 5895 6822 8369 | 0152 1881 3294 4343 6265 7347 8705 |
| 0040 1692 2507 4617 6163 6840 8452 | 0201 1915 3385 4520 6425 7427 8727 |
| 0115 1724 2535 4639 6187 7312 8632 | 0328 2079 3410 4658 6447 7766 8783 |
| 0293 1750 2574 4717 6337 7485 8723 | 0461 2081 3450 4818 6457 7782 8843 |
| 0525 1773 2826 4858 6379 7523 8843 | 0603 2136 3451 5010 6762 7805 8971 |
| 0825 1774 2863 4938 6385 7631 8978 | 0639 2168 3480 5017 6832 7985 9084 |
| 0891 1839 3005 5060 6407 7754 9076 | 0653 2269 3545 5146 6835 8063 9234 |
| 0951 1904 3130 5200 6502 7783 9667 | 0693 2300 3692 5150 6840 8080 9321 |
| 0966 1905 3576 5269 6505 7863 9793 | 0734 2535 3695 5335 6915 8086 9500 |
| 1070 1925 3702 5329 6592 7866 9815 | 0885 2622 3992 5435 6985 8355 9732 |
| 1072 2036 3833 5447 6610 7886 | 0933 2653 4026 5606 7051 8361 |
| 1116 2043 3995 5607 6612 7935 | 1541 2740 4039 5764 7128 8423 |
| 1405 2210 4218 5664 6739 8158 | 1543 3035 4113 5949 7219 8620 |
| 1446 2241 4313 5728 6749 8202 | 1664 3094 4160 6117 7228 8629 |
| 1593 2430 4346 5880 6819 8351 | 1810 3137 4323 6218 7313 8675 |

# పునర్వినియోగ రాకెట్ల తయారీకి మలి అడుగు



ఇస్రో సిద్ధం చేసిన ఆర్ఎల్వీఎల్ఈఎక్స్

**శ్రీహరికోట (తడ), నవంబరు 10 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ పునర్వినియోగ రాకెట్ల తయారీకి మలి అడుగు వేస్తోంది. ఒకసారి ప్రయోగించిన రాకెట్‌లోని పరికరాలు సేకరించి మళ్లీ మరో రాకెట్‌ను తయారు చేసుకోవడానికి ఈ ప్రయోగం ఉపయోగపడుతుందని నమ్ముతున్నారు. రాకెట్ల తయారీలో ఖర్చు తగ్గించుకోవడం ఇందులో ప్రథమ కర్తవ్యంగా ఉంది. ఇస్రో ఇప్పటికి చేపట్టిన వివిధ పరిశోధనలు, ప్రయోగాలలో రీయూజబుల్ రాకెట్ల ప్రయోగాలు కూడా అతి కీలకమైనవి. 2016లోనే శ్రీహరికోట నుంచి ఆర్ఎల్వీటీడీ పేరుతో ప్రయోగం నిర్వహించారు. అతి క్షేమంగా సముద్రంలో పడిన తర్వాత షిప్పుల ద్వారా భూమికి చేరవేసి ప్రయోగాన్ని విజయవంతం చేశారు. మళ్లీ ఇప్పుడు ఇటువంటి ప్రయోగాన్ని వేరే విధంగా చేపడుతున్నారు. ఇస్రో ప్రధాన కేంద్రం

## మొట్టమొదటి రన్‌వే ల్యాండింగ్‌కి ఇస్రో సిద్ధం

### ఇది మన స్పేస్ షటిల్

బెంగళూరుకు సమీపంలోని కర్ణాటక రాష్ట్రం చిత్రదుర్గలో మొట్టమొదటి రన్‌వే ల్యాండింగ్‌కి సర్వం సిద్ధం చేశారు. హెలికాప్టర్ ద్వారా ఆర్ఎల్వీటీడీ పరికరాన్ని ఉంచి అంతరిక్షం నుంచి భూమికి క్షేమంగా చేర్చడం ఈ ప్రయోగ లక్ష్యం. హెలికాప్టర్, ఆర్ఎల్వీ పరికరం, రన్‌వే, ఇందుకు సంబంధించిన ప్యారాచూట్ల వంటి పరికరాలు అన్నింటినీ సిద్ధం చేసి ఉన్నారు.
వాతావరణం అనుకూలంగా ఉంటే ఏ క్షణంలో అయినా ఈ ప్రయోగాన్ని చేపడతామని ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఇప్పటికే ప్రకటించారు. హెలికాప్టర్ ద్వారా 3 నుంచి 5 కిలోమీటర్ల ఎత్తుకు వెళ్లిన తర్వాత ఈ ఆర్ఎల్వీటీడీ పరికరాన్ని వదిలిపెడతారు. అది క్షేమంగా సాఫ్ట్ ల్యాండింగ్ కావడం అవసరం. ఇందుకు సంబంధించి విశాలమైన రన్‌వేని ఎన్నుకున్నారు. ఈ రన్‌వేపై ఆ పరికరం ఎటువంటి కుదుపు లేకుండా, పేలకుండా భద్రంగా దిగితే దాన్ని ఒక విజయవంతమైన పరిశోధనగా భావిస్తారు. అనంతరం కూడా రీఎంట్రీ వాహనాల రూపకల్పన కోసం ఇటువంటి ప్రయోగాలను చేపట్టే అవకాశం ఉంది. క్లిష్టమైన సాంకేతిక వ్యవస్థలను సరిచూసుకుంటూ ఈ ప్రయోగాన్ని విజయవంతం చేసేందుకు ఇస్రో శాస్త్రవేత్తలు సిద్ధంగా ఉన్నారు. దీన్ని ఇండియన్ స్పేస్ షటిల్‌గా కూడా శాస్త్రవేత్తలు అంటున్నారు.
భవిష్యత్‌లో మానవ సహిత ప్రయోగాలకు సైతం ఇటువంటి పరికరాల అవసరం ఉందని చెప్తున్నారు. అంతరిక్షం నుంచి మనుషులను కూడా క్షేమంగా కిందికి తీసుకురావడానికి శ్రీహరికోట రాకెట్ కేంద్రం అన్ని ఏర్పాట్లు చేస్తున్న కారణంగా ఇటువంటి ప్రయోగాల విజయంపై షార్ శాస్త్రవేత్తలు కూడా దృష్టి పెట్టారు. అన్నీ అనుకూలిస్తే మన షార్ నుంచి విరివిగా ప్రయోగిస్తున్న పీఎస్ఎల్వీ, జీఎస్ఎల్వీ వంటి రాకెట్లలోనూ ఈ పరికరాలను వినియోగించే అవకాశం ఉంది. ఆర్బిటల్ రీఎంట్రీ వెహికల్ (ఓఆర్వీ)లను మన రాకెట్లలో అమర్చి ప్రయోగించడం మరెంతో దూరంలో లేదని, అయితే ప్రస్తుతం చిత్రదుర్గలో జరిగే ఈ హెలికాప్టర్ ప్రయోగం విజయవంతం కావాలని కోరుకుంటున్నారు.



# లడ్డూల 'గిల్లుడు' లేదే!

## ప్రసాదం పరిమాణం, బరువుపై అపోహాలెందుకో?

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగ ప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత అంతటి ప్రాధాన్యత,పవిత్రత కలిగిన లడ్డూప్రసాదాన్ని భక్తులు ప్రియంగా స్వీకరిస్తారు. ఇప్పుడు ఆ లడ్డూల పరిమాణం, బరువులో తేడా ఉందంటూ ఓ భక్తుడు ఏకంగా సోషల్‌మీడియాలో అసత్య ప్రచారం చేయడంతో తిరుమల,తిరుపతిలోనేగాక దేశవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తుల్లో పెద్ద చర్చనీయాంశంగా మారింది. లడ్డూప్రసాదాన్ని భక్తులు ఎంతో విశ్వాసంతో, ప్రియంగా భావిస్తారు.తిరుమల లడ్డుప్రసాదానికి ఉన్న ప్రత్యేకత ప్రపంచంలో ఏ ఆలయంలో ప్రసాదానికి లేదంటే అతిశయోక్తి లేదు. టిటిడి లడ్డుకు ప్రత్యేక పేటెంట్ కలిగి ఉంది. ఈ తరహా లడ్డూలను ఎవ్వరూగానీ, ఎక్కడగానీ తయారు చేయలేరు. బూందీతోబాటు జీడిపప్పు, ఎండుద్రాక్ష, యాలకులు, కుంకుమపువ్వు, ఆవునెయ్యి,కలకండ పలుకులు తదితర ముడిపదార్థాలు వినియోగిస్తారు. దీంతో శ్రీవారి లడ్డుకు మరింత విశిష్టత సంతరించుకుంది. ఒకప్పుడు 2రూపాయలు ఉన్న లడ్డూ ధర ప్రస్తుతం 50రూపాయలకు చేరింది. ప్రస్తుతం రోజులో సరాసరి 90వేలమంది వరకు భక్తులు వెంకన్నను దర్శించుకొంటుండగా, రోజువారీగా 4లక్షలవరకు లడ్డూలను భక్తులు కొనుగోలు చేస్తుండటం వెంకన్న ప్రసాదానికి ఉన్న పవిత్రత, మహత్యం అర్థమవుతుంది. భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరుగుతున్న తరుణంలో అదనపు లడ్డూలను తయారుచేసే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం కార్యాచరణ చేపట్టింది. చిన్నలడ్డూలుగా పిలువబడే ఈ లడ్డూల బరువు 160గ్రాముల నుంచి 180గ్రాముల వరకు ఉంటుంది. రెండు దశాబ్దాల క్రిందట వరకు లడ్డూల గిల్లుడు ఉండేదనే ఆరోపణలు వినిపించాయి. లడ్డూబరువుకూడా తగ్గేదని భక్తులు అప్పట్లో దుమారం చేశారు. అయితే వీటన్నిటికీ తిరుమల తిరుపతి దేవస్థానం ఉన్నతాధికారులు చెక్‌పెడుతూ పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేస్తూ స్వామివారి ప్రసాదం తయారీ పోటు నుంచి లడ్డూ వితరణ శాలకు చేరుకునే వరకు పారదర్శకంగా వ్యవహరిస్తోంది. స్వామివారి లడ్డూపోటు నుంచి లడ్డూలు తయారైనవి తయారైనట్లు స్టీల్ ట్రేలలో వితరణశాలకు పూర్తిగా సిసి కెమెరాల నిఘాలో తరలిస్తారు.
తరలించిన లడ్డూలు ఏ రోజువి ఆ రోజు అమ్ముడుపోతున్నాయి. కొన్నితాజాలడ్డూలు ట్రేలలో అతుక్కుపోయిన అరకొర తప్ప మిగిలినవి బరువులోగానీ, పరిమాణంలోగానీ ఎలాంటి వ్యత్యాసాలు ఉండవు. ఈ మధ్య కాలంలో లడ్డూ వితరణ శాలలో విధులు నిర్వహించే కాంట్రాక్టు సిబ్బంది కూడా ఎంతో సేవాభావంతో వ్యవహరిస్తున్నారు. అలాంటిది తాజాగా ఓ భక్తుడు సోషల్ మీడియాలో చేసిన అసత్య ఆరోపణలపై టిటిడి అధికారులు స్పందించారు.
లడ్డూప్రసాదం భక్తులకు అందించే విషయంలో ఎక్కడా ఎలాంటి రాజీలేకుండా పారదర్శకతతో పనిచేస్తున్నట్లుతెలిపారు. ఇలాంటి అసత్య ఆరోపణలను భక్తులు నమ్మవద్దని టిటిడి విజ్ఞప్తి చేసింది.



# వసంతమండపంలో గోపూజ

**తిరుమల, నవంబరు 10ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీకమాసంలో పుణ్యక్షేత్రం తిరుమల కొండపై ఉన్న వసంతమండపంలో గురువారం గోపూజ శాస్త్రోక్తంగా జరిగింది. విష్ణుపూజల్లో భాగంగా గోశాలలోని గోమాతలను వసంత మండపం తరలించి ఇక్కడ వేదోచ్చరణల మధ్య గోమాతలకు పసుపు రాసి, కుంకుమ బొట్లు పెట్టి, పూలమాలలతో అలంకరించారు. కర్పూర హారతులిచ్చారు. నైవేద్యం,దాణా తినిపించారు. హిందూ సనాతనధర్మంలో గోమాతకు ఎంతో ప్రాధాన్యత ఉంది. గోపూజ ముక్కోటి దేవతల పూజాఫలంతో సమానమని అన్నారు. ముందుకు కార్తీకమాస విష్ణుపూజా సంకల్పం చేసి శ్రీసూక్తం, విష్ణుపూజా మంత్ర పఠనం చేశారు. ఆ తరువాత స్వామి అమ్మవార్లకు తిరువారాధన చేశారు. తరువాత భక్తులు గోప్రదక్షణ చేశారు .

# విపక్షాలు ప్రభుత్వంపై బురద చల్లేందుకు పడరాని పాట్లు

## సజ్జల రామకృష్ణారెడ్డి



**విజయవాడ,నవంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో విపక్షాలు ప్రభుత్వంపై బురద చల్లేందుకు పడరాని పాట్లు పడుతునా న్నయని ఏపీ ప్రభుత్వ సలహాదారులు,వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు.ప్రభుత్వాన్ని ప్రజల్లో అప్రతిష్ట పాలు చేసేందుకు నెల రోజులుగా పనిగట్టుకుని విషప్రచారం చేస్తున్నాయన్నారు.గురువారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ విశాఖ గర్జన రోజునే ఉద్దేశ పూర్వకంగా ఆ నగరానికి వచ్చారన్నారు. ఒక పథకం ప్రకారం గర్జన అనంతరం తిరిగి వెళ్ళుతున్న మంత్రులు,ఇతర ప్రజా ప్రతినిధుల మీద ఉద్దేశ పూర్వకంగా దాడులు చేయించారన్నారు. గందరగోళ వాతావరణం సృష్టించి రాజకీయ డ్రామాకు తెరతీసారన్నారు.ఈ అంశాన్ని కావాలనే పనిగట్టుకుని వక్రీకరించి తనకు అనువుగా మార్చుకునేందుకు పవన్ విఫలయత్నం చేసి భంగపడ్డారన్నారు. గత నెలరోజులుగా రాష్ట్రంలో ఏం జరుగుతుందో మనం చూస్తున్నామన్నారు. వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని కూలుస్తామంటూ ప్రగల్భాలు పలుకుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వాన్ని కూల్చేందుకు తెగ తాపత్రయపడుతున్నారన్నారు. ఇప్పటంలో వాస్తవానికి భిన్నంగా తెలుగుదేశం, జనసేన అనవసర రాద్ధాంతం చేస్తున్నాయన్నారు. ప్రభుత్వ ఆక్రమణలను కూల్చాలా? వద్దా? ఏమీలేని దాని గురించి సినిమా స్క్రిప్ట్ రాస్తున్నారన్నారు.ఇప్పటంలో పవన్ ఎందుకు ఆవేశపడ్డారో ఎందుకు అలా ప్రవర్తించారో అర్థం కావడం లేదన్నారు.ఈ విషయంలో ఆయనకైనా అవగాహన ఉందా అన్నారు. రాష్ట్రంలో ఏదో జరిగిపోతుందన్నట్లు క్రియేట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. చంద్రబాబు హయంలో మాయబజార్ చూపించారన్నారు. ఆయన పాలనలో రాష్ట్రంలో అంతా కరువే, అవసరం లేకున్నా చారిత్రక కట్టడాలు, దేవాలయాలు, ఆఖరికి మహాత్మాగాంధీ విగ్రహం వరకు కూల్చివేసారన్నారు.అప్పటికే రాజకీయాల్లో చురుగ్గా, చంద్రబాబుకు దత్తపుత్రునిగా ఉన్న పవన్ కళ్యాణ్ ఎందుకు మాట్లాడలేదన్నారు. రోడ్‌షోలంటూ వెళ్లి ప్రజాస్పందన లేకపోవడంతో చంద్రబాబు నందిగామలో రాయి డ్రామా ఆడారన్నారు.
ఇప్పటంలో ఏ ఇంటి గోడ కూల్చ లేదన్నారు. ఐనప్పటికి పవన్ చంద్రబాబు సంచాలకత్వంలో కొత్త నాటకాన్ని రక్తికట్టించేందుకు ప్రయత్నించారన్నారు. సిఎం జగన్ పాదయాత్ర, ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన వాగ్దానాల్లో 95శాతం అమలు చేసారన్నారు. మిగిలిన వాటిని అమలు చేసేందుకు ఉన్న అంశాలన్నింటి పరిష్కరిస్తున్నారన్నారు.జగన్ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన వాగ్దానాలను నూటికి నూరుశాతం పూర్తి చేస్తారన్నారు.తమ ప్రభుత్వం నమ్మి ఓట్లు వేసిన ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తోందన్నారు.ప్రజలకు తమ ప్రభుత్వం పట్ల అత్యంత విశ్వాసంతో ఉన్నారన్నారు.జగన్ మాటలకు పరిమితమయ్యే మనిషికాదన్నారు. ఆయన చెప్పింది చేసి చూపించారు.



నాడు-నేడు కార్యక్రమం ద్వారా ఆహ్లాదకరంగా రూపుదిద్దుకున్న పాఠశాలలు

# అందరికీ విద్య లక్ష్యంగా ప్రభుత్వం పని తీరు

**సచివాలయం, నవంబరు 11, ప్రభాతవార్త:** అందరికీ విద్య లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన విద్యాభివృద్ధి కార్యక్రమాలు భారతదేశంలోనే మంచి పొందాయి. నాడు నేడు, అమ్మఒడి, గోరుముద్ద, జగనన్న విద్యా కానుక వంటి పథకాలతో గ్రామీణ ప్రాంత విద్యార్థుల విద్యపై మక్కువ పెంచి విద్యాభివృద్ధికి తోడ్పాడునందిస్తుంది.
దీంతో డ్రాపౌట్స్ తగ్గి చేరికలు పెరిగి పోవడంతో నాడు-నేడు పథకం ద్వారా మౌళిక వసతులు కల్పించి విద్యార్థులను ఆకర్షిస్తున్నట్టు తెలియవచ్చింది. విద్యార్థుల సామార్థ్యాలను పెంచి సాంకేతికతను జోడించి పోటీతత్వాన్ని పెంచే విధంగా పాఠశాల విద్య నుంచే ప్రణాళికబద్ధంగా తరగతులు నిర్వహిస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాలతో ఆంగ్ల మీడియం విద్యా వ్యవస్థను పటిష్టం చేస్తూ గ్రామీణ ప్రాంతాల పేద విద్యార్థులకు అందించడంలో విజయవంతం అయింది.
2017-19 మధ్య కాలంలో దేశంలో 6వ ర్యాంకులో ఉన్న ఏపీ విద్యా విధానం 2020-21 ప్రథమ స్థానం సాధించడం ప్రభుత్వ పని తీరు తెలియజేస్తుంది. అంతర్జాతీయ విద్యా ప్రమాణాలు అందేలా బైజూస్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని సీబీఎస్ఈ విద్యా విధానాన్ని అమలు చేస్తూ విద్యా వ్యవస్థను తీర్చి దిద్దడంలో విద్యా శాఖ పనితీరును పలువురు అభినందిస్తున్నారు. రానున్న పదేళ్లలో ఏపీ గ్రామీణ ప్రాంత విద్యార్థులు సైతం దేశ విదేశాల్లో మంచి గుర్తింపును తెచ్చుకోవాలన్నదే ప్రభుత్వ లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పనిచేస్తుందని కేంద్ర ప్రభుత్వం అభిప్రాయపడుతూ ప్రశంసలు అందించింది.

# ఎఎన్‌యులో నైపుణ్య కళాశాల ప్రారంభం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నవంబరు 10, ప్రభాతవార్త:** వర్సిటీలో ఏపి స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో గురువారం ఇంజనీరింగ్ కళాశాలలో నైపుణ్య కళాశాలను వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ ప్రారంభించారు. ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్ రెడ్డి ఎంతో ఉన్నత లక్ష్యంతో తీసుకొచ్చిన నైపుణ్య కళాశాలను ఏఎన్‌యులో ఏర్పాటుచేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కళాశాలలో ఉచితంగా విద్యతో పాటు నైపుణ్యాలు, పెంచుకోవాలన్నారు. ఇక్కడ అందించే ప్రోడక్ట్ డిజైన్ ఇంజనీరింగ్, ఆటోమేటివ్ ఆడిక్టివ్ మానుఫ్యాక్చరింగ్ ఇంజనీరింగ్ కోర్సులను ఇక్కడ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఏపిఎస్ఎస్‌డిసి డైరెక్టర్, ఎండి, సిఇఒ సత్యన్నారాయణ మాట్లాడుతూ వర్సిటీలో ఏర్పాటు చేసిన కళాశాల నాల్గోదన్నారు. ఈకార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బండి కరుణ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిద్దయ్య, ఎస్‌పిఒసి తౌసిఫ్ అహ్మద్, డాక్టర్ గోపీకృష్ణ, భారతీ పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వరాలయ పునాదుల పరిస్థితిని పరిశీలించండి

## పురావస్తు,ఐఐటి అధికారులకు ఎంపి సూచన



తిరుపతి ఎంపి మద్దెల గురుమూర్తికి పలు అంశాలను వివరిస్తున్న నిపుణులు

**శ్రీకాళహస్తి, నవంబరు 10 ప్రభాతవార్త:** పంచభూత లింగాల్లో వాయు లింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి కొంగుబంగారంగా వరాలిస్తున్న దివ్యక్షేత్రం తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తీశ్వరాలయం. ఈ ఆలయానికి సంబంధించిన పై కప్పు నుంచి ఉరుపులు ఇటు అధికారులను, అటు పాలకులను కలవర పెడుతున్నాయి. ఈ నేపథ్యంలో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ వికె సాగర్‌బాబును తన కార్యాలయానికి రపించి తిరుపతి పార్లమెంటు సభ్యుడు మద్దెల గురుమూర్తి ఆలయ నిర్మాణానికి సంబంధించి పురావస్తుశాఖ, ఐఐటి నిపుణులతో సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా పలు కీలక అంశాలను చర్చించారు.

**పురాతన ఆలయ పరిరక్షణే లక్ష్యంగా . . .**

చోళ,పల్లవ రాజుల కాలంలో నిర్మించిన దక్షిణ కాశిగా ప్రసిద్ది చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయం పై కప్పు ఉరుపుతో పురాతన ఆలయ పరిరక్షణే లక్ష్యంగా నిర్ణయాలు తీసుకుంటామని ఎంపి గురుమూర్తి వివరించారు. వాయులింగేశ్వరుడు శ్రీకాళహస్తీశ్వరుడుగా వెలసి పూజలందుకుంటున్నాడని వివరించారు.తన నియోజకవర్గంలో ఇటు శైవ, అటు వైష్ణవ పుణ్యక్షేత్రాలు వెలసి ఉండటం తన అదృష్టమన్నారు. అయితే ఇటీవల శ్రీకాళహస్తీశ్వరాలయం పై కప్పు నుంచి లీకేజీ రావటంతో మూడు సార్లు మరమ్మత్తులు చేసినా బాగు పడక పోవటంతో ప్రస్తుత పాలకులు మరమ్మత్తులకు చొరవ చూపుతున్నారు.ఈ నేపథ్యంలో తిరుపతి పార్లమెంటు సభ్యుడు న్యూఢిల్లీలో పురావస్తుశాఖ అధికారులతో చర్చించారు, గురువారం తన ఛాంబర్‌లో అధికారులతో పాలకమండలి చైర్మెన్‌తో సమీక్ష జరిపారు.ఎంపి మాట్లాడుతూ ఇక్కడ గతంలో శ్రీకృష్ణదేవరాయలచే నిర్మించిన విజయయాత్రలో భాగంగా రాజగోపురం సంఘటన పునరావృతం కాకుండా ముందు జాగ్రత్త చర్యలు ఎంతో అవసరమని ఎంపి అధికారులకు సూచించారు. ఆలయానికి సంబంధించిన పునాదుల పరిస్థితి, ఆలయ పరిసరాల్లో ఏర్పడుతున్న పగుళ్ల వల్ల నీరుదిగి పునాదులు బలహీనమయ్యే ప్రమాదం ఉందా? అనే కోణంలో క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఈ సందర్భంగా వాటర్‌సీజేజి వల్ల పురాతనమైన శ్రీకాళహస్తీశ్వరాలయంలోశిల్ప సంపద దెబ్బతినకుండా కాపాడాల్సిన బాధ్యత ఉందన్నారు.ఈ సందర్భంగా ఇంజనీరింగ్ విభాగం అధికారులు వాటర్‌సీపేజి ఎలాఅరికడతారో ఎంపి గురుమూర్తికి వివరించారు.అందరూ సమన్వయంతో పని చేసి పురాతన కళాఖండాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు.ఈ సమావేశంలో తిరుపతి ఎంపి మద్దెల గురుమూర్తి, ఆలయ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,దేవాదాయశాఖ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్, ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు,ఆర్కాలజీ డెప్యూటీ డైరెక్టర్,టెక్నికల్ ఆర్కియాలజీ,మ్యూజియమ్స్ ఆర్.శివకుమార్,చీఫ్‌ఇంజనీర్ సుసర్ల శ్రీనివాసరావు, తిరుపతి ఐఐటి ప్రొఫెసర్ ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా కొమ్మినేని బాధ్యతలు



ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న మంత్రి కొమ్మినేని,పక్కన మంత్రులు అంబటిరాంబాబు, వేణుగోపాల్ తదితరులు

**విజయవాడ,నవంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు (కెఎస్ఆర్) గురువారం అకాడమీ కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు.కొమ్మినేని శ్రీనివాసరావును ప్రభుత్వం ఇటీవల ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా నియమించింది.పలు ప్రచురణ,ప్రసార మాధ్యమాల్లో గుర్తింపు పొందిన జర్నలిస్టుగా శ్రీనివాస్ పనిచేసారు.
కొమ్మినేని నేడు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. తనపై ఎంతో నమ్మకం,అపార అభిమానంతో ప్రెస్ అకాడమీ బాధ్యతలు అప్పగించిన సీఎం జగన్‌కు కృతజతలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు అంబటి రాంబాబు, శ్రీనివాస వేణు గోపాలకృష్ణ, శాసనమండలి సభ్యులు ఉమ్మారెడ్డి వెంకటేశ్వరరావు, డొక్కా మాణిక్య వరప్రసాద్, అధికార భాషా సంఘం అధ్యక్షులు పి.విజయబాబు,తెలుగు,సంస్కృతం అకాడమీ చైర్మన్ నందమూరి లక్ష్మీపార్వతి తదితరులు మాట్లాడుతూ కొమ్మినేని పాత్రికేయరంగానికి అందించిన సేవలు అపూర్వమన్నారు.విలువలతో నిబద్ధతత్తో ఆయన వ్యవహరించారన్నారు.ఆయనలోని ఈ విశేష గుణాన్ని గమనించినందునే సీఎం జగన్ కేబినేట్ హోదాతో కూడిన ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా సీఎం జగన్ నియమించారన్నారు.
కొమ్మినేని అకాడమీ చైర్మన్‌గా సీఎం జగన్ తనకు అప్పగించిన బాధ్యతలను నిర్వర్తిస్తారనే ఆకాంక్షను వ్యక్తం చేసారు. సమాచార పౌర సంబంధాల శాఖ కమీషనర్ తుమ్మా విజయ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ మీడియా,అంతరాష్ట్ర వ్యవహారాల సలహాదారు దేవులపల్లి అమర్, ఏపీ మహిళా కమీషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ, ప్రెస్ అకాడమి కార్యదర్శి బాలగంగాధర్ తిలక్ పలువురు జర్నలిస్టు సంఘాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని కొమ్మినేని శ్రీనివాస్‌కు అభినందనలు తెలిపారు.

# నేడు గుంటూరులో మైనారిటీ సంక్షేమ దినోత్సవం

## హాజరుకానున్న సిఎం జగన్

### శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో భారీ ఏర్పాట్లు



గుంటూరులోని శ్రీవెంకటేశ్వర విజ్ఞానమందిరంలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న డిప్యూటీ సిఎం అంజాద్ బాషా

**గుంటూరు, నవంబరు 10, ప్రభాతవార్త ప్రతినిధి:** స్వాతంత్ర్య సమరయోధుడు భారత దేశ తొలి విద్యాశాఖా మంత్రి మౌలానా అబుల్‌కలామ్ ఆజాద్ 135వ జయంతి సందర్భంగా శుక్రవారం గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నిర్వహించే రాష్ట్రస్థాయి మైనారిటీల సంక్షేమ దినోత్సవం, జాతీయవిద్యా దినోత్సవంలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారు. మైనారిటీ సంక్షేమ శాఖ, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు పర్యవేక్షణలో ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. గురువారం డిప్యూటీ సిఎం అంజాద్ బాషా, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్, రాష్ట్ర మైనారిటీల సంక్షేమ శాఖ డైరెక్టర్ కిశోర్ కుమార్, నగరపాలకసంస్థ కమిషనర్ కీర్తి చెరుకూరి, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణశర్మ, ఎమ్మెల్సీలేళ్ల అప్పిరెడ్డి, గుంటూరు మేయర్ కావటి మనోహర్‌నాయుడు, ఎమ్మెల్యేలు ముస్తఫా, మద్దాళి గిరిధర్, ఉర్దూ అకాడమీ చైరమన్‌నదీమ్ అహ్మద్‌తో కలిసి మంత్రి అంజాద్ బాషా పరిశీలించారు.

**మైనారిటీల సంక్షేమానికి సిఎం జగన్ కృషి: డిప్యూటీ సిఎం అంజాద్ బాషా**

రాష్ట్రంలోని మైనార్టీలను సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చేసేందుకు సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషిచేస్తున్నారని ఉప ముఖ్యమంత్రి, మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి ఎస్‌బి అంజాద్ బాషా అన్నారు. గురువారం గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం వద్ద మైనారిటీల సంక్షేమ దినోత్సవంలో రాష్ట్ర సిఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొననున్నందున అక్కడి సిఎం పర్యటన ఏర్పాట్లను మంత్రి పరిశీలించారు.
ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ, దివంగత సిఎం వైఎస్ రాజశేఖరరెడ్డి మైనారిటీల సంక్షేమం కోసం పెద్దపీట వేశారని, నేడుసిఎం జగన్ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అన్ని సంక్షేమ కార్యక్రమాలను, రాజకీయంగా ఎదుగుదలకు మైనారిటీలకు అవకాశం కల్పిస్తున్నారన్నారు. మైనారిటీ వర్గానికి చెందిన తనకు ఉప ముఖ్యమంత్రి పదవి ఇవ్వటంతోపాటు రాష్ట్రస్థాయిలోసలహాదారులుగా, చైర్మన్లుగా, డైరెక్టర్లుగా నియమించటం జరిగిందన్నారు. గుంటూరులో శుక్రవారం జరిగే మైనారిటీల సంక్షేమ దినోత్సవంలో మైనారిటీ వర్గాల ప్రజలందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీమ్ అహ్మద్, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ సజీలా, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖాధికారి ఘని మహమ్మద్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

**పల్నాడు జిల్లాలో స్పైసెస్ పార్కును ప్రారంభించనున్న సిఎం జగన్**

మండల పరిధిలోని వంకాయలపాడు, మైదవోలు పంచాయితీల పరిధిలోని స్పైసస్ పార్కును శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి ప్రారంభించనున్నారు. ఐటిసి కంపెనీ నూతనంగా స్పైసస్ ప్రాజెక్టును నెలకొల్పింది. ఇదిలా ఉండగా, అదే ప్రాంగణంలోనే ఐటీసీ ఏర్పాటుచేసిన ఫొటో ఎగ్జిబిషన్ తిలకించి కంపెనీ గుర్తించిన సుమారు వందమంది రైతులతో సమావేశం కానున్నారు.

**గుంటూరు వైద్యకళాశాలలో పైలాన్ ఆవిష్కరణ**

గుంటూరు నగరం నుంచి ఎందరో నిష్ణాతులైన వైద్యులను యావత్‌భారతదేశానికి అందించిన గుంటూరు మెడికల్ కళాశాల స్థాపించి 75 సంవత్సరాలు అయినందుకు కళాశాల ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటుచేసిన పైలాన్‌ను శుక్రవారం సిఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరిస్తారు.

వార్త

శిక్ష లేని తప్పు చేయగలవాడు రాజకీయవేత్త.

-ఉమాపతి పద్మనాభశర్మ

# గిట్టుబాటుకాని సేద్యం!

అదునెరిగి సేద్యం చేయాలి,పదునెరిగి విత్తనం వేయాలి. ఈసూత్రాన్ని ఆచరించాలంటే అవసరమైన వనరులు ముందుగానే సమకూర్చుకోవాలి. ఈ విషయం తెలియని రైతులు ఉండరు. అధికారులకు కూడా ఈ సంగతి స్పష్టంగా తెలుసు. అందుకే వ్యవసాయ సీజన్ ఆరంభంతోనే వనరులను సమకూర్చుకోవడంలో రైతులు ముమ్మరం చేస్తారు. ఎందుకోఏమోకానీ అధికారయంత్రాంగం మాత్రం సకాలంలో రుణాలు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందివ్వడంలో విఫలమవుతూనే ఉంది. రుణాలు ఇస్తున్నాం, లక్ష్యాలు నిర్ణయించాం, ఎరువులు పుష్కలంగా ఉన్నాయి, విత్తనాలకు కొరత లేదంటూ ప్రకటనల మీద ప్రకటనలు గుప్పిస్తూనే ఉంటారు.అందుకు ఎంతో ముందుగా ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్తుంటారు. ఖరీఫ్‌కు సంబంధించి రోహిణికార్తెకు ఎంతో ముందునుండే సమావేశాలు, సమీక్షలు జరిపి లక్ష్యాలు నిర్దేశిస్తారు. ఎన్నివేల కోట్ల రుణాలు ఇవ్వబోయేది ప్రకటిస్తారు. ఇదంతా యేటా జరిగే తంతే.ఈ యేడాది కూడా ఏమాత్రంలోపంలేకుండా పూర్తి చేశారు. కానీ ముఖ్యంగా రుణాల విషయంలో మాత్రం బ్యాంకర్లు అధికారుల సలహాలను అంతగా పట్టించుకున్నట్టు కన్పించదు. బుక్అడ్జెస్ట్‌మెంట్‌తోనే అంకెల గారడీతో కాలం గడుపుతారు. ఇక రుణమాఫీ అనేది రైతులకు అర్థంకానీ సమస్యగా తయారైంది. ఎప్పుడు చేస్తారో, ఎలా చేస్తారో చెప్పేవారు ఉండరు. దీంతో ఆ రుణమాఫీ వస్తుందనే ఆశతో అప్పులు కట్టకపోవడంతో వడ్డీలు పెరిగిపోతున్నాయి. మళ్లీ అప్పులు ఇవ్వరు. ఇక తప్పని పరిస్థితుల్లో ప్రైవేట్ వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు అప్పుతెచ్చి చెల్లించలేక సకల అవస్థలు పడుతున్నారు. ప్రైవేట్ వ్యాపారులను కట్టడిచేయడం మంచిదే. కానీ అమ్మపెట్టదు, అడుక్కోనివ్వదు అన్నట్టు ప్రభుత్వపరంగా రుణాలు ఇప్పించలేకపోవడం ప్రైవేట్ అప్పులు దొరక్కపోవడంతో రైతుల పరిస్థితి దారుణంగా తయారవుతున్నది. ఒకనాడు సహకార సంఘాలు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉండేవి. దీర్ఘకాలిక, స్వల్పకాలిక పంటరుణాలు అందించేవి. వాటిలో రాజకీయ జోక్యం పెరిగిపోవడంతో సహకార వ్యవస్థ అస్తవ్యస్తమైపోతున్నది. ఇక ఎరువుల పంపిణీ దుర్భరంగా తయారవుతున్నది. నిబంధనల ప్రకారం నిర్ణీత ధరల కంటే ఎక్కడైనా ఎక్కువ అమ్ముతున్నట్లు తమదృష్టికి వస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అధికారులు పదేపదే చెబుతున్నా అవేమీ పాటించడం లేదు.మరొకపక్క కూలీల కొరత తీవ్రమైంది. ఉపాధిహామీ పథకం ఏమేరకు ఎవరికి ఉపయోగపడిందో కానీ వ్యవసాయరంగంపై తీవ్ర ప్రభావం చూపింది,చూపుతున్నది. ఇలాంటి కష్టాలు ఎన్నో దాటుకొని, ఈసారి ఖరీఫ్‌లో అతివృష్టిని తట్టుకొని పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడంలో రైతులకు కష్టాలు తిరిగి ఆరంభమయ్యాయి. ఒకపక్కవర్షాలు వస్తున్నాయనే భయంతో, మరొకపక్క కోతులతో ఎదురవుతున్న ఇబ్బందులు భరిస్తూ ధాన్యాన్ని అమ్ముకునేందుకు సకల అవస్థలు పడుతున్నారు. ఈ ధాన్యాన్ని ఎంత తొందరగా అమ్ముకొని, డబ్బులు వస్తే మళ్లీ రబీ పెట్టుబడికి సిద్ధం కావాల్సి ఉంటుంది. ఇందులో జాప్యం జరిగితే రబీ సాగుపై ఆ ప్రభావం పడుతుందనే ఆందోళనలు రైతుల్లో వ్యక్తమవుతున్నది. ధాన్యాన్ని మీనమేషాలు లెక్కపెట్టకుండా యుద్ధప్రాతిపదికపై కొనుగోలు చేసి డబ్బులు సకాలంలో రైతులకు అందించగలిగితేనే రబీ సాగు అదునులో మొదలవుతుందని రైతులు అభిప్రాయపడుతున్నారు.ఇక గిట్టుబాటుధర అనేది రైతులకు అందని ద్రాక్షపండుగా తయారైంది. ప్రధానంగా గత రెండుమూడు దశాబ్దాలుగా పాలకులు అనుసరిస్తున్న అస్తవ్యస్త విధానాల వల్ల వ్యవసాయం గిట్టుబాటు కాకుండాపోయింది. రైతుల వద్ద సరుకులు ఉన్నప్పుడు ధరలు పాతాళలోకానికి చేరుకొంటాయి.దళారుల వద్దకు చేరుకోగానే ఆకాశానికి ఎగబాకుతాయి.నిన్న మొన్నటి వరకు కిలో అరవైరూపాయలు పైగా పలికిన టమోట ధరలు ఇప్పుడు ఒక్కసారిగా పడిపోయాయి.కర్నూల్ జిల్లా పత్తికొండ హోల్‌సేల్ మార్కెట్లో బుధవారం కిలోకు కేవలం రెండురూపాయలకు పడిపోయింది.దీంతో వేలాదిరూపాయలు పెట్టుబడి పెట్టి పండించిన పంటను రెండురూపాయలకు అమ్ముకోలేక ఆ అన్న దాతలు రోడ్లపై పారబోశారు.వాస్తవంగా చూస్తే తొమ్మిదో దశకంలో వ్యవసాయరంగ సంక్షోభం మొదలై రైతుల ఆత్మహత్యలకు అంకురార్పణ చేసిందని చెప్పొచ్చు. మన దేశంలో1991లో ప్రారంభమైన నూతన ఆర్థిక విధానాలు, ఆర్థికసంస్కరణలు సరళీకరణ వ్యవసాయ రంగాన్ని తీవ్రంగా సంక్షోభంలోకి నెట్టాయి. రైతులు యేటా పంటల మీద ఆశలతో వేలకువేలు అప్పులు తెచ్చి పంటచేతికి రాకపోవడం వచ్చినా గిట్టుబాటు ధర లభించకపోవడంతో అప్పుల ఊబిలోకి కూరుకుపోతున్నారు. ముఖ్యంగా పెట్రోల్, డీజిల్ ధరలు దారుణంగా పెరగడంతో అన్నిరకాల వ్యవసాయోత్పత్తుల ఉత్పాదక ధరలు ఆకాశాన్ని అంటాయి. యేడాదికియేడాది పెట్టుబడులు పెరిగిపోతున్నాయి. పంటను మార్కెట్‌కు తరలించాలంటే రవాణా ఛార్జీలే రైతులకు మోయలేని భారంగా పరిణమిస్తున్నాయి. గతంలోఎకరాకు నాలుగువేల రూపాయల లోపలే నాట్లు వేసేందుకు ఖర్చు అవుతుందంటే ఇప్పుడు తొమ్మిదివేలకు పెరిగిపోయింది. ఎరువుల ధరలు ఊహించని విధంగా కొండెక్కాయి. దీనికి తోడు అవగాహన లేక అవసరాని కంటే మించి ఎరువుల వాడకం కూడా పెరిగిపోతున్నది. రైతుల్లో ఎరువులు, క్రిమిసంహారక మందులు వాడడంలో మెలుకువలు అందించడంలో వ్యవసాయశాఖ విఫలమవుతున్నది. ఇలాంటి కారణాలు ఎన్నో కలిసి వ్యవసాయరంగాన్ని నష్టాల ఊబిలోకి నెడుతున్నది. ఏదిఏమైనా రైతులపై నేతలు మాటల్లో వొలుకబోస్తున్న ప్రేమలో పదోవంతు ఆచరణలో చూపిస్తే వ్యవసాయ రంగాన్ని గట్టెక్కించడం పెద్ద కష్టం కాకపోవచ్చు.



మారడం ఎంత కష్టమో అనుభవపూర్వకంగా తెలుసుకుంటే, ఇతరుల్ని మార్చడంలో నీవెంత సఫలత సాధించగలవో నీకు సులువుగా అర్థం అవుతుంది.

ఆర్నాల్డ్ హెచ్ గ్లాసో



తెలివి తక్కువ వారు తమకు అనుకూలంగా సమాజాన్ని మార్చాలని చూస్తారే కాని, దానికి అనుగుణంగా మారడానికి ప్రయత్నించరు.

ఏంగెల్స్

# సత్వర న్యాయసేవే సర్వోన్నతం

నేడు ఈన్యాయస్థానాలు గుట్టలు గుట్టలుగా పెరిగిపోయినా, పెండింగ్ కేసులతో న్యాయసేవల్లో జాప్యం జరుగుతుంది. బాధితులకు, కక్షిదారులకు న్యాయాన్ని అందించడంలో జాప్యంజరిగి బాధితుడికి అనుకూలంగా తీర్పువచ్చినప్పటికి అది ముమ్మాటికీ జాప్యంవల్ల జరిగిన అన్యాయంగానే పరిగణించాలి. మరోపక్క రోజురోజుకు పెరిగిపోతున్న కేసులు,అందులో తీర్పుఆలస్యం మూలంగాకక్షిదారులకు సత్వరమే న్యాయం అందించడంలేదని కొందరువాపోతున్నారు. దేశంలో నానాటికి పెరుగుతున్న జనాభా, కొత్తగావస్తున్న ఎన్నోచట్టాలు, మరెన్నో రాజకీయకోణాల పర్యవసానంగా న్యాయస్థానంలో కేసులు కుప్పలుకుప్పలుగా పెరిగిపోతున్నాయి.కానీ దీనికి అనుగుణంగా కోర్టుసిబ్బంది, వసతులు మాత్రంపెరగడం లేదు.అరకొర సిబ్బందితో న్యాయవ్యవస్థ సామాన్యుల న్యాయానికై ఉక్కిరిబిక్కిరి అవుతుంది.

డా.ఎ.కుమారస్వామి

ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలహక్కులను, రాజ్యాంగ పరిరక్షణకు న్యాయస్థానాల పనితీరు గీటురాయి. ప్రభుత్వాలు, సంస్థలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉండే చట్టాలను నిర్వీర్యం చేయడంలో న్యాయస్థానాల తీర్పులు ఎంతో హర్షణీయం. బ్రిటిష్ కాలం నుండి స్వతంత్ర భారతంలో న్యాయస్థానాలు హక్కుల, రాజ్యాంగ పరిరక్షణతోపాటు అనేక అంశాలలో అత్యున్నతమైన తీర్పులకు నిలయాలుగా మారాయి. ఇది నాణానికి ఒక వైపు మాత్రమే. కానీ మరోవైపు పరిశీలించినట్లయితే న్యాయస్థానాల ద్వారా బాధితులు న్యాయాన్ని పొందడం న్యాయం పేదవాళ్లకి అందని ద్రాక్షగానే మారుతుంది. దీనికి కారణం కోర్టు ద్వారా న్యాయాన్ని పొందడం ఎంతో ఖర్చుతోకూడకున్న పని. దీనితో భారత రాజ్యాంగంలో అధికరణం 39ఎలో పేదలకి ఉచితన్యాయ సహాయం అందించాలని నిబంధనను రాజ్యాంగంలో పొందుపరచడం జరిగింది.దీని అమలుకై భారత ప్రభుత్వం 1987 సంవత్సరంలో జాతీయ న్యాయసంస్థను ప్రారంభించింది. ప్రజలలో ఉచిత న్యాయసేవలపై అవగాహన కలిగిస్తూ న్యాయాన్ని అందించడంలో ప్రముఖపాత్ర పోషిస్తుంది.సమాజంలోని పేద, బలహీన వర్గాలకు ఉచిత న్యాయసేవలను అందించడానికి, వివాదాలను సామరస్యంగా పరిష్కరించుకోవడానికి పేదలకు ఉచితంగా న్యాయసేవలను అందించడం కోసం కేంద్రస్థాయిలో జాతీయ న్యాయసేవా సంస్థ ఏర్పాటు చేశారు. దీనికి సుప్రీంకోర్టు న్యాయమూర్తు నేతృత్వం వహించగా రిటైర్డ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తి సంస్థకి ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా విధులు నిర్వహిస్తారు. ప్రతిరాష్ట్రంలో జాతీయ న్యాయసేవాసంస్థ విధానాలు, ఆదేశాలు అమలు చేయడానికి, ప్రజలకు ఉచిత న్యాయసేవలను అందించడానికి, రాష్ట్రంలో లోక్ అదాలత్‌లను నిర్వహించడానికి రాష్ట్ర న్యాయసేవల అథారిటీ ఏర్పాటు చేయబడింది. స్టేట్‌లీగల్ సర్వీసెస్ అథారిటీకి సంబంధిత హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వం వహిస్తారు. హైకోర్టులోని ఒక సీనియర్ న్యాయమూర్తి దీనికి ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా నామినేట్ చేయబడతారు. అదేవిధంగా ప్రతి జిల్లాలో న్యాయసేవల కార్యక్రమాలను అమలు చేయడానికి జిల్లా న్యాయసేవల అథారిటీని ఏర్పాటు చేశారు. ఈ సంస్థ ఆ జిల్లాలోని జిల్లా జడ్జి అధ్యక్షతన పనిచేస్తుంది. కానీ నేడు ఈ న్యాయస్థానాలు గుట్టలు గుట్టలుగా పెరిగిపోయినా, పెండింగ్ కేసులతో న్యాయసేవల్లో జాప్యం జరుగుతుంది. బాధితులకు, కక్షిదారులకు న్యాయాన్ని అందించడంలో జాప్యంజరిగి బాధితుడికి అనుకూలంగా తీర్పు వచ్చినప్పటికి అది ముమ్మాటికీ జాప్యం వల్ల జరిగిన అన్యాయంగానే పరిగణించాలి. మరోపక్క రోజురోజుకు పెరిగిపోతున్న కేసులు, అందులో తీర్పు ఆలస్యం మూలంగా కక్షిదారులకు సత్వరమే న్యాయం అందించడం లేదని కొందరు వాపోతున్నారు. దేశంలో నానాటికి పెరుగుతున్న జనాభా, కొత్తగా వస్తున్న ఎన్నోచట్టాలు, మరెన్నో రాజకీయకోణాల పర్యవసానంగా న్యాయస్థానంలోకేసులు కుప్పలు కుప్పలుగా పెరిగిపోతున్నాయి. కానీ దీనికి అనుగుణంగా కోర్టు సిబ్బంది, వసతులు మాత్రంపెరగడం లేదు.అరకొర సిబ్బందితో న్యాయవ్యవస్థ సామాన్యుల న్యాయానికై ఉక్కిరిబిక్కిరి అవుతుంది. 30 జులై 2022 నాడు దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగిన జిల్లాస్థాయి లీగల్‌సర్వీసెస్ అథారిటీ మొట్టమొదటి సమావేశం ఇది. దీనికి ప్రధాని నరేంద్రమోడీ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమణగారు, కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రధాని నరేంద్రమోడీ ప్రధానంగా జిల్లాస్థాయిలో కేసుల విచారణ వేగవంతం చేయాలని జిల్లాస్థాయి న్యాయసిబ్బందికి సూచించారు. 2020 డిసెంబర్ నాటి నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో నివేదిక ప్రకారం దేశంలోని 25 హైకోర్టులు, 647జిల్లాస్థాయి న్యాయస్థానాలు ఉన్నాయి.దేశంలో 25,628 మంది న్యాయమూర్తులు ఉండవలసి ఉండగా కేవలం 19,543మంది జడ్జిలున్నారు. న్యాయవ్యవస్థ శాసన వ్యవస్థలో కూడా అనేక సందర్భాలలో పోటీని ఎదుర్కొంటున్న సందర్భాలు ఉన్నాయి. న్యాయవ్యవస్థ ఇటు రాజకీయ



నాయకులతోనూ నానాటికీ పెరుగుతున్న కేసులు పరిష్కరించడం వలన ఒక పెద్ద పోరాటమే చేస్తుంది అని చెప్పవచ్చు. జులై 30న న్యూఢిల్లీలో జరిగిన డిస్టిక్ లీగల్ సర్వీసెస్ ఆథారిటీ సమావేశంలో సత్వర న్యాయం అత్యంత అవశ్యకమని పేర్కొనడంతో న్యాయ వ్యవస్థల పనితీరు దేశంలో మరోసారి చర్చకు దారితీసింది.న్యాయ స్థానంలో తీర్పులో జాప్యానికి అనేక కారణాలున్నాయి. ముఖ్యంగా సిబ్బంది కొరత వల్ల కక్షిదారులకు న్యాయాన్ని సరైన సమయంలో అందించడం లేదు. 2022 మే నెలలోని నేషనల్ జ్యుడిషియరీ డేటా గ్రిడ్ నివేదిక ప్రకారం ప్రస్తుతం దేశంలో 25 హైకోర్టులలో 400 జడ్జిల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కింది న్యాయస్థానాల్లో 2,431 మంది పోస్టులకుగాను కేవలం 1,928 మంది మాత్రమే పనిచేస్తున్నారు. అదేవిధంగా జిల్లా న్యాయస్థానాల్లో చూసినట్లయితే 5,343 పోస్టులు జిల్లా, సబ్‌డివిజన్ మెజిస్ట్రేట్ కోర్టులో ఖాళీలున్నట్లుగా నివేదికలు తెలుపుతున్నాయి. మరోపక్క ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా సరిగా లేకపోవడం వలన న్యాయస్థానాలు సత్వరంగా కేసులను తీర్పు అందించలేకపోతున్నాయి. ఉత్తరప్రదేశ్‌లో న్యాయవాదుల కొరత ఎక్కువగా ఉంది. అక్కడ 3,634 జడ్జిలు కావలసి ఉండగా కేవలం 2508 మందిమాత్రమే పనిచేస్తున్నారు. అనగా సుమారుగా 1,126పోస్టులు (21 శాతం)ఖాళీగా ఉన్నాయి. కాబట్టి ఈ విధంగా దేశంలోని కోర్టు, హైకోర్టులలో, జిల్లాస్థాయి న్యాయస్థానాల్లో తగిన స్థాయిలో జడ్జిల నియామకం జరగకపోవడం వలన కేసులు పెరగడానికి ఒక కారణంగా పేర్కొనవచ్చు. నేషనల్ జ్యుడిషియల్ డేటా గ్రిడ్ ప్రకారం 2022 జులై 1 నాటికి దేశ అత్యున్నత న్యాయమైన సుప్రీంకోర్టులో 72,062 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. అదేవిధంగా దేశంలోని 25 హైకోర్టులలో 1,59,55,872కేసులు పెండింగ్‌లోఉన్నాయి.అదేవిధంగా జిల్లా, సబార్డినేట్ కోర్టులలో 4,10,47,976 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి మార్కండేయా కట్జూ పేర్కొన్నట్లుగా ప్రస్తుతం ఉన్న ఈ కేసులను పూర్తి చేయడానికి ఎక్కువకాలం పడుతుందని పేర్కొన్నారు. చిన్నాచితక కేసులో కూడా కక్షిదారులు వారి జీవితకాలం న్యాయం కోసం పోరాడాల్సి వస్తుంది. ఆవేశంతో చేసిన నేరాలవలన ఉన్నతమైన జీవితాన్ని జైలులో గడపాల్సి వస్తుంది. తద్వారా వారికుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా, మానసికంగా ఎంతో వేదనకు గురవుతున్నాయి. దేశంలో ప్రారంభమైన 2005నాటి శాస్త్రసాంకేతిక విజ్ఞానం అనేక రంగాలలో అనూహ్యమైన మార్పులను తీసుకువచ్చింది. దీని ఆసరాగా మన న్యాయవ్యవస్థ కూడా 2007లో సమాచార సాంకేతిక ద్వారా వివిధ కోర్టులలో కంప్యూటర్ల ద్వారా కేసులను రిజిస్టర్ చేయడం, సంబంధిత కేసుల సమాచారాన్ని భద్రపరచడం ప్రారంభించారు.న్యాయవ్యవస్థలో సత్వర న్యాయానికై ఆగస్టు 7,2013న న్యాయశాఖ 'నేషనల్ ఇ-పోర్టల్' ప్రారంభించింది. ఈకోర్టు మిషన్ మోడ్‌ప్రాజెక్టులో భాగంగారాష్ట్ర, జిల్లాకిందిస్థాయి న్యాయస్థానాల్లో 2020నాటికి 16845ఇ-కోర్టులు పనిచేస్తున్నాయి.జిల్లా, తాలూకా స్థాయిలో సుమారుగా 20,082 దిగువ న్యాయస్థానాలను ఈ పోర్టల్‌కి అనుసంధానం చేశారు.దీనితో పాటుగా కేసుల సత్వర పరిష్కారానికి ఆర్బిట్రేషన్ క్యాన్సిలేషన్ ద్వారా కేసులు పరిష్కరించేందుకు ప్రయత్నం చేసింది. ఇందుకు గాను 1996 నాటి ఆర్బిట్రేషన్ అండ్‌కన్సిలేషన్‌చట్టాన్ని 2017లో కేంద్రప్రభుత్వం సవరించింది. ప్రస్తుతం దేశంలో 565 సబ్‌జైల్స్, 413 డిస్టిక్ జైళ్లు, 145 సెంట్రల్ జైలు,44 స్పెషల్ జైలు, 88ఓపెన్ జైల్స్, 29ఉమెన్ జైళ్లు ఉన్నాయి. 2020 నేషనల్ క్రైమ్ రికార్డ్సు బ్యూరో లెక్కల ప్రకారం జైల్లో మగ్గుతున్న ఖైదీలసంఖ్యను చూసినట్లయితే 4,88,511 మంది ఖైదీలు ఉండగా, ఇందులో 3,71,848 మంది విచారణలోఉన్న ఖైదీలు ఉన్నారు.1,12,589 మంది నేరం రుజువైనవారు ఉన్నారు. ఈ పెండింగ్ కేసులకి కారణాలు అనేకం ఉన్నాయి. ఇందులో కేసుకు సంబంధించిన సరైన పత్రాలు లేనివి 12,48,964 కేసులు,సాక్షాలు లేనివి 2,695,114, న్యాయవాదులు లేనివి 58,61,736, పరారీలో ఉన్ననిందితుడు315,821 కేసులు ఉన్నాయి. జైల్లో మరణాల సంఖ్య2020 నాటికి 1187 మంది మరణించక ఇందులో సహజమరణం పొందిన వారు 1,642 మంది అసహజ మరణం,189 మందిమరణించారు. ముఖ్యంగా ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో 1,07,395 మంది ఖైదీలు ఉండగా దేశంలో ఖైదీలసంఖ్యలో 22శాతంగా ఉన్నారు. బీహార్‌లో 51,9344 మంది,మధ్యప్రదేశ్‌లో 45,484 మంది,మహారాష్ట్రలో 31,825 మంది, వెస్ట్‌బెంగాల్ 25,863, జార్ఖండ్ 22,190 మంది ఖైదీలుగా ఉన్నారు. వీరిసంఖ్య మొత్తంగా చూసినట్లయితే 58.3శాతం ఖైదీలు కేవలం ఈ ఆరురాష్ట్రాల్లోనే ఉన్నట్లుగా నివే దికలు పేర్కొంటున్నాయి.మహిళా ఖైదీల విషయానికి వస్తే1,427 మంది ఉండగా,1,628మంది మహిళలు పిల్లలతో జైలు జీవితాన్ని గడుపుతున్నారు. ●

# పెరుగుతూనే ఉన్న పేదల జనాభా!

తిరుమలశెట్టి సాంబశివరావు

చైనా, జపాన్ వంటి దేశాల్లో యువకుల సంఖ్య తగ్గుతుంది.కనుక మన దేశానికి కూడా ఆ సమస్య తలెత్తుతుందేమోనని కుటుంబ నియంత్రణను మన ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయి. అయితే విద్యావంతుల్లో జననాల రేటు తగ్గినా ప్రభుత్వాలు భయపడినంత తగ్గటం లేదు. జన సంఖ్యలో చైనాను సమీపిస్తున్నా ఆ దేశ విస్తీర్ణంలో మనది మూడోవంతు మాత్రమే. ఇప్పటికీ నిరక్షరాస్యతతో, మగబిడ్డ కోసమనో లేక ఇతర కారణాల వల్ల గ్రామీణ పేదలు సక్రమంగా కుటుంబ నియంత్రణ పాటించడం లేదు. నేడు అందరికీ సమాన అవకాశాలు ఉన్నా కూడా మైనారిటీలు, బిసిల్లో ఇప్పటికీ వెనుకబాటు నతనానికి అది ఒక ముఖ్యకారణం. మత కలహాలు, అల్లర్లలో నష్టపోయేది ఇటువంటి పేదల పిల్లలే.ఈ పేదల అధిక సంతానపు బాధలను మాత్రం ఉచిత సలహాలిచ్చే పెద్దలు పట్టించుకోరు. స్వాతంత్ర్యం వచ్చినప్పుడున్న 30 కోట్ల జనాభా నేడు 130 కోట్లకు చేరింది. ఇప్పటికైనా జనాభా నియంత్రించకపోతే ఇక్కట్లు తప్పవు.అధిక జనాభాలో ముఖ్యంగా పట్టణ ప్రాంతాలలో జన సాంద్రత జల, వాయు, కాలుష్యాలు విపరీతంగా పెరిగి ప్రజలు అంతులేని వ్యాధుల బారిన పడుతున్నారు. అడవుల విస్తీర్ణం, ప్రకృతి సంపద తరిగిపోతూ ప్రకృతి సమతుల్యం దెబ్బతింటుంది. పెరుగుతున్న జనాభా కారణంగానే, ఇంధనం పొదుపు చేయాలనే ప్రభుత్వాలు కూడా ఉపాధి కోసం



పర్యావరణానికి ముప్పు తెస్తున్న ఆటో,రియల్ ఎస్టేట్‌వంటి రంగాలను ప్రోత్సహించడం, గ్రామీణ ప్రాంతాల్లో పనికి ఆహార పథకాల వంటివి ప్రవేశపెట్టడం జరుగుతుంది. ఇక ఐటి, ఇంజినీరింగ్ చదివిన వారికి కూడా 15శాతం మందికి మాత్రమే తగిన ఉద్యోగం లభిస్తుంది. ఒకచిన్న ప్రభుత్వ ఉద్యోగానికి వేల మంది పోటీపడుతున్నారు.యేటా వేలమంది నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడటం, కొందరు ప్రజాధనంతో ఉన్నత విద్యలు చదివి విదేశాలకు వెళ్లి అక్కడ సేవలు అందిస్తూ, ఉపాధి లభించక మరికొందరు సైబర్ నేరగాళ్లుగా మారటంచూస్తున్నాం. నేడు పెరుగుతున్న యాంత్రీకరణ,కంప్యూటరీకరణ, మన ప్రభుత్వాలు ఉద్యోగుల రిటైర్మెంట్ వయసు పెంచడంవంటి చర్యలతో ఉద్యోగ అవకాశాలు తగ్గి సమాజంలో అశాంతి, అక్రమాలు, అరాచకాలు పెరుగుతున్నాయి. కనుక ఇకనైనా ప్రభుత్వాలు కుటుంబ నియంత్రణపై ప్రజలను చైతన్యపరచి,ఒకరు, లేదాఇద్దరు అనే సూత్రాన్ని పాటిస్తూ ఆపరేషన్లు చేయించుకున్న వారికి నగదు ప్రోత్సాహాలు పెంచడమే గాక, ముమ్ముందు ఏ ప్రభుత్వ రాయితీలైనా ఒకరిద్దరు పిల్లలున్న వారికి మాత్రమే వర్తింపచేయాలి. ప్రభుత్వాలు భావిస్తున్నట్లు ఎప్పటికో, యువజనుల సంఖ్య భారీగాతగ్గి దేశంలో ఉద్యోగుల కొరత ఏర్పడితే, పదవీ విరమణల వయసు పెంచుకోవచ్చు. ఉద్యోగ అవకాశం లేక విదేశాల బాటపట్టిన వారెందరో మాతృభూమికి తిరిగి వస్తారు ఇంకా అవసరమైతే అప్పుడు పునఃసమీక్ష చేయవచ్చు. ●

# నేతన్నలను ఆదుకునే వారేరీ?

డాక్టర్ ఎనుగొండ నాగరాజు నాయుడు

స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో దేశభక్తితో విదేశీ వస్త్ర బహిష్కరణ పిలుపుతో వలస పాలకుల దోపిడీని ఎదుర్కొనే క్రమంలో నేతన్నలు నేసిన ఖద్దర్ బట్టలు ధరించాలని పిలుపు ఇవ్వడంతో ఖద్దర్ పంచ, ఖద్దర్చొక్కా, ఖద్దర్ టోపీతో ఆనాడు మన రాజకీయ నాయకులు స్వాతంత్ర్య పోరాటం చేయగా యావత్ దేశ ప్రజలకు కావలసిన ఖద్దర్‌బట్టలు నేతన్నలు వారి వారి మగ్గాలతో నేసి దేశానికి పెళ్లికళ కల్పించి, దేశానికి స్వాతంత్ర్య సంపాదించడంలో నేతన్నలు తమవంతు పాత్రను సగర్వంగా చాటుకున్నారు. స్వాతంత్ర్య తొలిరోజుల్లో పాలకులు ఆదరణతో చేనేత పరిశ్రమలో పెట్టుబడులు గణనీయంగా పెంచారు. మొదటి ప్రణాళికలో 11.1 కోట్ల రూపాయలు, రెండవ పంచవర్ష ప్రణాళికలో 1956-61లో 59.5 కోట్ల రూపాయలు, మూడవ పంచవర్ష ప్రణాళికలో 1961-66లో 32 కోట్ల రూపాయలు, నాలుగవ పంచవర్ష ప్రణాళికలో 1969-74లో 29.21 కోట్ల రూపాయల ఐదవ పంచవర్ష ప్రణాళికలో 1974-79లో 99.9 రెండు కోట్ల రూపాయల చేనేత పరిశ్రమకు కేటాయించగా ఉత్పత్తులలో ఉద్యోగితను కల్పించడంలో వ్యవసాయం తర్వాత చేనేత పరిశ్రమ కీలకమైన రంగంగా మారగలిగింది. తమ పూర్వ వైభవాన్ని నిలబెట్టుకోగలిగింది. 1950-51లో చేనేత వస్త్రం 742 మిలియన్ మీటర్ల ఉత్పత్తుల నుంచి 1960-61 నాటికి 1900 మిలియన్ మీటర్ల ఉత్పత్తులకు పెరిగాయి. 1974 నాటికే మూడువేల మిలియన్ మీటర్స్, 1980నాటికే 4800 మిలియన మీటర్లకు చేనేత వస్త్రాలను ఆనాడు 20 లక్షల హ్యాండ్లూమ్స్ ఈ మేరకు ఉత్పత్తులు చేయగలిగాయి. 1952లో టెక్స్‌టైల్ ఎంక్వైరీ కమిషన్ వేసి నేతన్నలకు కావలసిన ముడి సరుకుల నుంచి మార్కెటింగ్ సౌకర్యాల వరకు పెట్టుబడులు అందించడం జరిగింది. చేనేత కార్మికులు కాశీలో ముస్లింలు, కాశ్మీర్లో ఖనీ నేతన్నలు, కేరళలో కాసవ్నేతన్నలు, గుజరాత్‌లో పటోల నేత కార్మికుల నుంచి ఆంధ్రాలో పద్మశాలి దేవాంగుల వరకు అనేకనేక అట్టడుగు వెనుకబడిన వర్గాల, కులాల నుంచి ఆదిమ తెగల వరకు ఈ చేనేత వృత్తి చేపట్టారు. ఒక సర్వే ప్రకారం ఈవృత్తిలో 45 శాతం వెనుకబడిన కులాలకు చెందిన వారు 18 శాతం షెడ్యూల్ తెగలవారు 10 శాతం, షెడ్యూల్ కులాల వారు మిగిలిన 27శాతం ఇతర కులాలవారు చేనేత ఉత్పత్తులు చేయడంలో పాలుపంచుకున్నారు. దీని ఫలితంగా 2013-14 సంవత్సరం నాటికి 7116 మిలియన్ల స్క్వేర్ మీటర్స్ చేనేత వస్త్ర ఉత్పత్తులు జరిగి ఇందులో పనిచేసేవారు. 87లక్షలకు పెరిగినారు. ఆలిండియా హ్యాండ్లూమ్ సెన్సెక్స్ ప్రకారం 31.45 లక్షల కుటుంబాలు ఈ హ్యాండ్లూమ్ ఉత్పత్తులను చేస్తున్నారు.వ్యవసాయ రంగం తర్వాత ఎక్కువ ఉపాధి అవకాశాలు కల్పించే చేనేత



రంగం. ఇందులో కార్మికుల సంఖ్య 65లక్షలుగా ఉంది. విదేశీ ఎగుమతులలో 22శాతం చేనేత వస్త్రాల ఎగుమతులున్నాయి.ఇంత ప్రాముఖ్యత ఉన్న చేనేత పరిశ్రమ యాంత్రీకరణ వైపు మరల్చడం ఖర్చుతో కూడుకున్నవి. ఆ మేరకు పెట్టుబడులు నేతన్నలు దగ్గర లేవు. వీళ్లందరూ అట్టడుగు వర్గాలకు చెందినవారు. వారు నేసే బట్టలలో నవకల్పన ఉన్నప్పటికీ వారసత్వంగా వస్తున్న పరిజ్ఞానం ఉన్నప్పటికీ కడు పేదరికంలో ఉన్న నేతన్న పవర్‌లూమ్స్‌తోనో మిల్‌మేడ్ క్లాత్‌తోనో పోటీపడలేకపోతున్నారు. దేశానికి అన్నం పెట్టే రైతును ఎలా ఆదుకోవాలని అనుకుంటున్నారో అలాగే నేతన్నలను కూడా ఆదుకోవాలని కోరుతున్నారు. చేనేత అన్ని కులాలకు సంబంధించిన వృత్తి. ప్రభుత్వాలు ప్రత్యేకమైన విధానాలను అవలంబించి అశేష ప్రజానీకాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఈ వృత్తిని గణనీయంగా అభివృద్ధిపరచాలి. ఈ వృత్తిలో ఉన్నటువంటి ఉద్యోగకల్పన మరి ఏ రంగంలోనూ లేదు. అందుకే మహాత్మాగాంధీగారు ఆనాడు ఇలా అన్నారు. భారీగా ఉత్పత్తులు కాదు కావలసింది భారీసంఖ్యలో ప్రజలు ఉపాధి అవకాశాలు పొందే ఉత్పత్తులు జరగాలి. నేడు ప్రభుత్వాలు ఉద్యోగాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైనాయి. నిరుద్యోగం పెరిగిపోతున్నది. చేనేత మేక్ ఇన్ ఇండియా వస్తు ఉత్పత్తి. చేనేత రంగంలో ప్రోత్సాహకాలు కల్పించడం ద్వారా ఉద్యోగకల్పన భారీగా పెరుగుతుంది. ఆదాయాలు పెరుగుతాయి. మనదేశంలో ఆదాయ అసమానతలు ఎక్కువగా ఉన్నాయని అవి తొలగిపోవాలంటే పేదరికం తగ్గిపోవాలంటే ప్రభుత్వ పెట్టుబడులు చేనేత వస్తూఉత్పత్తి పెంచేందుకు మన నేతన్నలకు పని కల్పించడంలో ప్రభుత్వ పెట్టుబడి తక్షణ అవసరం. దీనినే పెట్టుబడుల సామాజీకరణ అనిఅంటారు. నేడు చేనేతరంగం చావుబతుకుల మధ్యఉంది.ప్రభుత్వాలు మాత్రం చేనేత పునరుద్ధరణకు ఎన్నో కమిటీలు వేసినప్పటికీ ఆచరణలో మాత్రం విఫలమైనందువలన నేతన్న నిరుద్యోగంతో పూట గడవని పరిస్థితి ఏర్పడింది. అన్నం పెట్టే రైతు ఎలా అల్లాడుతున్నాడో మనిషికి తిండి తర్వాత బట్టలు ముఖ్యం. బట్టలు కట్టుకోమని ఉత్పత్తి చేసే నేతన్నది ఇంకా దయనీయ పరిస్థితి. పవర్లూమ్స్ దెబ్బకు హ్యాండ్లూమ్స్ చితికిలపడిపోయాయి. ప్రభుత్వాలు ఇచ్చే రాయితీలో హ్యాండ్లూమ్స్‌కు చేరనీయకుండా పవర్లూమ్స్ మింగేస్తున్నాయి. 1964లో అశోక్‌మెహతా కమిటీ ఈ వస్త్రాల ఉత్పత్తిని హ్యాండ్లూమ్స్‌లో నేయాలని నిబంధన విధించారు. 10 సంవత్సరాల తర్వాత హైపవర్ కమిటీ శివరామన్ దీనిని గమనించి ఆరు హ్యాండ్లూమ్స్ చేసే పనిని ఒకే ఒక్క పవర్లూమ్ చేస్తుందని, దీని వలన భారీగా నేతన్నలు నిరుద్యోగంలోకి పోతున్నారని తెలియ చేశారు. 1985లోనే హ్యాండ్లూమ్స్ రిజర్వేషన్ యాక్ట్ తెచ్చారు. అయినప్పటికీ 1970లలో124లక్షల చేనేత కుటుంబాలు ఉండగా, 1995 నాటికి 65లక్షలకు తగ్గిపోయాయి. 2010 నాటికి అయితే 44 లక్షల కుటుంబాలకు తగ్గిపోయాయి. నేడు ఆల్ ఇండియా హ్యాండ్లూమ్స్ సెన్సెస్‌ప్రకారం 31.45లక్షల కుటుంబాలు మాత్రమే హ్యాండ్లూమ్ వస్త్ర ఉత్పత్తి చేస్తున్నాయి. ప్రపంచానికి అన్నం పెట్టే రైతును ఆదుకోరు. నవకల్పనతో బట్టలు నేసే నేతన్నను ఆదుకోరు. తరతరాల సంస్కృతి నాగరికత లక్షణాలతో మనిషిని వాతావరణం నుంచి కాపాడే విధంగా 33 రంగాలను కలుపుకొని వాటిని ఆదుకునే విధంగా నిరంతర వృద్ధిని పర్యావరణ కాలుష్యరహితంగా బట్టలను నేసే నేతన్నలను ఆదుకునేందుకు మరో మహాత్మాగాంధీ రావాల్సిందేనా? ●

## ప్రజావాక్కు



### మద్యం, బెల్ట్‌షాపులు నిషేధించాలి

మద్యం తాగే అలవాటు సరదాగా మొదలవుతుంది. తర్వాత అది అలవాటుగా మారుతుంది. చివరకు పూర్తిగా బానిసను చేస్తుంది.రాష్ట్రంలోమద్యం,మత్తుపదార్థాల వినియోగం విచ్చలవిడిగా పెరుగుతోంది. ధనవంతులు, యువత, సామాన్యులూ దానికి బానిస అవుతున్నారు. మత్తులో హత్యలు, అత్యాచారాలు,ఘర్షణలకు పాల్పడుతున్నారు.చిన్నాపెద్ద ముసలిముతక తేడా లేకుండా అఘాయిత్యాలకు బరితెగిస్తున్నారు. ముఖ్యంగా గ్రామాల్లో కిరాణా దుకాణాల మాటున విచ్చలవిడిగా బెల్టుషాపులు నడుపుతున్నారు.దాంతో ఉదయం మొదలుకొని అర్థరాత్రి దాటేదాకా యువత, ప్రజలు జోరుగా తాగుతున్నారు. ఇలాంటి వాటికి అడ్డుకట్ట వేసిడ్రగ్స్ రవాణాను అరికట్టాలి. కఠిన నిబంధ నలు, చట్టాలు అమలు చేయాలి.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రి జిల్లా

### విషమిస్తున్న పరిస్థితులు

రోజులు రోగగ్రస్తమైపోయాయి.అది నివారణకు నోచుకోని వ్యాధిలా భయం పుట్టిస్తోంది. కులాలు, మతాలు సమాజంలో తమ ఆధిపత్యాన్ని చెలాయిస్తున్నాయి. చట్టాలు, న్యాయాలు నిస్సహాయంగా చతికిలపడిపోతున్నాయి. దానితో బలహీనవర్గాల బతుకులు బజారునపడుతున్నాయి. తమకు ఓటు వేయని వారిపై అధికారాన్ని చేజిక్కించుకున్నవారు చేసే దుష్కృత్యాలకు హద్దులు చెరిగిపోతున్నాయి. మానవత్వం ముంపునకు గురి అవుతోంది. తమ పార్టీకి ఓటు వేయలేదనే కారణంతో అధికారాన్ని అందుకున్న నాయకులు ఒక కుటుంబానికి చెందిన బాలికను పాఠశాలకు రానీయకుండా అడ్డుకోవడం దూరంచేయడం వంటికక్షపూరిత రాజకీయక్రీడలు భవిష్యత్తుపైఉన్న ఆశల్ని ధ్వంసంచేస్తున్నాయి.ప్రజలను అమాయకంగా, నిస్సహాయంగా మిన్నకుండిపోవడం ఆందోళన కలిగిస్తోంది.

-బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

### వాయుకాలుష్యం

నేడు విపరీతంగా వాయు కాలుష్యం పెరిగిపోతుంది. పరిశ్రమల వ్యర్థాలతో,పంటవ్యర్థాల దహనాలతో వాహనాలు వదిలే పొగతో, చెత్తవ్యర్థాల దహదనాలతో, ఇలా అనేక వాటివల్ల గాలి కలుషితమై ప్రజల ఆరోగ్యంపైన ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా ఈ వాయుకాలుష్యంతో ఊపిరితిత్తులు, మూత్రపిండాలు దెబ్బతింటున్నాయి. శిశువుల ఎదుగుదలకు అడ్డంకిగా మారి అనేక జబ్బులకు కారణమవుతుంది. కాబట్టి ఈ వాయు కాలుష్యాన్ని నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### దళారుల ఉచ్చులో పడొద్దు!

రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం పడిగాపులు పడుతున్న నేపథ్యంలో కొంతమంది రాజకీయ దళారులు ఉద్యోగాలు ఇప్పిస్తామని నిరుద్యోగులనుంచి పెద్దమొత్తంలో డబ్బులు గుంజుతున్నారు.ప్రభుత్వం కూడా ఇదిగోభర్తీఅదిగో భర్తీ అంటూ ఊరింపు ప్రకటనలు చేయడం కూడా నిరుద్యోగుల్లో ఆశలు పెంచుతుంది. నిజానికి రాష్ట్రంలో ఉద్యోగ ఖాళీలు భర్తీ చేసే పరిస్థితిలేదు.ఉన్న ఉద్యోగులకు జీతాలు ఇచ్చేందుకు ప్రభుత్వం అప్పులు తీసుకురావడం చూస్తున్నాం.ఇంకా వివిధశాఖల్లో బకాయిలు పేరుకుపోతున్నాయి.ఉద్యోగుల టి.ఎ.,డి.ఎల బకాయిలే ఆరువేల కోట్ల రూపాయలు దాటిపోయాయి. వాస్తవ పరిస్థితి ఇలావుంటే ఇక ఉద్యోగాల భర్తీ ఎండమావే! నిరుద్యోగులు దళారుల ఉచ్చులో పడి మరిన్ని కష్టాలు కొని తెచ్చుకోవద్దు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### అమలుకాని సిఫార్సులు

ఇటీవల పార్లమెంటరీ స్థాయీ సంఘాలు సమర్పించే రిపోర్టులు అమలుకాకపోవడమూ, అమితజాప్యాలపాలవడం జరుగుతున్నాయి. ఈపిఎఫ్‌ఓ పింఛనుపై ఏర్పాటు చేసిన పార్లమెంటరీ స్థాయీ సంఘం ప్రస్తుతమున్న రూ.1000 కనీస పింఛను ఏమాత్రంసరిపోదని, ఆమొత్తాన్నిపెంచాలని సిఫార్సు చేసింది. దీనిని ఆర్థిక మంత్రిత్వశాఖ తిరస్కరించింది. పిఎఫ్ సంస్థలో సమృద్ధిగా నిధులున్నా కనీస పింఛను పెంచకపోవడం పిఎఫ్ పింఛనుదార్లకు తీవ్రఅన్యాయమే. అలాగే కేంద్ర పింఛనుదార్లకు 65,70,75 ఏళ్లకు 5,10,15 శాతం చొప్పున అదనపు పింఛను మంజూరు చేయాలని డిపార్ట్‌మెంటల్ పార్లమెంటరీ కమిటీ చేసిన సిఫార్సులు, వృద్ధులకు రైళ్లలో రద్దయిన రాయితీని పునరుద్ధరించాలని మరోకమిటీ చేసిన సిఫార్సులపైనా కదులూ మెదులూ లేదు. సిఫార్సులను అమలు చేయకపోవడం తాత్సారం చేయడం కమిటీల నియామకాలకే అర్థంలేకుండాపోతోంది.

-పి.వి.ప్రసాద్, విజయవాడ


### పథకాలే కాదు, నిధులకు గ్రహణం పట్టింది!

రాష్ట్రంలో కేంద్రపథకాలు సరిగ్గాఅమలు కావడంలేదని, కనీసం రికార్డులు కూడా సరిగా నిర్వహించడం లేదని కేంద్రమంత్రి ఆగ్రహం వెలిబుచ్చారు. నిజానికి పథకాలే కాదు,నిధులు కూడా దారిమళ్లుతున్నాయి. కేంద్ర తనిఖీవ్యవస్థ 'కాగ్' అడిగిన సమాచారం కూడా రాష్ట్ర అధికారులు ఇవ్వని దుస్థితినెలకొంది. ఇందుకు కేంద్రం కూడా బాధ్యత వహించాలి. నిబంధనల విషయంలో రాజకీయ అవసరాల మేరకు ఒక్కో రాష్ట్రానికి ఒక్కో విధంగా పాటిస్తున్నందువల్లనే ఈ దుస్థితి దాపురించింది.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మాల్దీవుల్లో అగ్నిప్రమాదం 9 మంది భారతీయులు మృతి!



**మాలె, నవంబరు 10:** మాల్దీవుల రాజధాని మాలెలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఇప్పటి వరకూ అందిన సమాచారం ప్రకారం ఈ ఘటనలో 10 మంది మరణించారు. మృతుల్లో తొమ్మిది మంది భారతీయులున్నారని అగ్నిమాపక సిబ్బంది వెల్లడించారు. మరొకరు బంగ్లాదేశ్‌కు చెందిన వ్యక్తని తెలిపారు. మాలెలోని కిక్కిరిసిన భవనంలో ఈ అగ్నిప్రమాదం జరిగింది. వాహనాలు రిపేర్‌చేసే కింది ఫ్లోర్ నుంచి మంటలు పైకి ఎగిసిపడ్డాయని అధికారులు తెలిపారు. పై అంతస్తులో ఇప్పటి వరకూ 10 మృతదేహాలను గుర్తించినట్లు వెల్లడించారు. మంటలు ఆర్పడానికే నాలుగు గంటల సమయం పట్టినట్లు చెప్పారు. మాలె అత్యంత జనసాంద్రత కలిగిన నగరాల్లో ఒకటి. ఉపాధి కోసం వచ్చే విదేశీయులకు ఇక్కడ సరైన సదుపాయాలు ఉండవని తీవ్ర విమర్శలు ఉన్నాయి. ఇక్కడ బంగ్లాదేశ్, భారత్, శ్రీలకం, నేపాల్, పాకిస్థాన్‌కు చెందిన వారు నివసిస్తుంటారు. కొవిడ్ సమయంలో స్థానికులతో పోలిస్తే, విదేశీ కార్మికుల్లో వైరస్ మూడు రెట్లు వేగంగా వ్యాపించినట్లు కథనాలు వెలువడ్డాయి. పార్లమెంటు స్పీకర్ మాజీ అధ్యక్షుడు మహ్మద్‌నషీద్ ఈ దుర్ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తంచేసి మృతుల కుటుంబాలకు సంతాపం ప్రకటించారు. సంఘటనపై సమగ్ర దర్యాప్తుజరిపిస్తామని అంతేకాకుండా కార్మికుల పరిస్థితులపై సమగ్ర చర్యలు తీసుకుంటామని ట్వీట్‌చేసారు. అగ్నిప్రమాదంలో పూర్తిగా ధ్వంసం అయిన భవనం పై అంతస్తునుంచి పది మృతదేహాలను రికవరీచేసామని అధికారులు తెలిపారు. వాస్తవానికి భవనంలోని కింది భాగంనుంచే అంటే వాహన రిపేరు గ్యారేజినుంచే ఈ మంటలు ఎగిసిపడినట్లు అధికారులు చెపుతున్నారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 1016, మృతులు 3

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,63,968

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్10:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1016 కేసులు నమోదయ్యాయి. ముగ్గురు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,63,968కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,20,267మంది కోలుకోగా 13,187మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,514కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.78 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,33,403కి చేరగా,79,83,449 మంది వరకు కోలుకున్నారు. 1,48,394 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,23,222కి చేరింది. అందులో 67,49,131మంది కోలుకున్నారు. 71, 422 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,69,649కి చేరింది.

# మూడేళ్ల నుండి ముద్రణలో లేని రూ.2వేల నోట్లు



**న్యూఢిల్లీ, నవంబరు10:** పెద్ద నోట్ల రద్దు తర్వాత అమలులోకి తీసుకొచ్చిన రూ.2 వేల నోటును ప్రింట్ చేయడం లేదని రిజర్వ్ బ్యాంక్ వెల్లడించింది. గడిచిన మూడేళ్లలో 2 వేల నోటు ఒక్కటి కూడా ప్రింట్ చేయలేదని పేర్కొంది. సమాచార హక్కు చట్టం ద్వారా అడిగిన ప్రశ్నలకు ఆర్బీఐ ఇచ్చిన వివరాలలో ఈ విషయాన్ని వెల్లడించింది. 2019,20 ఆర్థిక సంవత్సరం నుంచి ఇప్పటి వరకు కొత్తగా 2 వేల నోట్లు ప్రింట్ చేయలేదని తెలిపింది. కొంతకాలంగా రూ.2 వేల నోటు చలామణిలో కనిపించడం లేదు. ఎటిఎంలలో కూడా రూ.500 వందలు, రూ.200, రూ.100 నోట్లు మాత్రమే వస్తున్నాయి. మార్కెట్లో రూ.2 వేల నోటు కనిపించడమే అరుదైపోయిందని పలువురు దుకాణదారులు చెబుతున్నారు. పాత నోట్ల రద్దు తర్వాత 2016,17, 2018,19 సంవత్సరాలలో రూ.2 వేల నోట్లను ముద్రించినట్లు ఆర్బీఐ తెలిపింది. ప్రస్తుతం ఈ నోట్లలో ఎక్కువ భాగం బ్యాంకుల వద్దే ఉన్నాయని, మార్కెట్లో అతి తక్కువ సంఖ్యలోనే ఉన్నాయని సమాచారం. రిజర్వ్ బ్యాంక్ నివేదిక ప్రకారం ఆర్థిక వ్యవస్థలో ఉన్న మొత్తం నోట్ల విలువలో 2 వేల నోట్ల విలువ 2021 మార్చిలో 22.6 శాతం. ఇది 2022 మార్చి నాటికి 13.8 శాతానికి తగ్గింది. ఇదే కాలానికి మార్కెట్లో ఉన్న మొత్తం నోట్లలో 2000 నోటు వాటా 1.6 శాతం మాత్రమేనని వెల్లడించింది. పెద్ద నోట్ల వల్ల నష్టమే ఎక్కువని తెలిసిరావడంతోనే ప్రభుత్వం వాటి ముద్రణను నిలిపివేసిందని ప్రచారం జరుగుతోంది. భవిష్యత్తులో 2 వేల నోటు ప్రింట్ చేయడమా? మానడమా? అనే దానిపై ఆర్బీఐ కానీ, కేంద్ర ప్రభుత్వం కానీ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని సమాచారం. గతేడాది నోట్లను ముద్రించకపోవడంపై లోక్‌సభలో కేంద్రం వివరణ ఇచ్చింది. పెద్ద నోట్ల ముద్రణ ఆపేయడం ద్వారా నల్లధనాన్ని అరికట్టవచ్చని, నకిలీ నోట్ల బెడద నుంచి తప్పించుకోవచ్చని పేర్కొంది.

# గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలకు బిజెపి తొలి జాబితా


## 160 మంది అభ్యర్థులు - 38 మంది సిట్టింగ్‌లకు నోప్లేస్




**అహ్మదాబాద్, నవంబరు 10:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల కోసం అధికార బిజెపి 160 మంది అభ్యర్థులతో కూడిన మొదటి జాబితాను గురువారం వెల్లడించింది. తొలిజాబితాలో రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేంద్రపటేల్, క్రికెటర్ రవీంద్ర జడేజా భార్య రివాబా జడేజా, కాంగ్రెస్ నుంచి వైదొలగిన హార్దిక్ పటేల్ వంటి ప్రముఖులకు చోటుదక్కింది. 2019లో బిజెపిలో చేరిన రివాబా జడేజాను జామ్‌నగర్ (ఉత్తర) నియోజకవర్గం నుంచి అధికార పార్టీ బరిలోకి దింపింది. ప్రస్తుతం ఈ స్థానానికి చెందిన ఎమ్మెల్యే ధర్మేంద్రసిన్హా ఎం.జడేజాకు టికెట్ దక్కలేదు. అల్లర్లు, విధ్వంసం కేసులో ధర్మేంద్రసిన్హాపై నమోదైన క్రిమినల్ కేసుల విచారణను ఉపసంహరించేందుకు హైకోర్టు బుధవారం తిరస్కరించింది. దాంతో ఆయన్ను బిజెపి పక్కనబెట్టింది. పటీదార్‌నేత హార్థిక్ పటేల్‌ను బిజెపి విరామ్‌గ్రామ్ నుంచి బరిలోకి దింపింది. ఈ నియోజకవర్గం అహ్మదాబాద్ జిల్లాలో ఉన్నది. హార్థిక్‌పటేల్ పటీదార్‌లకు రిజర్వేషన్ల కోసం ఆందోళన చేపట్టడమే కాకుండా గత ఆగస్టులో అధికార బిజెపిలోకి మారకముందు ఆయన కాంగ్రెస్ పార్టీ గుజరాత్ శాఖ కార్యనిర్వాహక అధ్యక్షుడుగా వ్యవహరించేవారు. వడ్గామ్ నియోజకవర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే మణిభాయి వాఘేలా పోటీ పడుతున్నారు. ప్రస్తుతం ఈ స్థానం నుంచి ప్రముఖ దళితనేత జగ్నేష్ మేవాని ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కాగా, గత నెల 29న తీగల వంతెన కూలిపోయి 140 మంది అసువులు బాసిన అసెంబ్లీ నియోజకవర్గం మోర్బీ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యే, మంత్రి బ్రిజేశ్ మీర్జాను పార్టీ తప్పించింది. ఆ స్థానం నుంచి మాజీ ఎమ్మెల్యే కాంతి అమృతియాను ఎంపిక చేశారు. ఆశ్చర్యకరంగా మీర్జా కూడా కాంగ్రెస్ పార్టీ నుంచి బిజెపిలోకి 2020లో వలస వచ్చిన వారే. పార్టీ మారి బిజెపి తీర్థం పుచ్చుకోగానే ఆయనకు 2021లో అధికార బిజెపిలో మంత్రిపదవి వరించింది. అలాగే కాంగ్రెస్ పార్టీ నుంచి బిజెపిలో చేరిన వారిలో ప్రద్యుమ్నసిన్హా, గిరిజన ఎమ్మెల్యే అశ్విన్ కొత్వాల్ ఉన్నారు. గత నెలలోనే హర్షద్ రిబాడియా కూడా కాషాయతీర్థం తీసుకున్నారు. అలాగే భాగబరాద్ బుధవారమే పార్టీలో చేశారు. అలాగే రాజేంద్రసింగ్ రత్వా కూడా గత మంగళవారం బిజెపిలో చేరారు. ఇదిలా ఉండగా అధికార బిజెపి 38 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టికెట్లు ఇవ్వలేదు. వీరిలో అసెంబ్లీ స్పీకర్ నిమాబెన్ అచార్య, మంత్రులు ప్రదీప్ పర్మార్, రాజేంద్ర త్రివేది తదితరులు ఉన్నారు. పార్టీ ప్రకటించిన మొదటి జాబితాలోని 160 మంది అభ్యర్థుల్లో 14 మందికి మహిళలకు స్థానం దక్కింది. వీరిలో పలువురు ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు. తొలి జాబితాలో 38 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలకు మొండిచేయి చూపినట్టయింది. తద్వారా 43 శాతం మంది అభ్యర్థులను మార్చడం ద్వారా అధికార పార్టీ విప్లవాత్మక చర్యకు దిగింది. పెద్ద ఎత్తున అభ్యర్థులను మార్చడం ద్వారా పార్టీలో కొత్త నీరు తెచ్చారే తప్ప మిగతా అంతా యథాతథంగా ఉన్నదని బిజెపి వర్గాలు తెలిపాయి. అధికార బిజెపిలో చోటుచేసుకుంటున్న అంతర్గత ప్రక్షాళన అంతా ఈసారి బిజెపిని అధికారంలోకి తేవడానికి యువతరం ఓట్లను దక్కించుకునేందుకు తప్పనిసరి అయిందని బిజెపి పార్టీ వ్యవహారాల సీనియర్ నేత అన్నారు. ఇదిలా ఉండగా తొలి జాబితా అభ్యర్థులను ఖరారు చేసేందుకు పార్టీ అగ్రశ్రేణి నాయకులు ఢిల్లీలో సమావేశం కావడానికి ముందే బుధవారం వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు తమ విముఖతను వ్యక్తం చేస్తూ గుజరాత్‌లోని పార్టీ సీనియర్ నేతలు పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు సిఆర్ పాటిల్‌కు లేఖ రాశారు. మాజీ ముఖ్యమంత్రి విజయ్, నితిన్‌భాయిపటేల్ పార్టీ సీనియర్ నాయకులు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడానికి విముఖత వ్యక్తం చేయడమే కాకుండా, పార్టీ కోసం తమ సేవలు అందిస్తామన్నారని భూపేందర్‌యాదవ్ తెలిపారు.

# అరుణాచల్‌ప్రదేశ్‌లో భూకంపం

## రిక్టర్‌స్కేలుపై 5.7గా నమోదు




**ఇటానగర్, నవంబరు 10:** భారత్‌ను వరుసభూకంపాలు భయపెడుతున్నాయి. నేపాల్‌తోపాటు ఉత్తరాఖండ్‌లోనూ భూమి కంపించగా గురువారం అరుణాచల్‌ప్రదేశ్‌లో రెండుసార్లు బూమి కంపించింది.ఉదయం 10.31 సమయంలో వెస్ట్ సియాంగ్‌ప్రాంతంలో భూకంపం వచ్చింది. భూమికి పది కిలోమీటర్ల లోతున భూకంపకేంద్రాన్ని గుర్తించారు. రిక్టర్‌స్కేల్‌పై భూకంప తీవ్రత 5.7గా నమోదయింది. తర్వాత కాసేపటికే మరో భూకంపం వచ్చింది. ఉదయం 10.59 సమయంలో అదే వెస్ట్ సియాంగ్‌ప్రాంతంలో మళ్లీ భూమి కంపించింది. ఈ భూకంప కేంద్రం కూడా భూమినుంచి పది కిలోమీటర్ల లోతులో ఉంది. రిక్టర్‌స్కేల్‌పై దాని తీవ్రత 3.5గా నమోదయింది. భూకంపాలు వచ్చిన ప్రాంతం లిపారాడాజిల్లాలోని బాసర్‌పట్టణానికి 50 కిలోమీటర్ల దూరంలో ఉంది.రెండోసారి వచ్చిన భూకంపం వచ్చింది చిన్నదే అయినా ప్రజలు వణికిపోయారు. ఇళ్లన్నీ ఊగినట్లుగా అనిపించడంతో బయటకు పరుగులుతీసారు. అండమాన్ నికోబార్‌దీవుల్లోకూడా గురువారం భూమి కంపించింది. అర్ధ రాత్రి తర్వాత 2.29 గంటలకు 4.3 తీవ్రతతో ప్రకంపనలు వచ్చాయి. పోర్టుబ్లయిర్‌సమీపంలో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. భూమికి పదికిలోమీటర్ల లోతున ఉన్నట్లు నేషనల్ సీస్మాలజీ సెంటర్ తెలిపింది. ఇప్పటికే నేపాల్‌లో మంగళ, బుధవారాల్లో సంభవించిన భూకంపం కారణంగా ఢిల్లీ ఎన్‌సిఆర్‌సహా ఉత్తరభారత దేశంలోని పలు ప్రాంతాల్లో భూప్రకంపనలు నమోదయ్యాయి. రాత్రి 1.57 గంటలసమయంలో భూమికి పదికిలోమీటర్లలోతున భూకంపం వచ్చింది. తీవ్రత రిక్టర్ స్కేలుపై 6.3గానమోదయింది. నేపాల్‌తోపాటు ఢిల్లీ, ఎన్‌సిఆర్; ఉత్తరప్రదేశ్, బీహార్, మణిపూర్‌లలోకూడా భూమి కంపించింది. భూకంపకేంద్రం ఉత్తరాఖండ్‌లోని భారత్;నేపాల్ సరిహద్దుల్లో ఉంది.

# పతంజలి అయిదు ఔషధాలు నిలిపివేయాలి

## ఉత్తరాఖండ్ ప్రభుత్వం ఆదేశం

**డెహ్రాడూన్, నవంబరు 10:** ప్రముఖ ఆయుర్వేద ఔషధ సంస్థ, బాబా రామ్‌దేవ్‌కు చెందిన పతంజలి దివ్య ఫార్మసీకి ఉత్తరాఖండ్ రాష్ట్ర ఆయుర్వేద, యునానీ నియంత్రణ మండలి షాక్ ఇచ్చింది. అయిదు ఔషధాల తయారీని నిలిపివేయాలంటూ ఆదేశాలు జారీ చేసింది. మధుగ్రిట్, ఐగ్రిట్, థైరోగ్రిట్, బిపి గ్రిట్, లిపిడామ్ వీటిల్లో ఉన్నాయి. తమ అనుమతులు పొందిన తర్వాతే వీటి తయారీని తిరిగి ప్రారంభించాలని ఆదేశించింది. మధుమేహం, గ్లకోమా, థైరాయిడ్, రక్తపోటు, కొలెస్ట్రాల్ అధిక రక్త పోటుకు ఈఔషధాలు ఫలితమిస్తాయంటూ పతంజలి దివ్య ఫార్మసీ ప్రచారం చేస్తున్నది.ఇటువంటి ప్రకటలను వెంటనే నిలిపివేయాలని ఉత్తరాఖండ్ రాష్ట్ర ఆయుర్వేద, యునానీ ఔషధ మండలి ఆదేశించింది.



# బాణాసంచా కర్మాగారంలో భారీ పేలుడు - ఐదుగురు మృతి

**చెన్నై, నవంబరు 10:** తమిళనాడులోని చెన్నైలో ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. మధురైలోని ఓ క్రాకర్స్ తయారీ కేంద్రంలో పేలుడు జరిగింది. ఈ ఘనటలో ఐదుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఇద్దరి మృతదేహాలు లభ్యమయ్యాయి. మరో 10 మందికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. మధురైలోని తిరుమంగళంలో ఈ ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఫైర్ ఇంజిన్ సహాయంతో మంటలు ఆర్పారు. బాధితులను ఆసుపత్రికి తరలించారు. ప్రమాద స్థలి వద్ద సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈగు జైలు గ్రామంలో నిర్వహిస్తున్న ప్రైవేట్ బాణాసంచా తయారీ కర్మాగారంలో కార్మికులు రోజువారీగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. 15 మందికిపైగా కార్మికులు పనిలో ఉన్నారు. అయితే ఒక్కసారిగి ఊహించిన ప్రమాదం జరిగింది. మంటలు చెలరేగి భవనం కుప్పకూలింది. 10 మందికిపైగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న తిరుమంగళరం ప్రాంతాల నుంచి అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ఘటనా స్థలంలో భవనం నేలమట్టమైంది. కొన్ని మృతదేహాలు చెల్లాచెదురుగా పడ్డాయి. ఇప్పటి వరకు ఇద్దరి మృతదేహాలు లభ్యమయ్యాయి.

# హిమాచల్‌లో ముగిసిన ప్రచారం

## ఓటుబ్యాంకు పటిష్టంపై అభ్యర్థుల కసరత్తులు



**సిమ్లా, నవంబరు 10:** హిమాచల్‌ప్రదేశ్‌లో ప్రచారాలు ముగిసాయి ఇక అభ్యర్థులంతా తమ తమ పరిధిలో ఓటుబ్యాంకును పదిలం చేసుకునే కసరత్తులు ముమ్మరంచేసారు. ఉన్నతస్థాయిలో కీలక రాజకీయాలుచేసిన నాయకులు,చక్రం తిప్పిన నేతలు కూడా ఇపుడు ఓటరు బాబును చూసి జడుసుకుంటున్నారు. కళాశాల విద్యార్థినులకు స్కూటర్లు, ఉమ్మడి పౌరస్మృతి అమలు వంటి వాగ్దానాలతోపాటు డబుల్‌ఇంజను ప్రభుత్వాలనే ఎన్నుకోండి అంటూ అధికార బిజెపి తన ప్రచారాన్ని ముమ్మరంచేసింది. ప్రధాని నరేంద్రమోడీ రెండుసార్లు రాష్ట్రంలోపర్యటించి పలుచోట్ల ర్యాలీలునిర్వహించారు. ముందురోజే రెండు చోట్ల తన చివరి ఎన్నికల సభలను నిర్వహించారు. జైరామ్‌ఠాకూర్ ఆధ్వర్యంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు అనితరసాధ్యమైన ప్రణాళికలను ప్రజలకు వెల్లడించింది. కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ భారత్‌జోడో యాత్రలో బిజీగా ఉండటంతో రాష్ట్రంలో పర్యటనకు ప్రచా రానికి రాలేదు. ప్రియాంక గాంధీ వాద్రా తనవంతుగా రాష్ట్రంలో ప్రచారం నిర్వ హిం చారు. గురువారం సాయం త్రంతో ప్రచారం గడువు ముగియడానికి కొద్దిసేపటి క్రితమే ఆమె సిరమౌర్‌లో తన ఎన్నికల ర్యాలీని నిర్వహించారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, పార్టీ ధ్యక్షుడు జెపినడ్డాలు కూడా హిమాచల్‌లో చివరిరోజు ప్రచారాల్లో పాల్గొన్నారు. ప్రస్తుత అసెంబ్లీలో బిజెపికి 43 స్థానాలున్నాయి. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ బిజెపిలు ప్రత్యామ్నాయ తరహాలో ప్రభుత్వాలు ఏర్పాటు చేస్తూ వచ్చాయి. 1982నుంచి ఇదే తీరు కొనసాగుతోంది. నిజం చెప్పాలంటే ఇపుడు విపక్షం వంతు వచ్చింది. 2014లో కేంద్రంలో బిజెపి అధికారం లోకి వచ్చినప్పటినుంచి హిమాచల్ ప్రదేశ్‌లో ప్రధాన ప్రతిపక్షానికి గడ్డురోజులే ఎదురయినట్లు చెప్పాలి. హిమాచల్‌ప్రదేశ్‌లో కొనసాగుతున్న ఒక్కొక్కరు ఒక్కోసారి రివాజును తిరగరాయాలని బిజెపి ఈసారి ధీమాగా ఉంది. వాస్తవానికి ప్రభుత్వంపై వ్యతిరేకత ఉంటే విపక్షానికి ఈరాష్ట్రంలో అధికారం అప్పగిస్తారు. బిజెపి ప్రభుత్వం కొత్త పెన్షన్‌స్కీం అమలునే వ్యతిరేకి స్తున్నారు. 52 పేజీల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ పాత పింఛన్‌విధానాన్ని కొనసాగిస్తామని హామీ ఇచ్చింది. ఆమ్ ఆద్మీపార్టీ పరంగాచూస్తే 300 యూనిట్లు విద్యుత్ ఉచితం అదే కాంగ్రెస్ పార్టీకూడా ఇచ్చింది. మహిళలకు 1500 నెలసరి పింఛన్ ఇస్తామని రెండుపార్టీలుకూడా ప్రక టించాయి. బిజెపి మేనిఫెస్టోను పార్టీ అధ్యక్షుడు జెపి నడ్డా విడుదలచేసిన సంగతి తెలిసిందే. ఉమ్మడి పౌరస్మృతితో పాటు మహిళలకు 33శాతం రిజర్వేషన్‌ను విద్యా సంస్థలు, ఉద్యోగాల్లో అమలుచేస్తామని ఎనిమిది లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని బాలికలకు సైకిళ్లు, కళాశాల విద్యార్థినులకు స్కూటర్లు బహూకరించనున్నట్లు తెలిపారు. వీటన్నింటికంటే పార్టీ ఎక్కువగా ప్రధానిమోడీ ప్రచారంపైనే ఆధారపడింది. చివరిరోజు సోలన్‌లోజరిగిన ర్యాలీలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మాట్లా డుతూ మోడీ నాయకత్వంలో భారత వ్యవస్థ ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద వ్యవస్థగా అవతరించిందని పేర్కొన్నారు. ఓటర్లు అభ్యర్థుల పేర్లను పట్టించుకోవాల్సిన పనిలేదని, కేవలం కమలం గుర్తును చూసి ఓట్లు వేయాలని ఆయన సూచించారు. కమలం గుర్తు ఉంటే అది బిజెపి పార్టీయేనని అంటే ప్రధాని మోడీ మీవద్దకు వచ్చినట్లే భావించాలని ఆయన ప్రచారంలో హైలైట్‌చేసారు.

# పూరీ జగన్నాథ దర్శనానికి రెండు కిలోమీటర్లు నడిచి వెళ్లిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**భువనేశ్వర్, నవంబరు 10:** రెండు రోజుల పర్యటన నిమిత్తం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గురువారం భువనేశ్వర్ చేరుకున్నారు. ఈ ఉదయం వాయుసేన ప్రత్యేక విమానంలో బిజు పట్నాయక్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న ప్రథమ పౌరురాలికి రాష్ట్ర గవర్నర్ గణేశీ లాల్, ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ సాదర స్వాగతం పలికారు. అనంతరం సాయుధ దళాల నుంచి ఆమె గౌరవవందనం స్వీకరించారు. అక్కడి నుంచి రాష్ట్రపతి ముర్ము హెలికాప్టర్‌లో నేరుగా పూరీ క్షేత్రానికి చేరుకున్నారు. ఆలయానికి కాన్వాయ్‌లో బయల్దేరారు. అయితే కొంత దూరం వెళ్లాక బొడో దండో ప్రాంతంలో కాన్వాయ్‌ని ఆపని రాష్ట్రపతి అక్కడి నుండి కాలినడక ఆలయానికి వెళ్లారు. దాదాపు రెండు కిలోమీటర్లు నడిచి వెళ్లి జగన్నాథుడిని దర్శించుకున్నారు. మార్గ మధ్యంలో ప్రజలకు అభివాదం చేస్తూ ఆమె ముందుకు సాగారు. ఆమెకు స్వాగతం పలికిన చిన్నారులను పలకరించారు. ఆమె వెంట కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ ఉన్నారు. దాదాపు గంట పాటు ఆమె ఆలయ సన్నిధిలో గడిపి ప్రత్యేక పూజలు చేశారు. దేశ ప్రథమ మహిళగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ముర్ము తన సొంత రాష్ట్రానికి రావడం ఇదే తొలిసారి. రాష్ట్రపతి రాక సందర్భంగా నేడు భువనేశ్వర్‌లో స్కూళ్లు, ఆఫీసులు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు ప్రకటించారు.

రాష్ట్రపతి రెండు రోజుల పాటు ఒడిశాలో పర్యటించనున్నారు. పర్య టనలో భాగంగా పలు కార్యక్రమాల్లో పాల్గొన నున్నారు. శుక్రవారం భువనేశ్వర్‌లోని మూడు స్కూళ్లు, ఆదివాసీ బాలల ఆశ్రమాన్ని సందర్శి స్తారు. ఆ తర్వాత జయదేవ్ భవన్ వెళ్లి అక్కడ ఓ సాఫ్ట్‌వేర్‌ని ప్రారంభించనున్నారు. అనంతరం మధ్యాహ్నం 12.30 గంటలకు విమానాశ్రయానికి చేరుకుని ఢిల్లీ తిరుగుపయనమవుతారని అధికారులు తెలిపారు.

# గౌతమ్ నవలఖకు సుప్రీంకోర్టులో ఊరట

## గృహ నిర్బంధానికి అనుమతి



**న్యూఢిల్లీ, నవంబరు10:** మానవ హక్కుల కార్యకర్త గౌతమ్‌నవలఖకు సుప్రీంకోర్టులో ఉపశమనం లభించింది. నవలఖకు నెల రోజులపాటు గృహనిర్బంధంలో ఉండేందుకు అనుమతి ఇచ్చింది. తమ ఆదేశాలను 48 గంటల్లోగా అమలు చేయాలని ఆదేశించింది. ఆయన ఆరోగ్యంపై ఇచ్చిన వైద్య నివేదికను తిరస్కరించడానికి ఎలాంటి కారణం కనిపించలేదని ఈ సందర్భంగా సుప్రీంకోర్టు వ్యాఖ్యా నించింది. నవలఖ పిటి షన్‌పై గురువారం జస్టిస్ కెఎం జోసెఫ్, జస్టిస్ హృషికేశ్‌రాయ్ ధర్మాసనం విచారణ జరిపింది. గౌతమ్‌నవలఖ నెల రోజులపాటు గృహ నిర్బంధంలో ఉండే సమయంలో ఆయనకు పోలీస్ సిబ్బందిని రక్షణగా ఉంచేందుకు దాదాపు రూ.2 లక్షల 40 వేలు ఖర్చవుతుందని జాతీయ దర్యాప్తు ఏజెన్సీ(ఎన్ఐఎ) అంచనా వేసింది. ఆ మొత్తాన్ని చెల్లించాలని నవలఖను సుప్రీంకోర్టు ఆదేశించింది. అంతేగాక పలు షరతులు విధించింది. మొబైల్‌ఫోన్, కంప్యూటర్, ఇంటర్‌నెట్ వినియోగించొద్దని ఆదేశించింది. రోజుకు ఒకసారి ఫోన్‌లో మాట్లాడే అవకాశం పోలీసులు ఇవ్వవచ్చునని, అది కేవలం 10 నిమిషాలకే పరిమితం చేయాలని ఆదేశించింది. నవీ ముంబయిని విడిచి వెళ్లరాదని ఆదేశించింది. ఇద్దరు కుటుంబసభ్యులు వారానికోసారి మూడు గంటలపాటు మాత్రమే ఆయనతో మాట్లాడవచ్చునని తెలిపింది.

# 63.90 కోట్లకు పెరిగిన వైరస్ బాధితులు

## ప్రపంచదేశాల్లో 66.10 లక్షల కరోనా మృతులు

**జెనీవా, నవంబరు 10:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చిన్నదేశాలకు ఈ కేసుల పెరుగుదల ఆందోళన కలిగి స్తోంది. ప్రపంచ వ్యాప్తంగా గురువారం నాటికి మొత్తం 63.90 కోట్లమందికి కరోనాసోకి వారిలో 66.10 లక్షలమంది చనిపోయారు. మరో 35,795 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 61.87 వరకూ నమోదుకాగా మరో 1.37 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.54 కోట్లమందికికరోనాసోకి వారిలో 19.48 లక్షల మంది చనిపోయారు. మరో 7688మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.93 కోట్లకుపైగా నమోదుకాగా మరో 41.39 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.83 కోట్లమందికికరోనాసోకి 15.57 లక్షలమంది చనిపోయారు. మరో 7901 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 11.37 కోట్లకుపైగా నమోదు కాగా మరో 29.84 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 19.53 కోట్లకుపైగా నమోదు కాగా వారిలో 14.91 లక్షలమంది చనిపోయారు. మరో 9157 మంది పరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 18.81 కోట్లకుపైగా నమోదు కాగా మరో 56.64 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.45కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 13.33 లక్షలమంది చనిపోయారు.

మరో 10,110 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 33.70 లక్షలమందికి ఇప్పటికీ మృత్యువుతోపోరాటం తప్పడంలేదు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వాటిలో 2,57,953 మరణాలునమోదయ్యాయి. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,17,164 మందిపరిస్థితి ఆందోళనగా మారింది. 19 ద్వీపకల్ప దేశాల పరంగాచూస్తే మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వాటిలో 21, 779 మంది చనిపోయారు. రికవరీలు 1.25కోట్లకుపైగా నమోదుకాగా 1,57,615 మంది ఆసుపత్రుల్లోచేరి వైరస్‌తో సతమతం అవుతున్నారు.

# ఆస్ట్రేలియా బీమా కంపెనీపై హ్యాకర్ల దాడి!

## కోటిమంది సమాచారం బహిర్గతం

**కాన్‌బెర్రా, నవంబర్ 10:** ఆస్ట్రేలియాలోనే అతిపెద్ద హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీపై హ్యాకర్లు దాడిచేసి వినియోగదారుల సమాచారాన్ని తస్కరించారు. ఆ వివరాలను బహిర్గతం చేయకుండా ఉండాలంటే తాము అడిగినంత డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అందుకు సదరు కంపెనీ నిరాకరించడంతో వాటిలోని కొంత సమాచారాన్ని డార్క్‌వెబ్‌లో బహిర్గతం చేశారు. వీటిని బీమా సంస్థ ధృవీకరించింది. ఆ కంపెనీకి చెందిన కోటి మంది ప్రస్తుత, పూర్వ వినియోగదారుల వ్యక్తిగత సమాచారం హ్యాకర్ల చేతుల్లో చిక్కుకుపోయినట్లు అంచనా వేస్తున్నారు. ఆస్ట్రేలియాకు చెందిన మెడిబ్యాంక్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీపై గత నెల హ్యాకర్ల దాడి జరిగింది. ఆ సమయంలోనే పూర్తి సమాచారాన్ని హ్యాకర్లు తస్కరించినట్లు సంస్థ భావిస్తోంది. అయితే ఆ వివరాలు బహిర్గతం కాకుండా ఉండేందుకు భారీ స్థాయిలో నగదు డిమాండ్ చేశారు. వాటిని ఇన్సూరెన్స్ సంస్థ చెల్లించలేదు. దీంతో వందమందికిపైగా సమాచారాన్ని నాటీ లిస్ట్ పేరుతో డార్క్‌నెట్‌లో విడుదల చేసిన ఓ హ్యాకర్ ఇది శాంపిల్ మాత్రమేనని పేర్కొన్నాడు. అందులో హెచ్ఐవి నిర్ధారణ అయినవారితో పాటు మద్యం, డ్రగ్స్‌కు బానిసలైన వారు, మానసిక ఆరోగ్య సమస్యలతో చికిత్స పొందుతోన్న వారి వివరాలు ఉన్నాయి. దీంతో మరింత మంది వినియోగదారుల సమాచారాన్ని బహిర్గతం చేసే ప్రమాదం ఉందని ఆ సంస్థ అనుమానిస్తోంది. తమ ఇన్సూరెన్స్ కంపెనీకి చెందిన సున్నితమైన వివరాలు బహిర్గతం కావడంపై మెడిబ్యాంక్ సిఇఒ డేవిడ్ కాక్జర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇందుకు బాధ్యతగా కస్టమర్లకు క్షమాపణలు చెప్పిన ఆయన మరోసారి ఇటువంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. మరోవైపు ఈ వివరాలు సామాజిక మాధ్యమాల్లో వ్యాప్తి కాకుండా సదరు సంస్థలు చర్యలు చేపట్టాలని ఆస్ట్రేలియా సైబర్ సెక్యూరిటీ మంత్రి క్లేర్ ఓ నీల్ స్పష్టం చేశారు. ఈయన కూడా మెడిబ్యాంక్ కస్టమర్ కావడం, హ్యాకింగ్‌కు గురైన జాబితాలో ఆయన ఆరోగ్య సమాచారం కూడా ఉంది.




# మస్క్ విదేశీ సంబంధాలపై అమెరికా డేగ కన్ను!

**న్యూఢిల్లీ, నవంబరు10:** టెస్లా, ట్విట్టర్ అధినేత ఎలాన్ మస్క్‌కు ఇతర దేశాలతో ఉన్న వ్యాపార సంబంధాలపై డేగ కన్ను వేయాల్సిన అవసరం ఉందని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ అన్నారు. ఇతర దేశాలతో మస్క్ సంబంధాలు అమెరికా జాతీయ భద్రతా సమస్యలు తెచ్చిపెడతాయా? అనే కోణంలో పరిశీలించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. సౌదీ అరేబియాకు చెందిన వ్యక్తులతో కలిసి మస్క్ ట్విటర్‌ను కొనుగోలు చేసినట్లు వార్తలు వస్తున్నాయి. దీనిపై అమెరికా ప్రభుత్వం దర్యాప్తు చేయవలసి ఉందా? అని మీడియా ప్రశ్నకు బైడెన్ స్పందించారు. ఎలాన్ మస్క్ సహకారం, ఇతర దేశాలతో సాంకేతిక సంబంధాల విషయంలో ఆయన ఏవైనా అనుచిత పనులు చేస్తున్నారా? లేదా? దానిని పరిశీలించాల్సిన అవసరం ఉందని నేను భావిస్తున్నాను అని అన్నారు. మస్క్ గత నెలలో సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ట్విట్టర్‌ను 44 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేశారు.

# పల్లకిపై శ్రీ స్వామి అమ్మవార్లు ఊరేగింపు



**ఇంద్రకీలాద్రి, నవంబర్ 10, ప్రభాతవార్త:** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో గురువారం రుద్రహోమం, కుంకుమ పూజ, శ్రీచక్ర నవావరణార్చన, సహస్ర దీపాలంకరణ, సహస్ర లింగార్చన తదితర పూజాధికాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అలాగే సహస్ర దీపాలంకరణ అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లు పల్లకిపై ఊరేగింపుగా ఆలయ వీక్షణ గావించారు. - నిత్యన్నదాన విరాళం :- శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో నిత్యము నిర్వహించే అన్నదాన కార్యక్రమమునకు విజయవాడకు చెందిన ఆకుల శ్రీనివాస్ మరియు కుటుంబ సభ్యులు ఆలయ అధికారులకు రూ.1,01,111/-లు, విరాళాన్ని ఆలయ ఇవోకు, విశాఖపట్నంకు చెందిన ఆకెళ్ల సాయి రాధా ఐశ్వర్య మరియు కుటుంబ సభ్యులు రూ.1,08,000/-లు విరాళముగా ఆలయ అధికారులకు అందచేశారు. వారికి స్వామిఅమ్మవార్ల దర్శనానంతరం వేద పండితులు ఆశీర్వచనం అందచేయగా, శేష వస్త్రము, ప్రసాదము అందచేశారు.

# దోపిడి దొంగల నుండి 31.72 లక్షల నగదు

## తుపాకీ, బుల్లెట్లు, కత్తులు స్వాధీనం

### పరారీలో ఎంపిటిసి భర్త, మరో ముగ్గురు నిందితులు

**తిరుపతి క్రైం, నవంబర్ 10, ప్రభాతవార్త:** కళ్లలో కారం కొట్టి 35 లక్షలు దోపిడి చేసిన దొంగల ముఠాను ఎంఆర్ పల్లి పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. నిందితుల వివరాలను తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి మీడియాకు వెల్లడించారు. ఈ నెల 3న హైదరాబాద్, యాదాద్రి జిల్లా, చౌటుప్పల్ మండలం చెందిన శంకర్ అనే రియల్ ఎస్టేట్ వ్యాపారిని, మంజుల, నాగమణి లక్ష్మీకాంతం, నాగరాజు మరి కొంతమంది 35 లక్షల రూపాయిలు ఇస్తే ఆన్‌లైన్ ద్వారా 75 లక్షల రూపాయిలు ఆన్‌లైన్ ద్వారా అకౌంట్‌కి బదలీ చేస్తామని నమ్మించారు. శంకర్ తన స్నేహితుల ప్రభాకర్, రాజ్ కుమార్, జయపాల్‌తో కలిసి తిరుపతికి వచ్చాడు. రేణిగుంట చంద్రగిరి 150 బైపాస్ రోడ్డుకి దగ్గర్లో ఉన్న మోతి మహల్, ద్వారక హోటల్ వద్దకు రమ్మని చెప్పారు. శంకర్ 35 లక్షల నగదుతో కారులో అక్కడికి చేరుకున్నాడు. దోపిడి దొంగల ముఠాలో ఒకరు వీరబ్రహ్మం అలియాస్ మురగేశ్ పథకం ప్రకారం శంకర్ కార్లో కూర్చొని వారి మొబైల్ ఫోన్లు తీసి పెట్టుకున్నాడు. కృష్ణమూర్తి మరో ఏడు మంది కారు వద్దకు చేరుకుని శంకర్ అతని స్నేహితుల కళ్లలో కారం కొట్టి, తుపాకీతో కత్తులతో డబ్బులను తీసుకుని పరారయ్యారు. బాధితులు పోలీసుల సమాచారం ఇవ్వడంతో ఎంఆర్ పల్లి సిఐ సురేంద్ర నాథ్ రెడ్డి, ఎస్ఐ వినోద్ కుమార్, తన సిబ్బందితో కారును వెంబడించి అద్దంకి టోల్ ప్లాజా వద్ద కారుతో పాటు ఏడు మందిని అదుపులోకి తీసుకున్నారు. అయితే నగదు ఉన్న బ్యాగ్ మాయం అవడంతో ఇంకా కొంత మంది ఉన్నట్లు పోలీసులు అనుమానం, అనుమానించారు. బాధితుడు ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసారు. ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి కేసును చేదించాలని అధికారులను ఆదేశించారు. క్రైం ఎస్పి విమల కుమారి ఆధ్వర్యంలో వెస్ట్ డిఎస్పి నర్సప్ప తన బృందం దర్యాప్తు చేపట్టారు. నిందితులు చిత్తూరు జిల్లా శివరాఘపురం గ్రామానికి చెందిన వెంకటాద్రి కుమారుడు వెంకటాద్రి రాకేష్ కిరణ్ రెడ్డి (35), బెంగళూరు హుబ్లీఅత్తిబెల్లి చెందిన మునికృష్ణ భార్య మంజుల (40), కడప జిల్లా కోట వీధి చెందిన చెన్ను నాగమణి (33), తమిళనాడు వేలూరు జిల్లా అబ్బూరు చెందిన లక్ష్మీకాంతం అలియాస్ లక్ష్మి (38), ఎన్టీఆర్ జిల్లా కొత్తపల్లి గ్రామానికి చెందిన వెంకట నాగరాజ్ 28), చిత్తూరు జిల్లా విజులాపురం గ్రామానికి చెందిన మోహన్ హేమంత్ అలియాస్ టింగు (20), అన్నమయ్య జిల్లా చిన్న జనగంపల్లి గ్రామానికి చెందిన కొండ్రుసాయి చరణ్(22), చిత్తూరు జిల్లా శాంతి పురం మండలం కొడతపల్లి మెట్టకు చెందిన మహమ్మద్ జావిద్ అలియాస్ శమ్ము (25), చిత్తూరు జిల్లా శాంతిపురం నుంచి చెందిన కార్తీక్ (23), చిత్తూరు జిల్లా వడ్డుమడి గ్రామానికి చెందిన నందకుమార్ అలియాస్ ప్రభు (22) చిత్తూరు జిల్లా జీడికుంట్ల గ్రామం చెందిన హేమంత్ (20), రామకుప్పం మండలం రాజపేట చెందిన షేక్ అమీన్(22)లను గురువారం ఉదయం చంద్రగిరి మండలం తిరుపతి పీలేరు రోడ్డు వద్ద ఎంఆర్‌పల్లి సిఐ సురేంద్రనాథ్ రెడ్డి, ఎస్ఐ వినోద్ కుమార్ అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 31.72 లక్షల నగదు, తుపాకీ 5 బుల్లెట్స్, నాలుగు మొబైల్ ఫోన్స్, రెండు కారులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రిమాండుకు తరలించుతున్నట్లు ఎస్పీ తెలిపారు.



కేసు చేధించడంలో ప్రతిభ కనబరిచిన వెస్ట్ డిఎస్పి నర్సప్ప, సిఐలు సురేంద్రనాథ్ రెడ్డి, శివప్రసాద్, ఎస్ఐ వినోద్ కుమార్ పోలీస్ సిబ్బంది ఎస్పీ అభినందించి రివార్డులు అందజేసారు. పరారీలో ఎంపిటిసి భర్త, మరో ముగ్గురు.. దోపిడి దొంగలు ముఠాలో కుప్పం శాంతిపురంకి చెందిన ఎంపిటిసి భర్త ప్రధాన నిందితుడు రమేష్, వీరబ్రహ్మం అలియాస్ మురుగేష్, భాస్కర్, వినయ్‌లు ఉన్నారు. త్వరలోనే నిందితులను పట్టుకుంటామని ఎస్పీ తెలిపారు.

### సామాజిక, కళా సేవలకు పునరంకితమైన వారే

# నిజమైన నాయకులు

- హార్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ
- పలువురు ప్రఖ్యాతులకు ఇట్‌క్లా జీవనసాఫల్య పురస్కారాలు, ప్రముఖ సేవలకు ఇట్‌క్లా రజతోత్సవ అవార్డుల ప్రదానం

**హైదరాబాద్ (నాంపల్లి), నవంబరు 10, ప్రభాతవార్త:** సమాజమంటే కేవలం రాజకీయమే కాదు, ప్రతీరోజు రాజకీయంలో కనబడేవారే నాయకులు కాదని, తమ జీవితాలను నిస్వార్ధ నిష్ఠాత, ఆరాధనతో ఏవిధమైన లాభాపేక్ష లేకుండా కీర్తికోసం వెంపర్లాడకుండా ప్రజా, సామాజిక, సాంస్కృతిక, సాహిత్య కళాసేవలకే ధాం ˇపోస్తున్న కళాకారులు, సాంస్కృతిక, సాహితీమూర్తులు, సామాజిక సేవామూర్తులు అసలైన నిజమైన నాయకులని మనస్ఫూర్తిగా నమ్ముతున్నానని, ఇలాంటి వారే దేశానికి గర్వకారణమని హార్యాన రాష్ట్ర గవర్నరు బండారు దత్తాత్రేయ అన్నారు. ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొన్న నిజమైన నాయకులను ఎంపికచేసి ఈరోజు ఇట్‌క్లా జీవిత సాఫల్య పురస్కారాలు, ఇట్‌క్లా రజతోత్సవ అవార్డులతో ఘనంగా సత్కరించడం అభినందనీయమని, పురస్కార గ్రహీతలను ఎంతగానో అభినందించి ఇంతటి గొప్పకార్యాన్ని స్వీకరించి, వేదికమీదికి తీసుకొచ్చి గౌరవించిన వీరి సేవలు విశ్వవ్యాప్తం చేస్తున్న కె.ధర్మారావు సేవలు అనితరసాధ్యమని కొనియాడారు. సాహిత్య, సంప్రదాయ, సాంస్కృతిక వారసత్వాలను పుణికిపుచ్చుకొని అహర్నిశలు కాపాడుతున్న వీరిని సన్మానిస్తున్నామంటే భారతీయతను సన్మానిస్తున్నట్లేనని స్పష్టం చేశారు. సమీకృత (అంతర్జాతీయ) తెలుగు సాంస్కృతిక-సారస్వత సంఘం-ఇట్‌క్లా ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సాంస్కృతికరత్న డా. కె.ధర్మారావు నిర్వహణలో బొగ్గులకుంట, తిలక్‌రోడ్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రాంగణంలోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో పలువురు ప్రముఖులకు ఇట్‌క్లా జీనవ సాఫల్య పురస్కారాలు, ఇట్‌క్లా రజతోత్సవ అవార్డుల ప్రదానోత్సవం అంగరంగ వైభవంగా జరిగాయి.

ముందుగా పద్మశ్రీ డా. కొలుకలూరి ఇనాక్ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన హార్యాన రాష్ట్ర గరవ్నరు బండారు దత్తాత్రేయ విశిష్ట అతిథులుగా డా. ఆనందశంకర్ జయంత్, సి.రామకృష్ణ, కామేశ్వరి, బండారు విజయలక్ష్మి, సీల్‌వెల్ కార్పొరేషన్ సీఎండి, ఇట్‌క్లా ఛైర్మన్ బండారు సుబ్బారావు, పివిఎస్.ప్రసాదరావు, పి.యుగంధర్, భుజంగరావు తదితరులతో కలిసి అన్నమయ్య పదకోకిల పద్మశ్రీ డా. శోభారాజు, సహస్రాధిక లలితగీతాల గేయకవి డా. ఎం.కె.రాము, నాట్యగురువు డా. రాజేశ్వరి సాయినాథ్, హస్తకళా శిరోమణి డా. పివిఎస్.కమల ప్రసాదరావు, డా. చోడవరపు శంకరరావు, గాంధేయవాది డి.దోగిపర్తి శంకరరావులను ఘనంగా సత్కరించి ఇట్‌క్లా జీవన సాఫల్య పురస్కారాలు, వివిధరంగాల్లో విశేష సేవలందించిన ప్రముఖులు డా. మహ్మద్‌రఫీ, సుమధురగాయని ఆమని, ఎల్.లక్ష్మీ నారాయణ, ఎ.మల్లికార్జునరావు, రాజ్యలక్ష్మి తదితరులను ఘనంగా సత్కరించి ఇట్‌క్లా రజతోత్సవ అవార్డులను ప్రదానం చేశారు. అనంతరం పురస్కార గ్రహీతల విషయాలను దృశ్యశ్రవణ పరిచయం కావించగా, పురస్కార గ్రహీతలను తమ స్పందనలను తెలియజేశారు.



ఇట్‌క్లా జీవన సాఫల్య, రజతోత్సవ పురస్కార గ్రహీతలతో బండారు దత్తాత్రేయ, కొలకలూరి ఇనాక్, కె.ధర్మారావు తదితరులు

## గ్రానైట్ కంపెనీలపై జరిపిన దాడుల్లో కీలకపత్రాలు స్వాధీనం చేసుకున్న ఇడి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 10:** తెలంగాణలోని గ్రానైట్ కంపెనీలపై ఈడీ అధికారులు జరిపిన దాడుల్లో పలు కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్,కరీంనగర్‌లోని పలు గ్రానైట్ కంపెనీలకు చెందిన యజమానుల ఇళ్లు, కార్యాలయాల్లో అధికారులు సోదాలు నిర్వహించారు. బుధవారం ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు సోదాలు జరిపిన అధికారులు పలు డాక్యుమెంట్లు,ల్యాప్‌టాప్‌లు,హార్డ్ డిస్కులు స్వాధీనం చేసుకున్నట్టు తెలిసింది. వీటన్నింటినీ హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయానికి తరలించారు. వాటిని విశ్లేషించిన తర్వాత ఈడీ అధికారులు సంబంధిత గ్రానైట్ కంపెనీల యజమానులకు నోటీసులు జారీ చేసి విచారణకు పిలిచే అవకాశం ఉంది.హవాలా, మనీలాండరింగ్, నిబంధనలకు విరుద్ధంగా ఎగుమతులు చేసినట్లు ఈడీ అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. ఈ మేరకు పూర్తి ఆధారాలు సేకరించిన తర్వాత సదరు గ్రానైట్ కంపెనీల యజమానులకు బాధ్యులు చేసే అవకాశం ఉంది.

**టిఆర్ఎస్ ఎంపి రవిచంద్ర ఇంట్లో ఇడి సోదాలు** టిఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర నివాసంలో ఈడీ సోదాలు నిర్వహించింది. హైదరాబాద్ శ్రీనగర్ కాలనీలోని ఆయన ఇంట్లో గురువారం ఉదయం నుంచీ ఈడీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. గ్రానైట్ వ్యాపారాలతో ఎంపీ రవిచంద్రకు సంబంధం ఉన్న నేపథ్యంలో ఈ సోదాలు జరిగినట్లు తెలుస్తోంది. బుధవారం తెలంగాణ మంత్రి గంగుల కమలాకర్‌తో పాటు మరికొందరు గ్రానైట్ వ్యాపారుల ఇళ్లలో ఈడీ సోదాలు నిర్వహించిన సంగతి తెలిసిందే.

**ఇడి, ఐటి దాడులను తీవ్రంగా ఖండిస్తున్నా: ఎంపి రవిచంద్ర**

గ్రానైట్ కంపెనీల కార్యాలయాలపై ఈడీ,ఐటీ దాడులను రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్రంగా ఖండించారు. తన కుటుంబ సభ్యులు,దగ్గరి బంధువు గంగుల కుటుంబానికి సంబంధించిన గాయత్రి,శ్వేత గ్రానైట్ కంపెనీలపై ఈడీ,ఐటీలు దాడులకు దిగడం శోచనీయమన్నారు. వాస్తవంగా ఈ పరిశ్రమలతో కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని, తమకు ఎటువంటి రాయితీలు ఇవ్వలేదని, ఇది పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం పరిదిలోకి మాత్రమే వస్తుందని వివరించారు. కరోనా మహమ్మారి కారణంగా మార్కెట్ దారుణంగా దెబ్బతిని గ్రానైట్ పరిశ్రమ తీవ్ర కష్టాలలో ఉందన్నారు.



# గడపగడపకు మన ప్రభుత్వం ప్రజలకు వరం

### రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

**కోవూరు(నెల్లూరు), నవంబరు10 ప్రభాతవార్త :** .రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆశించిన మేర లేనప్పటికీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను అద్భుతంగా అమలు చేస్తున్నారని, గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రజలకు ఒక వరం లాంటిదని, దీనిని వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటున్నారని రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కొనియాడారు. పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కోవూరు మండలం వేగూరు గ్రామ పంచాయతీలో గురువారం గవగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి మేదస్సు నుంచి వెలువడిన ఈ పథకం ఎంతో అద్భుతమన్నారు. ఇంటింటికీ ఎమ్మెల్యేలు వెళ్లి ప్రజల బాగోగులను స్వయంగా పరిశీలించడమే కాకుండా అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని స్వయంగా తెలుసుకునేందుఏకు ఎంతగానో ఉపయోగపడు తున్నాయన్నారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ఈ పథకం ఎమ్మెల్యేలకు ఇబ్బందికరంగా ఉన్నా దీని దా ్వరా ప్రజలకు ప్రభుత్వం అందించే పథకాలు ఏ మేరకు అందుతున్నాయో స్వయంగా తెలుసుకునేందుకు వీలు కలు గు తుం దన్నారు. ఈ రాష్ట్రానికి ఇటువంటి ముఖ్యమంత్రి దొరకడం రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టమన్నారు. చిన్న గ్రామమైన ఈ వేగూరు పంచాయతీకి ఈ మూడు సంవత్సరాల కాలవ్యవధిలో 22 కోట్ల మేర ప్రభుత్వ పథకాలు అందడం అద్భుతమని కొనియాడారు. అదేవిధంగా ఈ పథకం ద్వారా ప్రజలు ఎదుర్కోంటున్న సమస్యలు తెలుసుకుని అప్పటికప్పుడే వాటిని పరిష్కరించే వీలు కూఆ కలిగిందన్నారు. ఇప్పటికే ఈ గ్రామంలోని స్మశాన అభివృద్ధికి 40 లక్షల మేర తన నిధుల నుంచి విడుదల చేయడం జరిగిందని ఈ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడంపట్ల ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేస్తున్నామన్నారు. కోవూరు మండలం వేగూరు గ్రామ పంచాయతీని దత్తత తీసుకోవడం జరిగిందని రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రజల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. తొలివిడతగా ఈ గ్రామ అభివృద్ధికి తన నిధులు నుంచి 25 లక్షల మేర విడుదల చేస్తున్నానని, వాటి ద్వారా డ్రైన్‌లు, సీసీ రోడ్లు నిర్మించుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని, కోవూరు ఎమ్మెల్యేగా ప్రసన్నకుమార్‌రెడ్డిని గతం కంటే అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ రాధాకృష్ణారెడ్డి, పడుగుపాడు సొసైటీ ఛైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ ప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి,

ఆత్మ ఛైర్మన్ శ్యామ్ సుందర్‌రెడ్డి, సీసీఎస్ క్యాటరింగ్ అధినేత చంద్రశేఖర్, వైసీపీ నేతలు మహేష్ యాదవ్, సుధీర్, విజయసేనారెడ్డి, అమర్, సొసైటీ డైరెక్టర్ జనార్ధన్, మండల కన్వీనర్ సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శి పి. సుధాకర్, వైసీపీ నేతలు శివకుమార్‌రెడ్డి,

చిరంజీవి, తహసీల్దార్ ఎం. పద్మజ, ఎంపీడీవో శ్రీహరి,ˉ, వివిధ శాఖల ఏఈలు వెంకటేశ్వర్లు, పరమేశ్వరలింగం జగదీష్, భాస్కర్‌రెడ్డి, , జలజీవన్ మిషన్ ఛైర్మన్ భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు విజయసేనారెడ్డి, శ్రీహరి గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు, వలంటీర్లుతదితరులు ఉన్నారు.

## గురుధామ్ ధర్మక్షేత్రంలో సూర్యచంద్ర గ్రహణ దోష పరిహారార్ధం విశేషంగా రుద్రహోమం

**జగ్గయ్యపేట, నవంబర్ 10, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం బలుసుపాడు శ్రీగురుధామ్ ధర్మక్షేత్రంలో గురువారం సూర్యచంద్ర గ్రహణ దోష పరిహారార్ధం విశేషంగా అన్నాభిషేకం, రుద్రహోమం, పూర్ణాహుతి, శాంతి కళ్యాణం, పుష్పాభిషేక కార్యక్రమాలను గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఇటీవల సంభవించిన సూర్యగ్రహణం, చంద్రగ్రహణ కాలంలోని దోషాలు నివృత్తికావాలని, సమాజానికి, దేశానికి క్షేమం కలుగాలని ఆకాంక్షిస్తూ శాస్త్రోక్తంగా ఈ వైదిక కార్యక్రమాలను నిర్వహించినట్లు శ్రీశివానందగురు ఎడ్యుకేషనల్, కల్చరల్ ట్రస్టు ప్రతినిధులు తెలిపారు. పపంచంలో ఎన్ని దేశాలు, ఎన్ని మతాలు, ఎన్ని ఆచార సంప్రదాయాలు ఉన్నా ఎన్నో ఆటుపోట్లను అద్దుకుని విలువలకు, సౌభ్రాతృత్వానికి కట్టుబడి ఉన్నది సనాతన ధర్మమేనని ప్రముఖ తాత్వికులు, ధర్మప్రచారకులు శ్రీగెంటేల వెంకటరమణ ప్రవచించారు. బలుసుపాడు శ్రీగురుధామ్‌లోని సద్గురు శ్రీశివానందుల సన్నిధానంలో నిర్వహించిన సూర్యచంద్ర గ్రహణ దోష పరిహారార్ధ కార్యక్రమాలను వెంకటరమణ-వసంతలక్ష్మి గురు దంపతులు నిర్వహించారు. ఈసందర్భంగా వెంకటరమణ భక్తులకు అనుగ్రహభాషణచేస్తూ ధర్మాన్ని నమ్ముకునివున్న వారిని సమస్యలు, దుఃఖం బాధించవన్నారు. సమస్యలపట్ల అవగాహన, దుఃఖ ఉపశమనాలను కలిగివుండటం ద్వారా కుటుంబాలు వేదనకు దూరం అవుతారన్నారు. వేల సంవత్సరాల చరిత్ర కూడా ఇదే సత్యాన్ని రుజువుచేస్తుందన్నారు. జీవన అవసరాలను తీర్చుకునే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందని, మనోశాంతిలేని సంపాదన, అధికారం నిరర్ధదాయకమని, అవి శాశ్వతంగా నిలిచివుండేవి కావని అన్నారు. దురాగతమైన ఆలోచనలే మనిషిని మనుష్యత్వం నుండి దూరంచేస్తాయన్నారు.



## తెలంగాణ డెయిరీ డెవలప్‌మెంట్ ఫెడరేషన్ ఛైర్మన్‌గా సోమ భరత్‌కుమార్

**హైదరాబాద్ (తార్నాక), నవంబరు 10, ప్రభాతవార్త:** తెలంగాణ డైరీ డెవలప్ మెంట్ ఫెడరేషన్ ఛైర్మన్‌గా సోమ భరత్‌కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. లాలాపేట్‌లోని విజయా డెయిరీలో నూతన ఛైర్మన్‌గా బాధ్య తలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు కెటిఆర్, తలసాని శ్రీని వాస్‌యాదవ్, హాజరై భరత్‌కుమార్‌ను శాలువాకప్పి, పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. ఈ సందర్భంగా భరత్‌కుమార్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో బాధ్యతలను అప్పగించిన సిఎం కెసిఆర్‌కు కృతజ్ఞ తలు తెలిపారు. రోజురోజుకు పెరుగుతున్న ప్రజల అవసరాలకు అనుగుణంగా పాల ఉత్పత్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు హరీష్‌రావు, జగదీశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, ఎమ్మెల్సీ పల్ల రాజే శ్వర్‌రెడ్డి, పశుసంవర్ధక శాఖ కార్యదర్శి అదర్‌సిన్హా, నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్‌రెడ్డి, టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మినేనికి ఎపియుడబ్ల్యుజె అభినందనలు

**విజయవాడ, నవంబరు 10, ప్రభాతవార్త :** సి రాఘవాచారి ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావును ఏపియుడబ్ల్యుజె ప్రతినిధుల బృందం గురువారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియచేశారు. ఈ సందర్భంగా కొమ్మినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ జర్నలిస్టులకు అవసరమైన శిక్షణా తరగతులను నిర్వహిస్తూ అందుకు తగిన విధంగా పుస్తకాలను ముద్రించి జర్నలిస్టులకు పంపిణీ చేస్తామన్నారు. అనంతరం ఏపియుడబ్ల్యుజె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్, విజయవాడ అర్బన్ అధ్యక్ష, కార్యదర్శులు చావా రవి, కొండా రాజేశ్వరరావు, ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు నిమ్మరాజు చలపతిరావు, ఆర్ వసంత్, ఐజెయు కౌన్సిల్ సభ్యులు ఎస్కె బాబు, ఏపియుడబ్ల్యుజె రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దారం వెంకటేశ్వరరావు, దాసరి నాగరాజు, ప్రెస్ అకాడమి కార్యదర్శి తిలక్ తదితరులు కొమ్మినేని శ్రీనివాసరావును శాలువతో సత్కరించారు.

## భారీ విస్ఫోటనం

>> లేకపోవడంతో సహాయ చర్యలకు అంతరాయం కలుగుతోంది. ప్రమాద సమాచారం తెలియగానే అగ్నిమాపక, పోలీసు, రెవెన్యూ సిబ్బంది హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు.

**ఘటనా స్థలాన్ని సందర్శించిన ఉప ముఖ్యమంత్రి కొట్టు**

కడియద్ద గ్రామంలో భారీ విస్ఫోటనం సంభవించిన ప్రదేశాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవాదాయ,ధర్మాదాయ శాఖా మంత్రి కొట్టు సత్యనారాయణ గురువారం రాత్రి సందర్శించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఉన్న ఆయన సమాచారం తెలియగానే హుటాహుటిన అక్కడకు చేరుకున్నారు. ఈ ఘటనను తీవ్రంగా పరిగణిస్తున్నామని, కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మృతుల కుటుంబాలను ఆదుకోవడంతో పాటు గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందిస్తామని చెప్పారు.

**మృతులకు రూ.10 లక్షలు ఎక్స్ గ్రేషియో**

కడియద్ద భారీ విస్ఫోటనంలో మృతి చెందిన వారి కుటుంబాలకు 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియో ను ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి ప్రకటించినట్లు ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ వెల్లడించారు. ఈ పేలుడుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

**హుటాహుటిన కలెక్టర్ రాక**

కడియద్ద లో భారీ విస్ఫోటనం సంభవించిన ప్రదేశాన్ని జిల్లా కలెక్టర్ వి.ప్రశాంతి హుటాహుటిన వచ్చి పరిశీలించారు. ప్రమాదం వివరాలను అడిగి తెలుసుకున్నారు. సహాయ చర్యలను పర్యవేక్షించి సమీక్షించారు.

**భారీ పేలుడు పదార్ధాల వలనే ఈ విస్ఫోటనం ?**

సహజంగా మతాబులు, చిచ్చుబడ్లు మాత్రమే తయారు చేస్తామని చెప్పే కడియద్ద లోని అన్నవరానికి చెందిన బాణసంచా తయారీ కేంద్రంలో సంభవించిన భారీ విస్ఫోటనంతో అంతా ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఇంత భారీ విస్ఫోటనం సంభవించడం, ఘటన స్థలంలో మృతుల అవయవాలు మాంసం ముద్దలుగా చెల్లా చెదురుగా పడి ఉండడం, పలువురికి తీవ్రంగా కాలిన గాయాలు కావడంతో ప్రభుత్వ యంత్రాంగం చాలా సీరియస్‌గా తీసుకుంది. స్థానిక శాసనసభ్యులు, ఉప ముఖ్యమంత్రి, దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి కొట్టు సత్యనారాయణ కూడా ఈ ఘటనను చాలా తీవ్రంగా పరిగణించారు. హుటాహుటిన గ్రామానికి చేరుకుని ఘటనా స్థలాన్ని పరిశీలించడంతో పాటు వెంటనే విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. జిల్లా కలెక్టర్ వి.ప్రశాంతి కూడా హుటాహుటిన రాత్రి 10.45 గంటలకు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మరోవైపు పలు శాఖలకు చెందిన ఉన్నతాధికారులు శుక్రవారం కడియద్ద గ్రామానికి వచ్చి భారీ విస్ఫోటనం సంభవించిన ప్రాంతాన్ని పరిశీలించనున్నట్లు సమాచారం. అత్యంత ప్రమాదకరమైన పేలుడు పదార్ధాలు ఇక్కడ ఉన్నట్లు భావిస్తున్నారు. శుక్రవారానికి మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. రాత్రి 11 గంటల సమయంలో ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ఏరియా ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న వారిని పరిశీలించి వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు.

### తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాకే

# రాష్ట్రంలో అడుగుపెట్టాలి

### కాంగ్రెస్ సీనియర్ నేత పొన్నం ప్రభాకర్

### ప్రధానమంత్రి నరేంద్రమోడీకి బహిరంగ లేఖ

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** పార్లమెంటు తలుపులు మూసి రాష్ట్ర ఏర్పాటు బిల్లు ఆమోదించుకున్నారని తెలంగాణ ప్రజలను అగౌరవపరిచే విధంగా ప్రధాని నరేంద్రమోడి చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పిన తరువాతే తెలంగాణలో అడుగుపెట్టాలని కాంగ్రెస్ సీనియర్ నేత పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్రమోడికి బహిరంగ లేఖ రాసారు. తెలంగాణలోకి వచ్చే ముందు తెలంగాణ ప్రజలకు, అమరవీరులకు క్షమాపణలు చెప్పాలన్నారు.

ఆరు దశాబ్దాల ఆకాంక్ష, ఎందరో ప్రాణాల్పించిన ఎన్నో సంవత్సరాల పోరాటం చేశారని, దీనినన కాంగ్రెస్ పార్టీ, ఆ నాటి ప్రతిపక్షనాయకురాలు బిజెపి నాయకురాలు సుష్మస్వరాజ్ లోకసభలో మద్దతు ఇచ్చిన తరువాత పార్లమెంటులో బిల్ పాస్ అయిందన్నారు. తెలంగాణ బిల్లును కించపరిచే విధంగా పార్లమెంటులో తలుపులు మూసి దొంగతనంగా తెలంగాణ బిల్లుఉ ప్రవేశపెట్టారన్నారు. తెలంగాణ బిల్లులపై అవమానపరిచారని దానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తెలంగాణ విభజన హామీలు ఆనాడు ప్రభుత్వం ఇచ్చిన హామీలు కాదని, రాజకీయ పార్టీలుగా ఇచ్చిన హామీలుకాదని, ఆ విభజన హామీలను తప్పకుండా అమలుపరిచే విధంగా ప్రక్రియ ప్రారంభించాలన్నారు.

## చందానగర్‌లో మానేపల్లి జ్యుయెలర్స్ ప్రారంభం

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** తెలంగాణలో ఎక్కువ మంది అభిమానించే అభరణాల బ్రాండ్ మానేపల్లి జ్యువెలర్స్ తమ ఐదవ ప్రత్యేక ఆభరణాల స్టోర్‌ను హైదరాబాద్‌లో ప్రారంభించింది. దీంతో పాటుగా తమ ప్రత్యేక వివాహ, వధువుల ఆభరణాలను సైతం విడుదల చేసింది. మానేపల్లి జ్యువెలర్స్ సిఎండి మానేపల్లి రామారావు సతీ సమేతంగా హైదరాబాద్ చందానగర్‌లో గురువారం అతి పెద్ద వివాహ ఆభరణాల షోరూమ్‌ను ప్రారంభించారు. నటి, మానేపల్లి జ్యువెలర్స్ బ్రాండ్ అంబాసిడర్ మెహ్రీన్ కౌర్ ఈ స్టోర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. స్టోర్ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక ఆభరణాల కలెక్షన్‌తో పాటు వివాహాభరణాలను మోడల్స్‌తో కలిసి మెహ్రీన్ కౌర్ ప్రత్యేకంగా ప్రదర్శించారు.

# ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు చేయూత



హాట్సన్ ఆగ్రోయూనిట్‌ను ప్రారంభిస్తున్న పశుసంవర్ధక శాఖ మంత్రి శ్రీనివాస్‌యాదవ్

● మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

**జహీరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** ఫుడ్ ప్రాసెసింగ్, పాడిపరిశ్రమ ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీల ఏర్పాటుకు ప్రభుత్వం చేయూత అందిస్తోందని పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. గురువారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలంలోని గోవింద్‌పూర్‌లో ఏర్పాటుచేసిన హాట్‌సన్ ఆగ్రో ప్రొడక్ట్ కర్మాగారాన్ని రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్‌రంజన్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ టిఆర్‌ఎస్ ప్రభుత్వం నీటిపారుదల రంగానికి, విద్యుత్ ఉత్పత్తికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని గుర్తుచేశారు. ఫుడ్ ప్రాసెసింగ్‌తో రైతులు, కూలీలు లబ్ధి పొందుతారన్నారు. పరిశ్రమల ఏర్పాటుతో నిరుద్యోగ సమస్యల సమిసిపోతుందన్నారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు 2015లో బెస్ట్ ఇండస్ట్రీస్ పాలసీని అమలు చేస్తున్నట్లు ఐటి పరిశ్రమల ముఖ్య కార్యదర్శి జయేష్‌రంజన్ పేర్కొన్నారు. హాట్‌సన్ కంపెనీలో 4 వందల కోట్లతో కర్మాగారాన్ని ఏర్పాటు చేసినట్లు, కర్మాగారం ద్వారా 5 వందల మందికి ఉపాధి కలుగుతుందన్నారు. కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపి బిబి పాటిల్, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, జిల్లా ఎస్‌పి యం రమణకుమార్, కర్మాగార ప్రతినిధులు పాల్గొన్నారు.

**ఎంపి, ఎమ్మెల్యేలు మాట్లాడేందుకు నో చాన్స్**

హాట్ సన్ ఆగ్రో ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీ ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపి బిబి పాటిల్, ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావుకు మాట్లాడేందుకు కర్మాగారం అధికారులు అవకాశం కల్పించలేదు. మాట్లాడేందుకు అవకాశం దక్కకపోవడంతో ఎంపి, ఎమ్మెల్యేలు అసంతృప్తికి గురైనట్లు తెలుస్తోంది. ప్రారంభోత్స వ కార్యక్రమానికి ఆహ్వానించి సభలో మాట్లాడేందుకు అవకాశం కల్పించకపోవడం పట్ల పార్టీ నాయకులు సైతం కర్మాగారం యాజమాన్యంపై అసహనానికి గురయ్యారు.

## పాముకాటుతో ఇస్రో సైంటిస్ట్ మృతి

**టేక్మాల్, నవంబరు 10, ప్రభాతవార్త:** ఇస్రో సైంటిస్ట్ పాముకాటుతో మృతి చెందిన సంఘటన టేక్మాల్ లో చోటుచేసుకుంది. టేక్మాల్ గ్రామానికి చెందిన ఇస్రో జూనియర్ శాస్త్రవేత్త బోయిని కిష్టయ్య (42) బెంగళూర్‌లో ఆయన ఉండే క్వార్టర్స్ లో ఉంటు న్నారు. కిష్టయ్య బుధవారం సాయంత్రం వాకింగ్ చేస్తుం డగా పాముకాటుకు గురికాగా ఆయనను ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారన్నారు. ఆయన మృతదేహాన్ని టేక్మాల్‌కు శుక్రవారం తీసుకువస్తున్నట్లు కుటుంబికులు తెలిపారు.

## రైతు సంక్షేమమే బిజెపి లక్ష్యం

కెసిఆర్ కేంద్రమంత్రిగా ఉన్నప్పడే ఆర్‌ఎఫ్‌సిఎల్ మూతపడింది: ఎన్వీ సుభాష్

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** ప్రధాని మోడీ తెలంగాణ పర్యటనను అడ్డుకుంటున్న టిఆర్‌ఎస్, దాని కొత్త మిత్రులైన సిపిఐ, సిపిఎంలపై బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్ మండిపడ్డారు. అవినీతి తప్ప, అభివృద్ధి అంటే ఏంటో కూడా తెలీని మీరా మా ప్రధానిని అడ్డుకునేదని ఆయన ప్రశ్నించారు. గత ప్రభుత్వాల నిర్వాహకం వల్ల మూతపడిన రామగుడం ఎరువుల కర్మాగారాన్ని (ఆర్‌ఎఫ్‌సిఎల్) పునరుద్ధరించి, జాతికి అంకితమిచ్చేందుకు ఈనెల 12న ప్రధాని రామగుండం వస్తున్నారని సుభాష్ తెలిపారు. తెలంగాణ సిఎం కెసిఆర్, తన దోస్తులైన సిపిఐ, సిపిఎంలతో కలిసి సమస్యలను సృష్టిస్తున్నారని అన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా, మోడి పర్యటనను అడ్డుకోలేరని మండిపడ్డారు. దేశంలో అన్ని రాష్ట్రాలను సమదృష్టితో చూస్తూ అభివృద్ధి చేస్తున్న ప్రధాని మోడిని అడ్డుకోవడం దొంగల ముఠా తరం కాదన్నారు. అసలు ఎరువల ఫ్యాక్టరీని ఎందుకు పునరద్ధురించడాన్ని కెసిఆర్ ఎందుకు వ్యతిరేకిస్తున్నారన్నారు. ఈ కర్మాగారం వల్ల తెలంగాణ రైతులకే కాకుండా యావత్ దేశ రైతాంగానికి ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. ప్రధాని మోడి చొరవతో రూ.6120 కోటన వ్యయంతో పునరుద్ధరణ చేశారన్నారు.

## రాష్ట్రంలో మరో నూతన పార్టీ ‘తెలంగాణ రక్షణ సమితి’ ఆవిర్భావం

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రఏర్పాటు సాధనే ధ్యేయంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్ర సమితి ప్రస్తుతం బిఆర్‌ఎస్‌గా రూపాంతరం చెందడంతో రాష్ట్రంలో మరో నూతన పార్టీ ఆవిర్భవించింది. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆ పార్టీ ఆవిర్భావ సభను ఏర్పాటు చేశారు. వ్యవస్థాపక అధ్యక్షుడు నరాల సత్యనారాయణ పార్టీ అవశ్యకత గల కారణాలను వెల్లడించారు. వందలాదిమంది యువకుల ప్రాణత్యాగాలు, యేళ్లకొద్దిసాగిన తెలంగాణ ఉద్యమ ఫలితంగా ఏర్పడ్డ తెలంగాణలో ప్రస్తుతం పాలన అస్తవ్యస్తంగా ఉందని సత్యనారాయణ విమర్శించారు. ఉద్యమ ఆకాంక్షలల్లో ఒకటి కూడా నెరవేరలేదన్నారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయడమే లక్ష్యంగా తెలంగాణ రక్షణ సమితిని స్థాపించినట్లు పేర్కొన్నారు.

## ఉద్యోగాల్లో ఎస్టీలకు రోస్టర్‌లో పాయింట్లు

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** ఉద్యోగ నియామకాల్లో ఎస్టీలకు రోస్టర్ పాయింట్లను ఖరారు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. రిజర్వేషన్లను 6 నుండి 10 శాతానికి పెంచిన నేపథ్యంలో అందుకు అనుగుణంగా కొత్తగా 4 రోస్టర్ పాయింట్లను ఓపెన్ కేటగిరి నుండి గిరిజనులకు కేటాయింపు జరిపింది. తెలంగాణ సబార్డినేట్ సర్వీస్ రూల్ 22కు సంవరణ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇకపై నియమకాల్లో ప్రతీ పదో ఉద్యోగం ఎస్టీలకు దక్కనుంది. ప్రతీ వందలో ఎస్టీలకు 8, 15, 25, 33, 42, 58, 67, 75, 83, 92 చొప్పున రోస్టర్ పాయింట్లు కేటాయించారు. విద్య, ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్ వర్తిస్తుందని పేర్కొంది.

## బిసి జనగణన జరగాలి.. రిజర్వేషన్లు పెంచాలి

కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** దేశంలో బిసి జనగణన జరపాలంటూ గతంలో మూడు సార్లు ప్రధానమంత్రి నరేంద్రమోడిని కలిసి కోరినట్లు కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. గురువారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. అయినా ఇప్పటి వరకు దీనిపై ప్రధాని మోడి నిర్ణయం తీసుకోలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల దేశంలో బిసిలకు అన్యాయం జరుగుతుందని, బిసి జనగణన జరగాలి, రిజర్వేషన్లు పెంచాలన్నారు. క్రిమిలేయర్ వల్ల బిసిలు నష్టపోతున్నారన్నారు. మోడి బిసి అయిఉండి ఆ వర్గాలకు ఏమీ చేయలేదన్నారు. కేవలం మంత్రి వర్గంలో బిసిలకు అవకాశం కల్పిస్తే న్యాయం జరగదన్నారు. బిసి జనగణన జరపకపోతే మోడిపై తిరుగుబాటు తప్పదన్నారు. ఇదే డిమాండ్‌తో మోడీని కలిసేందుకు కార్యాచరణ రూపొందిస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తిరిగి ప్రజల్లో చైతన్యం చేస్తామన్నారు. గవర్నర్ తన ఫోన్ ట్యాప్ చేస్తున్నారని చెప్పడం చూస్తుంటే, సామాన్యుల పరిస్థితి ఏమిటన్నారు. గవర్నర్ ఈ అంశాన్ని కేంద్ర హోంమంత్రికి ఫిర్యాదు చేయాలన్నారు. కేవలం మీడియాకు చెబితే లాభం ఏమిన్నారు. గవర్నర్ చెబుతున్న సమస్యలపై కేంద్రం స్పందించాలన్నారు. మునుగోడు ఉప ఎన్నికపై పిసిసి అధ్యక్షులు మాట్లాడిన తరువాత నేను మాట్లాడనని అన్నారు.

# మూడు నెలలుగా స్తంభించిన పాలన

సిఎంఒలో పేరుకుపోయిన దస్త్రాలు : బిజెపి నేత ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గత మూడు నెలలుగా పాలన స్తంబించిందని బిజెపి సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్ విమర్శించారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. సిఎం కెసిఆర్ కార్యాలయంలో వేలాదిగా దస్త్రాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. పోలీసు వ్యవస్థ పూర్తిగా రాజకీయమయం చేశారన్నారు. టిఆర్‌ఎస్‌కు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలకు, ఎంపిల ఫోన్‌లు ట్యాప్ చేస్తున్న విషయాన్ని వారు ప్రైవేటుగా కలిసినప్పుడు చెబుతున్నారన్నారు. చివరకు గవర్నర్ కూడా తన ఫోన్ ట్యాప్ చేస్తున్నారేమో అనే అనుమానం వ్యక్తం చేశారన్నారు. ఇవన్నీ సిఎం కనుసన్నలలో జరుగుతున్నాయన్నారు. ఫోన్ ట్యాపింగ్‌పై ఉన్నత స్థాయి విచారణ జరపాలన్నారు. ధరణి పేరుతో భూములను టిఆర్‌ఎస్ నేతలు మాయం చేస్తున్నారన్నారు. నయీం, డ్రగ్స్, ఈఎస్‌ఐ, మియాపూర్ భూములకేసుల్లో ఏర్పాటు చేసిన సిట్ దర్యాప్తులు ఏమయ్యాయన్నారు. అక్రమాలకు పాల్పడుతున్న వారిని కబంధ హస్తాలలో పెట్టుకునేందుకు సిట్ ఏర్పాటు చేస్తున్నారన్నారు. అభివృద్ధి కార్యక్రమాలో పాల్గొనేందుకు వస్తున్న ప్రధానిని అడ్డుకుంటారా అంటూ ప్రశ్నించారు. ప్రధానిని అడ్డుకోవడం అంటే అభివృద్ధిని అడ్డుకోవడమే అన్నారు. నిజాం షుగర్స్, అజాం జాహీ మిల్లును ఎందుకు తెరిపించలేదో కెసిఆర్ సమాధానం చెప్పాలన్నారు.

# విదేశీ ఉద్యోగాల కోసం ప్రాజెక్టు మానిటరింగ్ యూనిట్

● ఉపాధి కల్పనపై అధికారులతో సిఎస్ సమీక్షా సమావేశం



**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** విదేశాలలో ఉద్యోగాలు, ఉపాధి కల్పించడానికి ప్రత్యేకంగా ప్రాజెక్టు మానిటరింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు విదేశీ ఉద్యోగాల కల్పనపై వివిధ శాఖలు చేపిట్టిన చర్యలపై సిఎస్ బిఆర్‌కె భవన్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. విదేశాలకు వెళ్లేందుకు ఆసక్తి ఉన్న, సమర్థులైన అభ్యర్థులందరిని గుర్తించే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. టామ్‌కామ్ అభివృద్ధి చేసిన ప్రత్యేకయాప్‌లో నర్సింగ్ అభ్యర్థులను గుర్తించి, నమోదు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. విదేశాలకు వెళ్లడానికి ఆసక్తి చూపి నమోదు చేసుకున్న నర్సింగ్ ప్రాక్టిషనర్లు అభ్యర్థులందరికి ఎస్‌ఎంఎస్ ద్వారా సందేశంతో పాటు, కాల్‌సెంటర్ ద్వారా కూడా తెలియజేయాలన్నారు. నమోదిత అభ్యర్థులందరిని ప్రిలిమినరీ స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించాలని అన్నారు. విదేశాలలో ఉద్యోగం చేయడానికి ఆసక్తి ఉన్న అభ్యర్థులను పరిగణలోకి తీసుకోవాలన్నారు. ఆటో మెకానిక్‌లు, నిర్మాణ కార్మికులు, డ్రైవర్లు, ఇతర సారూప్య నిపుణుల కోసం ఇలాంటి ప్రక్రియను చేపట్టాలన్నారు. టామ్‌కామ్‌లో ప్రాజెక్టు మానిటరింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేసినట్లు అధికారులను ప్రధాన కార్యదర్శికి తెలియజేశారు. ఉద్యోగ అవకాశాలపై దృష్టి సారించేందుకు 20 దేశాల ప్రాధాన్య దేశాలుగా గుర్తించినట్లు తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులునమోదు చేసుకోవడానికి మొబైల్‌యాప్‌ను రూపొందించినట్లు వివరించారు. ఈ సమావేశంలో కార్మిక, ఉపాధి శిక్షణ శాఖ ప్రత్యేక కార్యదర్శి రాణికుముదిని, పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ నవీన్‌మిట్టల్, కార్మిక శాఖ కమిషనర్ అహ్మద్ నదీమ్, పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, సిఎం ఓఎస్‌డి గంగధర్‌లు పాల్గొన్నారు.

## తెలంగాణలో పార్టీకి పూర్వవైభవం తెచ్చేందుకు కృషి చేయాలి

తెలుగు జాతి ఉన్నంత వరకు టిడిపి ఉంటుంది: చంద్రబాబు

టిడిపి తెలంగాణ అధ్యక్షుడుగా జ్ఞానేశ్వర్ బాధ్యతల స్వీకరణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 10:** తెలుగు జాతి అభివృద్ధి కోసం ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వచ్చారని, తెలంగాణ గడ్డపై తెలుగుదేశం పార్టీ పుట్టిందని టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు పేర్కొన్నారు. టిడిపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా



కాసాని జ్ఞానేశ్వర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. తెలుగు జాతి ఉన్నంత వరకు తెలుగుదేశం పార్టీ ఉంటుందని స్పష్టం చేశారు. అతి తక్కువ సమయంలో అధికారంలోకి వచ్చిన పార్టీ టిడిపి అని గుర్తు చేశారు. అర్థిక అసమానతలు పోయే వరకు టిడిపి పనిచేస్తూనే ఉంటుందన్నారు. పాలనను పేదవాడి ఇంటిముందుకు తెచ్చి, రాజకీయాలకు కొత్త అర్థం ఇచ్చిన నాయకులు ఎన్టీఆర్ అని కొనియాడారు. స్థానిక సంస్థల్లో 33శాతం రిజర్వేషన్లు కల్పించామన్నారు. తెలంగాణలో ఇరిగేషన్ అభివృద్ధికి, హైదరాబాద్‌లో ఐటీ అభివృద్ధికి నాంది పలికింది టిడిపియే అని వివరించారు. రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ... ‘చంద్రబాబు ఆదేశానుసారం టిడిపిలో చేరానని, ఆయన ఆశీస్సులతో అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశాన’నని పేర్కొన్నారు. సూర్యచంద్రులు ఉన్నంత వరకు తెలుగుదేశం పార్టీ ఉంటుందని, రెండు రాష్ట్రాల నుంచి కార్యకర్తలు తరలి వచ్చారని తెలిపారు. పార్టీకి పూర్వవైభవం రావడానికి గ్రామ గ్రామాన తిరిగి కృషి చేద్దామన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో టిడిపి విజయం సాధించబోతుందని ఆకాంక్ష వ్యక్తం చేశారు. మన నాయకుడు చంద్రబాబు చేసిన అభివృద్ధి పనులు చెబుతూ ముందుకు సాగుదామని, బడుగు,బలహీన వర్గాల ప్రజలు టిడిపికి అండగా ఉన్నారని పేర్కొన్నారు.



## జిఎస్ వరదాచారి, కె.ఎల్‌రెడ్డి నేటితరం పాత్రికేయులకు ఆదర్శం

శ్రద్ధాంజలి సభలో వక్తలు

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** సమాజంలోని సమస్యలను వెలికితీసి,వాటి పరిష్కారానికి కృషి చేసిన జిఎస్ వరదాచార్యులు, కెఎల్‌రెడ్డిలు నేటి పాత్రికేయులకు ఆదర్శమని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్, వయోధిక పాత్రికేయ సంఘం, హైదరాబాద్ ప్రెస్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో కె.ఎల్‌రెడ్డి, వరదాచారి శ్రద్ధాంజలి సభ నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథులుగా హర్యానా గరవ్నర్ దత్తాత్రేయ, రాజ్య సభ సభ్యుడు కేశవరావు, ఐజేయూ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాయుడు, రవికాంత్‌రెడ్డి తదితరులు హాజరై వారి చిత్రపటానికి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లడుతూ మాట్లాడుతూ ఇద్దరు పాత్రికేయులు నీతినిజాయితీకి మారుపేరుగా జీవించారన్నారు. ఎదుటి వారి భావజాలం అర్థం చేసుకునేవారు తప్పా విమర్శించేవారు కాదన్నారు. పాత్రికేయ రంగం తొలినాళ్లులో ఇదనదరూ జర్నలిజంలోకి అడ్డుపెట్టి ..ఎన్నో కొత్త ప్రయోగాలు చేస్తూ ఆరంగానికి వన్నె తెచ్చా రన్నారు. నేడు పాత్రికేయరంగంలోకి వస్తున్నవారు కె.ఎల్‌రెడ్డి, వరదాచారిని ఆదర్శంగా తీసుకుని సమాజశ్రేయస్సు కోసం పనిచేయాలని సూచించారు.

## ఎమ్మెల్యేల కొనుగోళ్లలో సంబంధం లేకుంటే

# కోర్టుకెందుకు వెళ్లారు?

సిట్‌ను వ్యతిరేకించడమంటే దొంగలన్నట్టు కాదా? బీజేపీ నేతలకు తమ్మినేని ప్రశ్న

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** ఎమ్మెల్యేల కొనుగోళ్లలో సంబంధం లేకుంటే కోర్టుకెందుకు వెళ్లారని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం బీజేపీ నాయకులను ప్రశ్నించారు. ఈ మొత్తం వ్యవహారంపై ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్)ను ప్రభుత్వం ఏర్పాటు చేస్తే ఎందుకు వ్యతిరేకిస్తున్నారని బీజేపీ నేతలను ప్రశ్నించారు. ఎమ్మెల్యేల కొనుగోళ్లలో సంబంధం లేకుంటే సిట్‌ను ఏర్పాటు చేసిన 24 గంటల్లోనే హైకోర్టును ఎందుకు ఆశ్రయించారని విమర్శించారు. ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో సింహయాజీ, రామచంద్ర భారతి, నందకుమార్‌ను పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందేనని వారిని పోలీసు కస్టడీకి ఇచ్చేందుకు నాంపల్లిలోని ఏసీబీ కోర్టు అనుమతిచ్చిందని గుర్తు చేశారు. నిందితుల తరఫున న్యాయవాది సమక్షంలోనే సిట్ విచారణ చేపట్టనుందన్నారు. అయితే ఈ విచారణను సవాలు చేస్తూ బీజేపీ నేత ప్రేమేందర్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారని తమ్మినేని గుర్తు చేశారు. సిట్‌ను వద్దంటున్నారంటే బీజేపీ నేతలు దొంగలన్నట్టే కదా? అని ప్రశ్నించాఉ. గుమ్మడికాయ దొంగలు ఎవరంటే భుజాలు తడుముకున్నట్టుగా ఉందన్నారు. ఎమ్మెల్యేల కొనుగోళ్లకు సంబంధించి బీజేపీకి ఎలాంటి సబంధం లేదంటూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ యాదాద్రి వద్ద తడిబట్టలతో ప్రమాణం చేశారని గుర్తు చేశారు. సిట్‌ను ఎందుకు వద్దనుకుంటున్నారో చెప్పాలని తమ్మినేని డిమాండ్ చేశారు. ఎఫ్‌ఎస్‌ఎల్ సర్టిఫైడ్ వీడియో ఫుటేజ్ ఉందనీ, దాన్ని అన్ని సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం పంపించిందని గుర్తు చేశారు. బీజేపీ వారి బాగోతం బయట పడుతుందనే సిట్‌ను వ్యతిరేకిస్తూ హైకోర్టును ఆశ్రయించారని తమ్మినేని వీరభద్రం విమర్శించారు. ఇంకోవైపు ఈ వ్యవహారాన్ని సీబీఐతో విచారణ చేయించాలంటున్నారని తమ్మినేని గుర్తు చేశారు. ఇది బీజేపీ నేతల ద్వంద్వ వైఖరికి నిదర్శనమన్నారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం బీజేపీని కావాలనే ఇరికిస్తుందని దానిపై ఇంతకుముందు సుప్రీంకోర్టులోనూ పిటిషన్ వేశారని తమ్మినేని ప్రకటనలో గుర్తు చేశారు. దొంగలెవరో తేల్చేందుకే రాష్ట్ర ప్రభుత్వం సిట్ ద్వారా విచారణ చేపడుతుందని పేర్కొన్నారు. కుట్రలు, కుతంత్రాలతో రాష్ట్రాన్ని వశం చేసుకోవాలని బీజేపీ భావిస్తుందని తమ్మినేని విమర్శించారు. రాజకీయ ప్రత్యర్థులను ఈడీ, సీబీఐ, ఐటీ దాడులతో బెదిరిస్తుందని తెలిపారు.

## ప్రధాని పర్యటనకు నల్ల జెండాలతో నిరసనలు

తెలంగాణ గవర్నర్‌ను రీకాల్ చేయాలి: సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పర్యటనను నల్లజెండాలతో నిరసన తెలియజేస్తామని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ తెలిపారు. అలాగే ఈ నెల 11న విశాఖ ప్రజలు, 12న రామగుండం ప్రజలు బంద్‌ను పాటించి విభజన హామీలను అమలు చేయని ప్రదాని మోడీకి నిరసన తెలియజేయాలని పిలుపునిచ్చారు. దేశంలో గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని.. తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌ను రీకాల్ చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్యపద్మ, ఈటీ నరసింహాతో కలిసి నారాయణ గురువారం హైదరాబాద్‌లోని ముగ్ధూమ్ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రేపు(శుక్రవారం) విశాఖపట్నం వచ్చి ఏమీ హామీ ఇస్తారని ప్రశ్నించారు. ఆంధ్రుల హక్కుల విశాఖ ఉక్కు అని ఉద్యమించి సాధించిన విశాఖ ఉక్కు పరిశ్రమను అంబానికి అమ్మకుండా నిలుపుదల చేస్తామని ప్రకటిస్తారా? అని ప్రశ్నించారు. ఇప్పటికే సగం కొండను తవ్విన రిషికొండను పరిశీలించి దానిపై మాట్లాడతారా? అని ప్రశ్నించారు. అలాగే ఈ నెల 12న తెలంగాణ రాష్ట్రంలో రామగుండంలో పర్యటించనున్న మోడీ ఏమీ చెస్తారని ప్రశ్నించారు. విభజన చట్టంలోని హామీలను అమలు చేయకుండా ఇప్పుడు తెలుగు రాష్ట్రాలకు వచ్చి ఏమీ చెబుతారని మండిపడ్డారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రధాని మోడీ పర్యటన సందర్భంగా నల్లజెండాలతో నిరసన తెలియజేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. కలిసివచ్చే పార్టీలతోపాటు ఇతర సంఘాలతో కలిసి నిరసనలు తెలియజేయనున్నట్లు తెలిపారు. మోడీ పర్యటన సందర్భంగా విశాఖ, రామగుండం ప్రజలు బంద్‌ను పాటించి తమ నిరసనను తెలిపాలన్నారు. పశ్చిమబెంగాల్, కేరళ, తమిళనాడు ఇప్పుడు తెలంగాణలోనూ ఇబ్బందులకు గురి చేస్తోందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌ను రీకాల్ చేయాలని రాష్ట్రపతిని కోరారు. మొత్తంగా ఈ వ్యవస్థలనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

**దక్షిణాది రాష్ట్రాలపై బిజెపి దండయాత్ర: కూనంనేని సాంబశివరావు**

దేశంలోని దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దండయాత్ర చేస్తోందని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మండిపడ్డారు. ఇందుకోసం ఈడీ, సీబీఐ వంటి సంస్థలతో దాడులు చేయిస్తోందన్నారు. గవర్నర్ వ్యవస్థనుక కూడా కేంద్రం ఉపయోగించుకుంటోందని విమర్శించారు. దేశాన్ని క్రిమినల్స్ పాలిస్తున్నారని.. ఆ క్రిమినల్స్ మైండ్ ప్రతిపక్షాలకు చెందిన ప్రభుత్వాలు, ప్రత్యర్థులపై దాడులకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

# నాగారంలో గొర్రెలమందపై అడవి జంతువుల దాడి

● ఐదు జీవాలు మృతి.. మరో 22 గొర్రెలకు తీవ్రగాయాలు

● ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుల వినతి

**దేవరకద్ర, నవంబరు 10, ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం నాగారంలో బుధవారం రాత్రి ఓ గొర్రెలమందపై అడవి జంతువులు మూకుమ్మడి దాడిచేశాయి. ఈ సంఘటనలో 5 గొర్రెలు అక్కడికక్కడే మృత్యువాత పడ్డాయి. మరో 22 గొర్రెలు తీవ్రంగా గాయపడ్డాయి. ఇందులో 12 గొర్రెల పరిస్థితి విషమంగా ఉంది. మరో 15 గొర్రెలు గల్లంతయ్యాయి. బాధితుల కథనం ప్రకారం.. నాగారం గ్రామానికి చెందిన గొర్రెలకాపరి బెల్లం సాయిలు బుధవారం రాత్రి ఎప్పటిలాగానే తన 150 గొర్రెలతో కూడిన మందను వాటి చుట్టూ వలవేసి గ్రామసమీపంలోని దేవరగట్టు వద్ద ఆపాడు. అయితే రాత్రి 11 గంటల సమయంలో 4 అడవి జంతువులు బెల్లం సాయిలు గొర్రెల మందపై మూకుమ్మడి చేశాయి. శబ్దానికి బెల్లం సాయిలు లేచి చూసేటప్పటికి మందపై అడవిజంతువులు దాడులు చేస్తున్నాయి. దీంతో బెల్లం సాయిలు భయపడి గ్రామంవైపు పరుగెత్తుకువచ్చి సాటి కాపరులు, కుటుంబసభ్యులకు ఫోన్‌చేసి సమాచారమందించాడు. వారంతా వచ్చేసరికి జరిగే నష్టం జరిగిపోయింది. ఈ ఘటనలో దాదాపు రూ.5లక్షల వరకు నష్టం జరిగిందని బాధితులు తెలిపారు. అడవి జంతువుల దాడిలో బెల్లం సాయిలుకు చెందిన 5 గొర్రెలు మృతి మందలోనే చనిపోగా మరో 22 తీవ్రంగా గాయపడ్డాయి. వాటిలో 12 గొర్రెల పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటనలో మరో 15 గొర్రెలు పారిపోయాయి. విషయం తెలుసుకొన్న మండల పశువైద్యాధికారి జీషాన్‌అలి సిబ్బందితోవచ్చి గాయపడ్డ గొర్రెలకు చికిత్సలు చేశారు. అలాగే ఫారెస్ట్‌సెక్షన్ అధికారి నిరంజన్, బీట్ అధికారి విజయరాజు, నాగరాణి సంఘటన స్థలాన్ని సందర్శించారు. పరిసరాలను పరిశీలించారు. బాధితులను వారు అన్ని విషయాలు అడిగి తెలుసుకొన్నారు. అడవి జంతువుల దాడుల్లో గొర్రెలు మృతి చెందిన వాటి కాపరులను టీఆర్‌ఎస్ మండలపార్టీ మాజీ అధ్యక్షుడు కెంగూరి శ్రీకాంత్‌యాదవ్, శాంతన్న, గోవర్ధన్‌యాదవ్ తదితర గ్రామ నాయకులు వచ్చి గొర్రెల కాపరులను పరామర్శించారు.

**ప్రభుత్వం ఆదుకోవాలి: బాధితుడు బెల్లం సాయిలు**

అడవిజంతువుల దాడిలో మృతిచెందిన, గాయపడిన గొర్రెలకు ప్రభుత్వం నష్టపరిహారం అందజేసి ఆదుకోవాలి.



గొర్లపై అడవిజంతువులు దాడులు చేయడం కళ్లార చూడటంతో చాలా భయమేసింది. దాడులు చేసిన అడవి జంతువులు చిరుతపులులలాగే ఉన్నాయని గొర్రెల కాపరి బెల్లం సాయిలు అన్నారు. దేవరకద్ర మండలం నాగారంలో అడవిజంతువుల దాడిలో మృతి చెందిన, గాయపడ్డ గొర్లకు సంబంధించి వాటి కాపరులను ప్రభుత్వపరంగా ఆదుకొంటానని దేవరకద్ర ఎంపిపి కెంగూరి రమాశ్రీకాంత్‌యాదవ్ అన్నారు.

## మోడీ రాకకు నిరసనగా 12న రామగుండంలో విద్యాసంస్థల బంద్

పిలుపునిచ్చిన ఎఐఎస్‌ఎఫ్

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** విభజన హామీలను అమలు చేయని భారతప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణలో అడుగుపెట్టే అర్హత లేదని అఖిల భారత విద్యార్థిఫెడరేషన్(ఏఐఎస్ఎఫ్) తెలంగాణ రాష్ట్ర కమిటీ విమర్శించింది. తెలంగాణ రాష్ట్ర విద్యారంగం పట్ల వివక్ష చూపిస్తున్న మోడీ ఈ నెల 12న రామగుండం పర్యటనను అడ్డుకుంటామని సంఘం రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ రెడ్డి, కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి రావల్సి న కేంద్ర విద్యాసంస్థలు రాకుండా మోకా లడ్డుతూ.. తెలంగాణకు మంజూరైన విద్యా సంస్థలను వేరే రాష్ట్రాలకు తరలిస్తూ తెలంగాణ విద్యార్థులకు, రాష్ట్ర విద్యారంగానికి తీవ్రమైన అన్యాయం చేస్తున్న ప్రధాని మోడీకి తెలంగాణ వచ్చే హక్కు లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం పట్ల మోడీ ప్రభుత్వం వివక్ష చూపిస్తోందని.. ఇందుకు వ్యతిరేకంగా ఈ నెల 12న రామగుండంలో జరిగే పర్యటనను నిరసిస్తూ రామగుండంలో విద్యా సంస్థల బంద్‌కు పిలుపునిచ్చినట్టు వారు తెలిపారు.

# జాన్ అబ్రహం మాత్రమే మా ఛాయిస్



షారూక్‌ఖాన్ టైటిల్ పాత్రలోనటిస్తున్న భారీయాక్షన్ థ్రిల్లర్ పఠాన్.. రీసెంట్‌గా ఈ సినిమా టీజర్‌ను యూనిట్ విడుదల చేసింది.. టీజర్‌లో గమనిస్తే పఠాన్‌చిత్రంలో జాన అబ్రహం షారూక్‌ఖాన్ బద్ధ శత్రువు పాత్రలో నటించారు.. తన లుక్ కూడ కూల్‌గా కన్పిస్తుంది.. అయితే అతను తన శత్రువు పూర్తి నాశనం చేయాలనుకునే సైనికుడు.. ఎలాన్‌తో కలిసి జాన్ మాత్రమే అలాంటి పాత్రలో నటించగలని భావించారు. నిజంగానే ఆయనతన నటనతో మమ్మల్ని థ్రిల్ చేశారని డైరెక్టర్ సిద్ధార్ధ్ ఆనంద్ అన్నారు. పఠాన్ చిత్రం లార్జర్ దేన్ లైఫ్ మూవీ అన్నారు. అలాంటి సినిమాలో ధీటైన విలన్ ఉండాలని మేం భావించామని, స్క్రీన్‌పై అతని ప్రజెన్స్ ఓ కరెంట్ లాగా ఉండాలని , క్రూరత్వంతో కూడినట్టు ఉండాలని మేం ఆశించా మన్నారు. అందుకనే జాన్ అబ్ర హంను దృష్టిలో

## సిద్ధార్థ్ ఆనంద్

పెట్టుకునే ఆ పాత్రను రాసుకున్నాను అని అన్నారు.. తను ఇంకా మాట్లాడు తూ, జాన్ ఈసినిమాకు మా మొదటి ప్రాధాన్యతే కాదు. అతను మాత్రమే ఆ పాత్రకు న్యాయం చేస్తాడని, అతన్నే తీసుకోవాల నుకున్నానని అన్నారు. ఎందుకంటే సినిమాలో ఓ పవర్‌ఫుల్ ప్రతినా యకుడు ఉన్నపుడు ప్రేక్షకులు దాన్ని ఎంజాయ్ చేస్తారని, అందుకు తగ్గట్టే టీజర్‌లో ప్రతి సన్నివేశానికి ప్రేక్షకుల నుంచిఅమేజింగ్‌స్పందన వచ్చింద న్నారు.. షారూక్‌ఖాన్ కు పాత్ర ఢీకొట్టే నరరూప రాక్షసుడి లాంటి జాన్‌తనదైన నటనతో ప్రాణం పోశాడని అన్నారు. షారూక్,జాన్ అబ్రహం మధ్య సన్నివేశాలు సీట్ ఎడ్జ్‌గా ఉంటూ ప్రేక్షకులను థ్రిల్ చేస్తాయన్నారు. కాగా ఈచిత్రం జనవరి 25, 2023 న హిందీ, తెలుగు,తమిళ భాషల్లో విడుదల కానుంది.

## ఇంటివాడు కాబోతున్న యంగ్ హీరో నాగశౌర్య
### 20న అనూషతో బెంగళూరులో వివాహం

యంగ్ హీరో నాగశౌర్య ఓఇంటి వాడు కాబో తున్నారు.. ఈనెల 20న అనూషతో ఆయన వివాహం జరగనుంది.



బెంగళూరు జెవివి మారియట్ వివాహ వేడుకకు వేదిక కానుంది.. ఆరోజు ఉదయం 11.25 గంటలకు పెళ్లి ముహూర్తం ఖరారుచేశారు. కాగా నవంబర్ 19న మెహందీ వేడుకతో ప్రీ వెడ్డింగ్ వేడుకలు ప్రారంభంకానున్నాయి.. బెంగళూరులో రెండు రోజులపాటు ఈ వివాహ వేడుక అంగరంగ వైభవంగా జరగనుంది.

# 'ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం'

వెర్సటైల్ హీరో అల్లరి నరేష్ నటించిన తాజా చిత్రం ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం ఈనెల 25న థియేటర్లలో విడుదల కాబోతోంది.. ఏఆర్ మోహన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని జీస్టూడియోస్‌తో కలిసి హాస్య మూవీస్‌పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. ట్రైలర్‌తో టీమ్ ప్రమోషన్ వర్క్‌ను స్టార్ట్ చేయబోతోంది.. ట్రైలర్‌కు సంబంధించి థియేట్రికల్ , డిజిటల్ రిలీజ్ కోసం మేకర్స్ వేర్వేరు తేదీలను లాక్ చేశారు.. నవంబర్ 11న థియేట్రికల్ ట్రైలర్‌విడుదల కానుండగా, డిజిటల్ వెర్షన్ నవంబర్ 12న విడుదల చేస్తున్నారు. ఈచిత్రం ట్రైలర్‌ను సమంత నటించిన యశోద,



హాలీవుడ్ యాక్షన్ అడ్వెచర్ బ్లాక్ పాంథర్, వాకండ ఫరెవర్ చిత్రాలను ప్రదర్శించే అన్ని థియేటర్లలో విడుదల చేయ నున్నారు. ట్రైలర్ రిలీజ్ పోస్టర్‌లో అల్లరి నరేష్ అడవిలో గిరిజనులతో కలిసి నడుస్తూ సీరియస్‌గా కన్పిస్తున్నారు.. అతని పక్కనే ఒక వ్యక్తి నరేష్ చేయిపట్టుకుని రావటం కన్పిస్తోంది.. పోస్టర్ విడుదల తేదీని చూపిస్తోంది.. ఈచిత్రంలో అల్లరి నరేష్ గిరిజన ప్రాంతమైన మారేడుమిల్లిలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొని ఎన్నికల విదులు నిర్వహించే ప్రభుత్వ అధికారిగా ఇంటెన్స్ పాత్రలో కన్పించనున్నారు.. ఆనంది హీరోయిన్‌గా నటిస్తున్న ఈచిత్రంలో వెన్నెల కిశోర్, ప్రవీణ్, సంతప్ రాజ్ ముఖ్యపాత్రల్లో కన్పించనున్నారు. బాలాజీ గుత్తా సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రానికి శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నారు..

# ధనుష్ 'సార్' మాస్టారు ..మాస్టారు

ప్రముఖ నిర్మాత సూర్యదేవర నాగవంశీ నేతృత్వంలో పలు చిత్రాల నిర్మాణంతో దూసుకుపోతున్న ప్రసిద్ధ చిత్ర నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ స్టార్ యాక్టర్ ధనుష్‌తో జతకడుతూ సార్. చిత్రాన్ని శ్రీమతి సౌజన్య '(ఫార్చ్యూన్ ఫోన్ సినిమాస్ సంస్థ)తో కలిసి



నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ చిత్ర నిర్మాణ సంస్థ సార్ కు సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. సార్ ధనుష్‌తో సంయుక్తమీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెలుగు, తమిళంలో నిర్మిస్తున్న ఈ ద్విభాషాచిత్రం సార్ (తెలుగు),వాతి(తమిళం) నిర్మాణ కార్యక్రమాలు ముగింపు దశలో ఉన్నాయి. మరోవైపు చిత్రం పాటల ప్రచార పర్వం వైపు మేకర్స్ అడుగులువేశారు. ఇందులో భాగంగా చిత్రానికి సంబంధించిన తొలి గీతాన్ని గురువారం విడుదలచేశారు.. మాస్టారు.మాస్టారు. నా మనసును గెలిచారు.. అంటూ సాగే ఈ గీతానికి తమిళంలో ధనుష్, తెలుగులో రామజోగయ్యశాస్త్రి సాహిత్యం అందించటం విశేషం.. జివి ప్రకాష్ స్వరాలు , శ్వేతా మోహన్ గళం పోటీపడ్డాయని అన్పిస్తోంది. పాట చిత్రీకరణ కూడ అంతే నాయక, నాయికల భావోద్వేగాలు, కన్పించే దృశ్యాలు, వారి అభినయం ప్రేక్షకుల మనసుకు హత్తుకునేలా ఉన్నాయి.. కళాశాల నేపథ్యలో శేఖర్ మాస్టర్ నేతృత్వంలో చిత్రీకరించనున్న ఈ గీతం చిత్ర కథానుసారం హీరో ప్రవర్త, అతని మంచి మనస్తత్వం, గొప్పతనం గుర్తెరిగిన హీరోయిన్ సంయుక్త మీనన్ మనసు ప్రేమైక భావనకు గురైన సందర్భం.. ఆ ఊహల్లో. అలాంటి నేపథ ్యంలో వచ్చే గీతమిది.. కాగా ఇటీవలవిడుదలైన ప్రచార చిత్రాలు సార్ చిత్రంపైమంచి అంచనాలు పెంచేశాయి.. విద్యావ్యవస్థ తీరుతెన్నుల మీదుగాహీరో సాగించే ప్రయాణం అందులోని సమస్యలు,సంఘటనలు సార్ జీవితాన్ని ఏ తీరానికి చేర్చాయన్నది ఆసక్తి కల్గిస్తుందని నిర్మాతలు తెలిపారు.

# సహస్ర ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రొడక్షన్ నెం1 ప్రారంభం



సహస్ర ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రొడక్షన్ నెం1 చిత్రం పూజాకార్యక్రమాలు హైదరాబాద్‌లో లాంఛనంగా ప్రారంభం అయ్యాయి. విశ్వంత్ హీరోగా, శిల్పా మంజునాథ్ , రియా సచ్‌దేవ్ ప్రధాన పాత్రలుగా తెరకెక్కుతున్న ఈచిత్రం ద్వారా బసిరెడ్డి రానా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. బొమ్మరిల్లు భాస్కర్, సుద్దాల అశోక్ తేజ ఈచిత్రం ప్రారంభోత్స వంలో పాల్గొన్నారు. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కు తున్న ఈసినిమాకు రామ్ సినిమాటో గ్రఫీ అందిస్తున్నారు. హైదరాబాద్, కర్నూలు పరిసర ప్రాంతాల్లో ఈసినిమా షూటింగ్ జరుపుకోనుది.. నాగేంద్ర బుచ్చిరెడ్డి నిర్మిస్తున్న ఈచిత్రం రెగ్యులర్ షూటింగ్ ఈనెల14 నుంచి ప్రారంభం కానుంది.. సీనియర్ నటుడు సాక్షి రంగారావు తనయుడు సాక్షి శివ, శ్రీధర్‌రెడ్డి ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రం టైటిల్‌ఫస్ట్‌లుక్‌ను త్వరలో విడుదల కానుందని మేకర్స్ తెలిపారు.. సీట్‌ఎడ్జ్ క్రైమ్‌థ్రిల్లర్‌గా ఈచిత్రం రూపొందనుంది.

# 'నేను స్టూడెంట్ సార్'..

యంగ్ హీరో బెల్లంకొండ గణేష్ యాక్షన్‌థ్రిల్లర్ నేను స్టూడెంట్ సార్. ఎస్వీ2 ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో ప్రొడక్షన్ నెం2గా వస్తున్నఈచిత్రాన్ని 'నాంది' సతీష్ వర్మ నిర్మిస్తున్నారు. నూతన దర్శకుడు రాకేష్ ఉప్పలపాటి దర్శకత్వం వహిస్తున్నారు. దర్శకుడు కృష్ణచైతన్య కథను అందించారు.ఫస్ట్ లుక్ పోస్టర్ల ద్వారా ప్రధాన పాత్రలం దరినీ పరిచయంచేసిన మేకర్స్ తాజాగా ఓ ఫన్నీ వీడి యో ద్వారా సినిమా టీజర్ రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. ఈవీడియోలో గణేష్‌ను నేను స్టూడెంట్ సార్ టీజర్ గురించి వేర్వేరువ్యక్తులు అడగటం, ఫైనల్‌గా అతను తేదీని రివీల్ చేయటం ఆసక్తిగా ఉంది.. నేను స్టూడెంట్ సార్ టీజర్ నవంబర్ 12న విడుదలకానుంది.. పోస్టర్‌లో గణేష్ సీరియస్



లుక్‌లోకన్పిస్తున్నారు.అలాగే గణేష్ పై ఎటాక్ చేసేందుకు బస్‌లు చుట్టుముట్టటం గమనించ వచ్చు.. ఈచిత్రంతో అలనాటి నటి భాగ్యశ్రీ కూతురు అవంతిక దస్సాని హీరోయిన్‌గా పరిచయం కాబోతోంది.. సముద్రఖని, సునీల్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రానికి మహతిస్వరసాగర్ సంగీతం అందిస్తున్నారు..

# 'నచ్చింది గాళ్ ఫ్రెండూ'.. ఆకట్టుకుంటుంది..

ఉదయ్ శంకర్ హీరోగా నటించిన రొమాంటిక్ థ్రిల్లర్ మూవీ నచ్చింది గాళ్ ఫ్రెండూ.. జెన్నీఫర్ ఇమ్మాన్యుయేల్ నాయిక గా నటించింది. ఈచిత్రాన్ని శ్రీరామ్ మూవీస్ బ్యానర్‌పై అట్లూరి ఆర్.సౌజన్య సమర్పణలో అట్లూరి నారాయణరావు నిర్మించారు. గురుపవన్ దర్శకత్వం వహించారు. ఈనెల 11న ఈచిత్రం రిలీజ్ కానుంది.. ఈ సందర్భంగా చిత్ర విశేషాలను నిర్మాత అట్లూరి నారాయణరావు తెలిపారు.. ఆయన మాటల్లోనే.. హీరో నారా రోహిత్ నాకు మంచి మిత్రుడు. నిర్మాతగా ఫిల్మ్ ఇండస్ట్రీలోకి రావాలని అనుకున్న పుడు ఆయనకు చెబితే



ముందు డిస్ట్రిబ్యూషన్ సైడ్ ఇన్వాల్వ్ అవటం, బిజినెస్ తెలుసుకున్నాక ప్రొడ్యూసింగ్ చేస్తే బాగుంటుందని సలహా ఇచ్చారు.. అలా నారా రోహిత్ నటించిన సావిత్రి సినిమాను కొన్ని ఏరియాలు పంపిణీ చేశాం.. తర్వాత శ్రీవిష్ణు హీరోగా నీదీ నాదీ ఒకే కథ చిత్రాన్ని నిర్మించాం.. ఈసినిమా మంచి విజయాన్ని అందుకుంది.. మా సంస్థకు కమర్షియల్ సక్సెస్‌తోపాటు విమర్శకుల ప్రశంసలుకూడ దక్కాయి.. ఉదయ్ శంకర్‌నాన్న శ్రీరామ్ గారు మా గురువుగారు. ఉదయ్ నటించిన ఆటగదరా శివా... మిస్ మ్యాచ్ , క్షణ క్షణం వంటిచిత్రాలు చూశాక..ఆయన హీరోగా మంచిథ్రిల్లర్ హ్యూమర్ సినిమాలు చేయొచ్చు అన్పించింది.. చెన్నైలో కొందరు దర్శకులు, రచయితలు చెప్పిన కథలు విన్నా అవి ఆకట్టుకోలేదు.. గురుపవన్ తనకుచెప్పిన కథ గురించి ఉదయ్ మాతో డిస్కస్ చేశారు.. ఆ కథను మేమూ విన్నాం. బాగా నచ్చటం తో ఈసినిమాను సెట్స్‌మీదకు తీసుకెళ్లాం.. ఉదయ్ కామెడీబాగా డీల్ చేయగలడు.. అందుకే ఈచిత్రాన్ని కేవలం థ్రిల్లర్ ఎలిమెంట్స్‌తో కాకుండా కామెడీ, రొమాన్స్ చేర్చాం. .లవ్‌స్టోరీ అంటేకేవలం ఒకఅబ్బాయి అమ్మాయి వెంట పడటం , బాధ్యత లేకుండా తిరగటం చూపిస్తుంటారు. ఈసినిమా అలా ఉండదు.. మన యువతకూ కొన్ని లక్ష్యాలు, బాధ్యతలు, దేశంపట్ల ప్రేమ ఉన్నాయని చెబుతున్నాం..అదే ఈ మూవీలో ప్రత్యేకత.. ఉదయ్ రాజారాం పాత్రలో ఆకట్టుకునేలా నటించాడు.. హీరో యిన్‌క్యారెక్టర్ కూడ బాగుంటుంది.. మధునందన్ ఫ్రెండ్ రోల్ చేశాడు.. ఈ మూడు పాత్రల మధ్యే మేజర్ సినిమా సాగుతుంది.. ఇది రోడ్ జర్నీ మూవీ కాదు. కొన్ని సీన్స్‌ఉంటాయి. సినిమాషూటింగ్‌లోమేం ఎక్కడా ఇబ్బంది పడలేదు. సొంతంగా సినిమాను డిస్ట్రిబ్యూట్ చేస్తున్నాం.. దర్శకుడు గురుపవన్ కత ఎలా చెప్పాడో అలాగే బాగా తెరకెక్కించాడు..చెప్పిన షెడ్యూల్స్ చెప్పినట్టు కంప్లీట్ చేశాడు..ఒక టీంలా కష్టపడ్డాం..సినిమా బాగా వచ్చింది. మంచి విజయం సాధిస్తుందని ఆశిస్తున్నాం..త్వరలో ఉదయ్‌తో మరోసినిమా చేస్తున్నాం..అలాగే నారా రోహిత్ హీరోగా ఓచిత్రాన్ని, ఓ పెద్ద హీరోతో ఇంకో సినిమా ప్లాన్ చేస్తున్నాం.. ఇవన్నీ నెక్ట్స్ ఇయర్ సెట్స్ మీదకు వస్తాయి.



# లవ్,సస్పెన్స్ థ్రిల్లర్‌గా 'నేనెవరు'

కౌశల్ క్రియేషన్స్ పతాకంపై భీమినేని శివప్రసాద్-తన్నీరు రాంబాబు నిర్మాతలుగా, నిర్ణయ్ పల్నాటి దర్శకత్వం వహించిన చిత్రం 'నేనెవరు'.. పూనమ్ చంద్-కుమావత్ కిరణ్‌కుమార్ మోటూరి సహ నిర్మాతలు. ప్రముఖ ఎడిటర్ దివంగత కోలా భాస్కర్ తనయుడు కోలా బాలకృష్ణ హీరోగా నటిస్తున్నారు. ఈచిత్రంలో సాక్షిచౌదరి హీరో యిన్. తనిష్క రాజన్, గీత్‌షా సహాయపాత్రల్లో నటిస్తున్నారు. బాహుబలి ప్రభాకర్ విలన్‌గా నటిస్తున్నారు. రాధ గోపి తనయుడు ఆర్‌జి సారధి ఈచిత్రం ద్వారా సంగీత దర్శకుడిగా పరిచయం అవు తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈచిత్రాన్ని ఈనెల 25నప్రేక్షకులముందుకు తీసుకొస్తు న్నారు. ఇటీవల విడుదలైన టీజర్‌కు అనూహ్య స్పందన లభిస్తోందని, లవ్, ససె ్పన్స్ అండ్ క్రైమ్ థ్రిల్లరగా రూపందిన ఈచిత్రం కచ్చితగా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచు తుందని దర్శకుడు నిర్ణయ్ పల్నాటి తెలిపారు. హీరో కోలా బాలకృష్ణ , దర్శకుడు నిర్ణయ్, సంగీత దర్శకుడు అర్‌జి సారధిలకు చాలామంచి పేరు తెస్తుందని నిర్మాతలు భీమినేని శివప్రసాద్, తన్నీరు రాంబాబు పేర్కొన్నారు. ఈచిత్రంలో రాజా రవీంద్ర, దిల్ రమేష్, డిఎల్ రావు, తాగుబోతు రమేష్, వేణు, సుదర్శన్‌రెడ్డి,నీరజ ఇతర ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు.




# రోజంతా పరిమళభరితంగా..

చక్కని స్ప్రే లేదా పెర్‌ఫ్యూమ్ ఉపయోగిస్తే దాని ప్రభావంతో పరిమళాలు వెదజల్లడమే కాదు.. మనసు కూడా కాస్త ఉత్సాహంగా మారుతుంది. అయితే ఇలా చేయడం వల్ల వచ్చే పరిమళం కొద్ది



సమయం మాత్రమే ఉంటుంది. మరి, రోజంతా పరిమళభరి తంగా ఉండాలంటే మనం ఉపయోగించే బ్యూటీ ఉత్ప త్తులు, వేసుకునే దుస్తులు. తదితర విషయాల్లో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసుకుందాం రండి.

- ఉదయం స్నానం చేసిన తర్వాత సాయంత్రం వరకు రకరకాల పనుల మీద బయటకి వెళ్లి వస్తుంటాం. అటువంటప్పుడు ముఖం జిడ్డుగా అనిపిస్తే సబ్బుతో ఫేస్‌వాష్ చేసుకోవడం కంటే బేబీ వైప్స్‌తో తుడుచుకోవడం మేలు. ఫలితంగా మురికి తొలగిపోయి ముఖం తాజాగా కనిపించడమే కాదు. పరిమళభరితంగా కూడా ఉంటుంది.
- రోజంతా పరిమళభరితంగా ఉండాలనుకున్నప్పుడు అలంకరణలో భాగంగా ఉపయోగించే నెయిల్ పాలిష్ వంటివి కూడా సెంటెడ్ ఉత్పత్తులని ఎంపిక చేసుకోవడం మంచిది. అలాగే హెయిర్ స్ప్రే, బాడీ స్ప్రే.. వంటి వన్నీ ఉపయోగించి చెమట వాసన రాకుండా జాగ్రత్తపడాలి.



- చాలామందిలో పాదాకలు చెమట పట్టి వాసన వస్తుంటుంది. మీరూ ఇదే సమస్యతో సతమతమవు తున్నారా? అయితే స్నానం చేసిన తర్వాత కాళ్లను బాగా ఆరనిచ్చి సెంటెడ్ మాయిశ్చరైజర్ అప్లై చేయండి. అలాగే సాక్సులు ధరించేవారు వాటిలో పరిమళాలు వెదజల్లే పౌడర్ వేసినట్లయితే పాదాల నుంచి చెమట వాసన రాకుండా చెక్ పెట్టవచ్చు.
- శరీరం పరిమళభరితంగా ఉండాలంటే వేసుకునే దుస్తులు కూడా సుమాసనలు వెదజల్లడం చాలా ముఖ్యం. అందుకే దుస్తులు ఉతికేటప్పుడు ఫ్యాబ్రిక్ కండిషనర్లు వంటి ఉత్పత్తుల్ని వాడుతూనే, వార్డ్‌రోబ్‌లో భద్రపరిచేటప్పుడు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.
- చేతులు, మణికట్టు, మెడ భాగాల్లో తప్పకుండా పెర్‌ఫ్యూమ్ స్ప్రే చేసుకోవాలి. అలాగే స్ప్రే చేసుకున్న వెంటనే దాన్ని చేతో తాకకూడదు. అప్పుడే ఆ పరిమళం ఎక్కువ సమయం నిలిచి ఉంటుంది.

# గ్రామీణ మహిళల జీవితాల్లో వెలుగులు



**బాగా చదివి.. అయిదంకెల జీతమిచ్చే కొలువును సాధించింది. కానీ నైపుణ్యాలెన్ని ఉన్నా.. ఆర్థిక చేయూత లేక వెనుకబాటులోనే మగ్గిపోతున్న గ్రామీణ మహిళలను చూసిన ఆమె. వారి జీవితాల్లో వెలుగులు నింపాలనుకుంది. తన పథాన్ని మార్చుకుంది. ఆవిడ చేయూతతో ఇప్పుడు వెయ్యిమందికిపైగా మహిళలు వ్యాపార మార్గంలో రాణిస్తున్నారు. మంజరి శర్మ స్ఫూర్తి కథనమిది.**

ఐఐఎంలో చదివేటప్పుడు ప్రాజెక్టులో భాగంగా 2016లో బిహార్ ప్రభుత్వంతో కలిసి మంజరి మహిళా సాధికారతకు సంబంధించి పని చేసింది. ఇందు కోసం బెగుసారై, ఖగారియా, పాట్నా జిల్లాల్లోని మారుమూల గ్రామాలకు వెళ్లేది. అక్కడి మహిళలను కలుసుకునేది. వారి సాధికారతపై చర్చలు, అధ్యయనాలు జరిపేది. అప్పుడే స్థానిక మహిళల్లో చాలా నైపుణ్యాలున్నట్లు గుర్తించింది. ఇంటి పనులు, వ్యవసాయంతోపాటు పచ్చళ్లు, అప్పడాలు వంటివెన్నో చాలా రుచిగా తయారు చేసే వారిని చూసి ఆశ్చర్యపోయేది. స్వయం సహాయక బృందాలుగా ఉన్నా వారికి సరైన ఆర్థిక చేయూత లేదు. అదే వారు అభివృద్ధి సాధించలేకపోవడానికి కారణమని అర్థమైంది. ప్రాజెక్టు పూర్తయ్యాక ఓ కార్పొరేట్ సంస్థలో ఉద్యోగిగా చేరింది మంజరి.

**ఆలోచనతో..** ఉద్యోగంలో భాగంగా దేశమంతా పర్యటించేది మంజరి. ఎక్కడకు వెళ్లినా స్వయం సహాయక బృందాల కార్యకలాపాలను పరిశీలించేది. అన్ని చోట్లా అదే సమస్య. అందుకే గ్రామీణ మహిళలకు తనే సాధికారత కల్పించాలనుకున్నా అంటుంది మంజరి. 'ఆ ఆలోచన వచ్చాక ఉద్యోగానికి రాజీనామా చేశా. కొల్హాపూర్, సతారా, ఔరంగాబాద్, పుణె, అమరావతిలోని స్వయం సహాయక బృందాలను కలిశా. వారికి ఆహార భద్రత, రసాయనాల రహిత, పోషక విలువలున్న ఆహార పదార్థాల తయారీ గురించి వివరించా. ఆ ఉత్పత్తుల విక్రయ విధానాలనూ నేర్పించా. మార్కెటింగ్ మెలకువలపై శిక్షణ ఇచ్చా. వారందరికీ ఆర్థిక చేయూత కోసం 'ఫార్మ్ దీదీ' పేరుతో 2019లో ఫుడ్‌టెక్ స్టార్టప్ ప్రారంభించా. దీదీ బిజినెస్ యాప్‌లో వారి ఉత్పత్తులను పొందుపరిచి, వినియోగదారులకు నేరుగా విక్రయించుకునేలా చేశా. మహిళలందరూ వారికి తెలిసిన పచ్చళ్లు. చట్నీలు, చిరుధాన్యాలతో అప్పడాల వంటి ఉత్పత్తులను చేసి అమ్ము కోగలుగుతున్నారు. వీరికి సేంద్రియ వ్యవసాయం చేస్తున్న రైతులనూ అనుసంధానం చేశాను. 'ఫార్మ్ దీదీ' ద్వారా స్థానిక ఎన్జీవోలతో స్వయం సహాయక బృందాలను అనుసంధానం చేసి, అవసరమైన



ఆలోచనలు అందించేలా ఏర్పాటు చేశాం. దీంతో నా పరిధి 80 గ్రామాలకు విస్తరించింది. ఇప్పుడు వీళ్ల ఆహార ఉత్పత్తులు సహా ప్రమిదలు, రాఖీలు, పండుగ గిఫ్ట్‌బాక్సులు వంటి 20 రకాలకుపైగా ఉత్పత్తులను చేస్తున్నారు. ప్రస్తుతం 40 గ్రామాలకు చెందిన 108 స్వయం సహాయక బృందాల్లో సభ్యులుగా ఉన్న వేల మంది మహిళలు ఈ సంస్థ ద్వారా ఆర్థిక స్వాలంబన పొందారు. లక్షమందిని గ్రామీణులను వ్యాపార మార్గాన నడిపించాలనేదే లక్ష్యం' అంటోంది మంజరి. ❑

# గుడ్డు పెంకుతోనూ ఆరోగ్యం


కోడిగుడ్డు ఆరోగ్యానికి మేలు చేస్తుందని తెలుసు. దాని పెంకుతోనూ బోలెడు ఆరోగ్య ప్రయోజనాలున్నాయని తెలుసా!

- గుడ్డు సొనను ముఖానికి మాస్క్‌లా వేస్తుంటాం కదా! ఇకనుంచి గుడ్డు పెంకుల్ని పొడిచేసి రోజూ కొద్దిగా తీసుకోండి. దీనిలోని హ్యాలురోనిక్ ఆసిడ్ ముఖాన్ని మెరిసేలా చేస్తుంది. ఇతర పోషకాలు కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతాయి.
- అప్పుడప్పుడూ శరీరాన్ని డిటాక్స్ చేస్తుంటాం. ఆ పని గుడ్డు పెంకులూ చేస్తాయట. వీటి పొడిని రోజూ గ్లాసునీటిలో చిటికెడు కలుపుకొని తాగితే మలినాలు తొలగుతాయట.
- ముప్పయ్‌లోకి వచ్చినప్పటి నుంచే మనకు క్యాల్షియం తగ్గుతుంది. పిల్లలు పుట్టాక ఈ సమస్య మరీ బాధిస్తుంది. అందుకే క్యాల్షియం సప్లిమెంట్లూ సూచిస్తుంటారు. బదులుగా ఈ పెంకుల పొడిని తీసుకుంటే క్యాల్షియం అందడమే కాదు రక్తంలోని మెగ్నీషియం, ఫాస్పరస్, పొటాషియం స్థాయుల్నీ క్రమబద్ధం చేస్తుంది. మెటబాలిజాన్ని మెరుగుపరచి ఆస్టియోపోరోసిస్‌నూ దూరం చేస్తుంది.



- థైరాయిడ్ సమస్యలకూ చక్కని మందు,ర గుడ్డు పెంకుల పొడికి నిమ్మరసం కలిపి ఓ వారం ఫ్రిజ్‌లో ఉంచాలి. దీన్ని స్పూను చొప్పున తీసుకొని నీరు లేదా ఏదైనా జ్యూస్‌కు కలుపుకొని తాగాలి. కావాలంటే తేనెనీ జోడించుకోవచ్చు. పాలల్లో చిటికెడు పొడిని కలిపి తాగుతుంటే గ్యాస్ట్రిక్, అల్సర్ సమస్యలూ దూరమవుతాయి. కాబట్టి, ఇకనుంచి కూర, ఆమ్లెట్‌లో పొరపాటున చిన్న పెంకు పడినా ఇంట్లో వాళ్ల ఆరోగ్యం కోసమేనని చెప్పేయొచ్చన్న మాట. ❑

## చెలి చిట్కా



చెవుల్లోకి నీరు పోయి మూసుకుపోయాయా? డ్రైయ్యర్‌తో చెవుల్లోకి గాలి వెళ్లేలా చూసుకోండి. నిమిషంలో సమస్య దూరం. ❑

# చలిలో జొన్న పొత్తుల రుచులు



కణకణలాడే బొగ్గులపై.. మొక్కజొన్న కంకులని ఎర్రగా కాల్చి, వేడివేడిగా తింటూ ఉంటే వచ్చే ఆనందంకోట్లతో కొలవలేదనిది. మాటల్లో చెప్పలేనిది. దాంతో మాత్రమే సరిపెట్టుకోవడం ఎందుకు?

## మసాలా గింజలు..



**కావాల్సినవి:** మొక్కజొన్న గింజలు-కప్పు, బటర్-రెండు చెంచాలు, కారం-అరచెంచా, చాట్‌మసాలా- పావుచెంచా, నిమ్మరసం-చెంచా, సన్నగా తరిగిన కొత్తిమీర-రెండు చెంచాలు, ఉప్పు-తగినంత.

**తయారీ :** ముందుగా మొక్కజొన్న గింజలని ఉడికించుకుని ఈ నీళ్లని వార్చుకోవాలి. గింజలు వేడి ఉండగానే అందులో బటన్, చాట్ మసాలా, ఉప్పు, కారం, కొత్తిమీర వేసుకుని బాగా కలుపుకోవాలి. ఒక వేళ చాట్ మసాలా అందుబాటులో లేకపోతే మిరియాల పొడి, జీలకర్ర పొడి, గరంమసాలా వంటివాటిని ప్రత్యామ్నాయంగా వాడుకోవచ్చు.

## మొక్కజొన్న, టొమాటో పచ్చడి....



కావాల్సినవి: టొమాటోలు-రెండు, మొక్కజొన్న గింజలు-అరకప్పు, ఉల్లిపాయ-ఒకటి, పచ్చిమిర్చి-నాలుగు, ఉప్పు-తగినంత, పసుపు, పావుచెంచా, ఆవాలు-అరచెంచా, ఇంగువ-చిటికెడు, చింతపండు పేస్ట్-పావుచెంచా, నూనె-చెంచా, నిమ్మరసం-చెంచా.

**తయారీ :** టొమాటోలని ఉడికించకుని పైనున్న తొక్కలని ఒలిచి పక్కన పెట్టుకోవాలి. ఆ నీళ్ల వంపకుండా అందులోనే ఉల్లిపాయ ముక్కలు, మొక్కజొన్న గింజలు వేసి ఐదునిమిషాలపాటు ఉడికిచంఉకోవాలి. చల్లారాక టొమాటోలు, ఉల్లిపాయ, మొక్కజొన్న గింజలు, చింతపండు, ఉప్పు వేసి అన్నింటినీ కలిపి మెత్తగా మిక్సీ పట్టుకోవాలి. ఒక కడాయిలో కొద్దిగా నూనె వేసుకుని వేడెక్కాక అందులో ఆవాలు, ఇంగువ, పసుపు వేసుకోవాలి. అవి చిటపటలాడుతున్న ప్పుడు అందులో రుబ్బి పెట్టుకున్న పేస్ట్ వేసి ఐదునిమిషాలపాటు ఉడికించుకున్నాక దింపేసి చల్లా రాక అందులో నిమ్మరసం వేసుకోవాలి. ఇడ్లీల్లోకి బాగుంటుంది.

## పాయసం...



**కావాల్సినవి:** స్వీట్‌కార్న్ గింజలు-కప్పు, పాలు- అర లీటర్, తురుమిన బెల్లం- అరకప్పు, నెయ్యి-మూడు చెంచాలు, యాలకులు- రెండు

**తయారీ :** రెండు చెంచాల గింజలని పక్కన పెట్టుకుని, తక్కిన వాటిని మిక్సీలో వేసి మెత్తగా మరపట్టించుకోవాలి. ఒక పాన్‌లో పాలు పోసుకుని వాటిని బాగా మరిగించుకోవాలి. మరో పాన్‌లో నెయ్యివేసి మనం పక్కన పెట్టుకున్న మొక్కజొన్న గింజలని వేయించుకోవాలి. ఇష్టమైతే కాసిన ఎండుద్రాక్షలు, జీడిపప్పులు కూడా నెయ్యిలో వేయించుకుని పక్కన పెట్టుకోవాలి. ఇదే పాన్‌లో మరికొంత నెయ్యి వేసుకుని మిక్సీ పట్టి పెట్టుకున్న మొక్కజొన్న పిండిని వేసి తక్కువమట మీద పచ్చిపోయేంతవరకు వేయించుకోవాలి. బాగా వేగాక ఇందులో మరిగించుకున్న పాలను పోస్తూ ఉండలు లేకుండా కలుపుకోవాలి. ఆ తర్వాత బెల్లం తురుము వేసి అది కరిగేంతవరకూ గరిటెతో తిప్పుకోవాలి. ఆ తర్వాతే వేయించిన గింజలు, జీడిపప్పులు, యాలకులు వేసుకోవాలి. కావాల్సిన చిక్కదనం వచ్చాక పై నుంచి కాసింత నెయ్యి వేసి స్టౌ కట్టేయాఇ. రుచికరమైన కార్న్ పాయసం సిద్ధం.

## దోసెలు....



**కావాల్సినవి :** మొక్కజొన్న గింజలు - కప్పు, సెనగపిండి-ఐదు చెంచాలు, పచ్చిమిర్చి-రెండు, ఉప్పు-తీగినంత, సన్నగా తరిగిన కొత్తిమీర - రెండు చెంచాలు, నూనె-తగినంత.

**తయారీ :** మొక్కజొన్న గింజలు, పచ్చిమిరప కాయలని మెత్తగా మిక్సీ పట్టించుకోవాలి. అవసరమైతే కాసిని నీళ్ల కలుపుకోవచ్చు. ఒక పాత్రలో ఈ మిశ్రమం, సెనగపిండి, ఉప్పు కొత్తిమీర వేసి కలుపుకొంటే దోసెల పిండి సిద్ధం. ఇవి కొబ్బరి చట్నీతో రుచిగా ఉంటాయి.

## వడలు...



**కావాల్సినవి :** నానబెట్టిన సెనగపప్పు, అరప్పు, మొక్కజొన్న గింజలు-కప్పు, పచ్చిమిర్చి రెండు, అల్లం ముక్కలు - చెంచా, ఎండుమిర్చి-రెండు, ఉల్లిపాయముక్కలు-అరకప్పు, జీలకర్ర-అరచెంచా, కరివేపాకు-రెండు రెబ్బలు, కొత్తిమీర తరుగు-నాలుగు చెంచాలు, సెనగపిండి-పావుకప్పు, ఉప్పు-తగినంత, నూనె-తగినంత

**తయారీ :** ఒక పాత్రలో సెనగపప్పు, మొక్కజొన్న గింజలు, అల్లం, పచ్చిమిర్చి, కరివేపాకు, ఎండుమిర్చి వేసి బరకగా రుబ్బుకోవాలి. ఒకపాత్రలోకి ఈ మిశ్రమాన్ని తీసుకుని సెనగపిండి, కొత్తిమీర , జీలకర్ర, కొన్ని మొక్కజొన్న గింజలు, ఉప్పువేసి కలుపుకోవాలి. ఒక కడాయిలో నూనెపోసుని అందులో వడలు ఒత్తుకుని డీప్ ఫ్రై చేసుకోవాలి. గిన్నెలో అడుగున టిష్యూ పేపర్ వేసుకుంటే అధికంగా ఉన్న నూనె పీల్చుకుంటుంది. ❑

## ఆధ్యాత్మికం

# కపోతోపాఖ్యానం

సేవ, దానం, త్యాగం- ఇవన్నీ ఆత్మోన్నతికి దోహద పడేవే. శారీరకంగా, ధన రూపంగా, మంచి మాటల రూపంలో సేవలందించవచ్చంటారు. పరమగురువు చంద్రశేఖరేంద్ర సరస్వతీ స్వామి వారు. దానాన్ని ప్రశంసించిన శాస్త్రాలు పుచ్చుకోవడాన్ని తక్కువగా చేసి చూపించాయని అంటారు ఆయన. ఇవ్వడంలో గొప్పతనముందంటారు. ఆత్మోన్నతికై ఉపయోగించని, మనలోమార్పు తీసుకొని రాలేని సంఘసేవ వ్యర్థమంటారు.

త్యాగాన్ని గూర్చి వివరిస్తూ భారతంలోని కపోతోపాధ్యానం కథను చెబుతారు ఇలా-

ఒకవేటగాడు అరణ్యంలో వలపన్నాడు. దానిలో ఆడపావురం చిక్కుకొంది. వర్షం బోరున పడుతోంది. ఇతడు మగ పావురమున్న చెట్టుక్రింద నిలబడ్డాడు. వర్షం వెలిసింది. చీకటి పడింది. అపైన చలిగా ఉంది. కదిలే అవకాశం లేదు. వణుకుతూ అక్కడే ఉండిపోయాడు ఇతడు తన పెంటిన బాధించాడని కనుక ఇతడు బాధపడాలని చెట్టుపై నున్న మగపావురం భావించ లేదు. ఇతడు తన ఇంటికి వచ్చిన అతిథియని భావించింది. ముందు అతనికి చలి బాధను పోగొట్టాలని తన గూటినే పడగొట్టి అతనికి ఎదురుగా చితుకులనుంచింది. చెకుముకి రాళ్ళను తెచ్చి అతని ముందుంచింది. రాళ్ళను రాపిడి చేశాడు వేటగాడు. మంటవచ్చింది. చితుకుల మంటతో చలికాగాడు. ఇట్లా తనకు ఉపకారం చేసిన పావురాన్ని చూసి క్రూర ప్రవృత్తిపోయి బుట్టలోనున్న పావురాన్ని విడిచాడు. వచ్చిన అతిధి ఆకలితో బాధపడటం వల్ల తనకు పాపం చుట్టుకొంటుందని ఆడపావురం భావించి ఆ అగ్నిలో పడి ఆహుతై పోయింది. మగపావురమూ ఆత్మార్పణ చేసుకొంది. ఇతర ప్రాణులకోసం తమ ప్రాణాలనైనా త్యాగం చేయాలని కురల్ వంటి గ్రంథాలున్నాయి. పరోపకారార్థమిదం శరీరం అని కొన్ని వేల ఏండ్ల క్రిందటే మన మహర్షులు చెప్పారు. సేవ, దానం చేసిన రోజు, సుదినమే అవిలేని రోజు దుర్దినమే. త్యాగ గుణంలేని మనిషి మనిషేకాదు, పవుకాదు పక్షి కూడాకాదు అతని బ్రతుకే వ్యర్థం.

- రాచమడుగు శ్రీనావాసులు

# వారెదుట వాదనలొద్దు..

పిల్లలకు మార్కులు తక్కువ వచ్చినప్పుడు కారణం నువ్వే అంటూ తల్లి దండ్రులు ఒక్కరికి ఒకరు నిందించుకొంటారు. తండ్రి వారికి భయం చెప్పడంలేదంటే భార్య విరుచుపడుతారు. ఇలా అమ్మా నాన్నల మధ్య గొడవతో చిన్నారులు తీవ్రంగా ప్రభావింతులవుతారని మానసిక నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ప్రతి చిన్న విషయానికి వాదించుకునే దంపతుల పిల్లలు మానసికంగా ఆరోగ్యంగా ఉండలేరు. స్కూల్, చదువు వంటి విషయాలే ఆ చిన్నారుల మెదడుపై ఒత్తిడి కలిగిస్తుంటాయి. దానికితోడు తల్లిదండ్రులు నిత్యం అరుచుకుంటూ, తీవ్రంగా వాదించుకోవడం పిల్లల మనసు గాయపడుతుంది. వారి ఆలోచనలు, అనుభవాలను అమ్మానాన్నలతో పంచుకోవడానికి వెనుకడుగు వేస్తారు. ఇది పిల్లల్లో ఒంటరితనాన్ని నింపుతుంది. క్రామేపీ ఆత్మన్యూనతకు దారి తీసే ప్రమాదమూ లేకపోలేదు.

**తామే ఎక్కువంటూ...** తల్లిదండ్రుల్లో తామే ఎక్కువ, తమకే అన్నీ తెలుసని, ఒకరనుకుంటే, తాము చెప్పిందే సరైందంటూ మరొకరు భావించడం.. ఈ రెండు పద్ధతుల్లో ఏదీ సరి కాదంటున్నారు నిపుణులు. ఏ ఒక్కరూ సంపూర్ణ వ్యక్తులుగా ఉండటం కుదరదు. చిన్నారులను మంచి వ్యక్తులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత దంపతులిద్దరిదీ అనే విషయాన్ని మరవకుండా, ఒకరికొకరు గౌరవాన్ని ఇచ్చిపుచ్చుకోవడం నేర్చుకోవాలి. ఎదుటివారి లోపాలవల్ల సమస్యలెదురవుతుంటే దానికి చర్చావేదిక పిల్లఎదుట కాదు. వాళ్లు లేనప్పుడు మాట్లాడుకోవాలి. లేదంటే ఈ ప్రభావంతో చిన్నారుల మనసులో తల్లిదండ్రులపై గౌరవం తగ్గుతుంది. లేదా ఎవరో ఒకరికే తమ మద్దతు ఇవ్వడానికి పిల్లలు అలవడతారు. పెద్దవాళ్ల మాటకు మర్యాదనివ్వడం మానేస్తారు.



**అనుబంధ....** రోజూ తల్లిదండ్రులు ఏదో ఒక విషయంపై వాదించుకుంటూ, నిందలు వేసుకుంటుంటే ఈ ప్రభావం పెద్దవాళ్ల, పిల్లల అనుబంధంపైనా పడుతుంది. ఇరువురి నడుమ దూరం పెరుగుతుంది. తమ గురించి కన్నా, వారి భావోద్వేగాలకే విలువ నిస్తున్న అమ్మానాన్న అంటే చిన్నారుల హృదయాల్లో కోపం మొదలవుతుంది. ప్రేమరాహిత్యానికి గురై, బయటి వారి అభిమానం కోసం ఎదురుచూస్తారు. అది మరిన్ని సమస్యలకు దారితీస్తుంది. అలాగే పిల్లల విషయంలో తల్లి దండ్రుల భాగ స్వామ్యం ఉండాలి. చిన్నారులు ఏ విషయంలోనైనా వెనుక ఒడినప్పుడు పెద్ద వాళ్లు దాన్ని ఎదుటివారి తప్పుగా నిందించడం మానేయాలి. సమస్య గురించి పరిష్కరించడానికి కృషి చేయాలి. వీలైనంత ఎక్కువ సమయం వారితోగడపాలి. అప్పుడే వాళ్లకు పెద్దవాళ్లపై ప్రేమ, గౌరవం పెరుగుతుంది. ❑

# సెమీస్‌లో బోల్తాపడిన భారత్

ఆట

పది వికెట్ల తేడాతో ఇంగ్లండ్ అద్భుత విజయం

బ్యాటింగ్, బౌలింగ్‌లో గతితప్పిన టీమిండియా



**అడిలైడ్:** టి20 ప్రపంచకప్ సెమీస్‌పోరులో భారత జట్టు ఘోరంగా తడబడి ఓటమి పాలయింది. ఇంగ్లండ్‌చేతిలో చిత్తుగా ఓడి ఘోరపరాభవం ఎదుర్కొంది. భారత్ నిర్దేశించిన 169 పరుగులను ఇంగ్లండ్ ఒక్క వికెట్‌కూడా నష్టపోకుండా గెలిచింది. నాలుగు ఓవర్లు మిగిలి ఉండగానే లక్ష్యం ఛేదించింది. ఓపెనర్లు అలెక్స్ హేల్‌స 86 పరుగులు, కెప్టెన్ జోస్ బట్లర్‌లు 80 పరుగులతో చెలరేగి ఆడారు. ఇంగ్లండ్ ముందు టీమిండియా బౌలింగ్ తేలిపోయింది. పేసర్లు, స్పిన్నర్లు ఏ ఒక్కరు కూడా ప్రభావంచూపించలేకపోయారు. పవర్‌ప్లేలో భారత్‌కేవలం 38 పరుగులు మాత్రమేచేసింది. చివరిలో విరాట్‌కోహ్లీ, పాండ్యా ఆదుకోవడంతో ఆమాత్రం స్కోరయినా దక్కింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 168 పరుగులుచేసింది. ఓపెనర్లు కెఎల్‌రాహుల్ రోహిత్‌శర్మ మరోసారి నిరాశపరిచారు. ఓపెనింగ్‌జోడీ కేవలం తొమ్మిది పరుగులుమాత్రమేచేసింది. క్రిస్‌వోక్స్ వేసిన రెండో ఓవర్ నాలుగో బంతికే రాహుల్ ఐదు పరుగులుచేసాడు. నిర్లక్ష్యంగా ఆడి ఔట్ అయ్యాడు. రోహిత్‌శర్మ ఓర్పుతో ఉన్నట్లే కనిపించినా జోర్డాన్ వేసిన 8వ ఓవర్‌లో భారీషాట్ కొట్టబోయి బోల్తాపడ్డాడు. ఈ టోర్నీలో ఒక్కమ్యాచ్‌లోకూడా బోణి ఇవ్వని రాహుల్ రోహిత్ జోడీపై నెటిజన్లు విమర్శలు కురిపిస్తున్నారు. ఆడిన ఆరుమ్యాచ్‌ల్లో ఓపెనింగ్ అధ్వాన్నంగా ఉంది. ఈ టోర్నీలో రోహిత్ నెదర్లాండ్స్‌పై తప్ప మరే మ్యాచ్‌లోను చెప్పుకోదగ్గస్కోరు చేయలేదు. ఆరు మ్యాచ్‌లు కలిపి రోహిత్‌చేసిన పరుగులు 116 మాత్రమే. కీలకమైన సెమీఫైనల్‌లోనైనా చెలరేగుతారనుకుంటే తీవ్ర నిరాశపరిచారు.

ఇక చిన్న జట్లపైనే ఆడతాడనే అపవాదున్న కెఎల్‌రాహుల్ కీలకమైన సెమీస్‌లో మరోసారి తక్కువ స్కోరుకే పెవిలియన్‌చేరాడు. రాహుల్ కెరీర్‌లో ఇది రెండో టి20 ప్రపంచకప్ సెమీఫైనల్. 2019లో కివీస్‌పై జరిగినప్రపంచకప్ సెమీఫైనల్‌లోనూ కేవలం ఒకపరుగుమాత్రమే చేసాడు. టీమిండియా ఓటమి పాలయినా కోహ్లీ మాత్రం మరో రికార్డు సాధించాడు. అంతర్జాతీయ టి20ల్లో నాలుగువేల పరుగులుసాధించిన తొలి ఆటగాడిగా కోహ్లీ ఘనత సాధించాడు. అంతర్జాతీయ టి20ల్లో మొత్తం 115 మ్యాచ్‌ల్లో 4008 పరుగులతో కోహ్లీ నంబర్‌వన్‌గా ఉన్నాడు. ఒక సెంచరీ, 36 అర్థసెంచరీలుకూడా ఉన్నాయి. ప్రస్తుత సిరీస్‌లోనూ అత్యధిక పరుగుల రికార్డు విరాట్‌దే కావడం విశేషం. ఆరుమ్యాచ్‌ల్లో 296 పరుగులుచేసి అగ్రస్థానంలోనిలిచాడు. టి20 ప్రపంచకప్‌పోటీల్లో 100 బౌండరీలుసాధించిన ఆటగాడిగా కోహ్లీ మరో రికార్డుసాధించాడు.

ఈమ్యాచ్‌లో భారత్‌తరపున హార్థిక్‌పాండ్యా, కోహ్లీ మాత్రమే ప్రతిభను చూపారు. చివరి ఓవర్లలో చెలరేగి ఆడిన పాండ్యా 33 బంతుల్లోనే నాలుగుఫోర్లు ఐదు సిక్సుల సాయంతో 63 పరుగులుచేసాడు. కోహ్లీ 50 పరుగులుచేసాడు. రోహిత్‌శర్మ 27పరుగులు, సూర్యకుమార్ యాదవ్14, పరుగులుమాత్రమేచేసారు. ఇంగ్లండ్ బౌలర్లలో జోర్డాన్ మూడు వికెట్లు, వోక్స్,రషీద్ తలో వికెట్‌తీసారు.

## టీమిండియాను వెంటాడిన వైఫల్యాలు



### ఓపెనర్ల వైఫల్యమే సెమీస్ ఓటమికి కారణం

**అడిలైడ్:** వరుసవిజయాలతో జోరుమీదున్న టీమిండియాకు ఇంగ్లీష్‌జట్టు బ్రేకులు వేసింది. ఓపెనర్లు ఇద్దరే వికెట్‌నష్టపోకుండా మ్యాచ్‌గెలిచి ఇంగ్లీష్ సత్తాచూపించారు. ఇంగ్లండ్‌ను ఓడించి ఫైనల్‌కు చేరి పాక్‌ను కూడా ఓడించి టైటిల్ గెలవాలన్న లక్ష్యంతోఉన్న టీమిండియాకు సెమీస్ మ్యాచ్ తీవ్రంగా నిరాశపరిచింది. టీమిండియా పది వికెట్లతేడాతో ఓటమి పాలయి టోర్నీనుంచి నిష్క్రమించింది. ఓపెనింగ్‌జోడీ కెఎల్‌రాహుల్, రోహిత్‌లు ఆకట్టుకోలేకపోయారు. ఒకరురాణిస్తే మరొకరు విఫలం అయ్యారు. పాకిస్థాన్, నెదర్లాండ్స్, దక్షిణాఫ్రికా, బంగ్లాదేశ్, జింబాబ్వే, ఇంగ్లండ్‌లపై ఆశించినస్థాయిలో వీరు రాణించలేదు. పవర్‌ప్లేలో ఇద్దరూ నిర్లక్ష్యంచూపించారు. పెద్దగా స్కోరు కూడా జట్టుకు రాలేదు. ఓపెనర్లు విఫలం కావడంతో వన్‌డౌన్ బ్యాటర్ కోహ్లీ, మిడిలార్డర్ బ్యాటర్ సూర్యకుమార్‌పైనే భారం పడింది. వీరికి ఆల్‌రౌండర్ హార్థిక్ పాండ్యకూడా తోడయ్యాడు. పాక్‌తోమ్యాచ్‌లో కోహ్లీ 82 పరుగులతో అజేయంగా నిలిస్తే పాండ్యా 40 పరుగులతో రాణించాడు. దక్షిణాఫ్రికా చేతిలో టీమిండియా ఓటమి చెందినా సూర్య 68 పరుగులతోరాణించాడు. నెదర్లాండ్స్‌పై 51, కోహ్లీ 62 పరుగులుచేసారు. బంగ్లాదేశ్‌తో కోహ్లీ 64 పరుగులచేసి నాటౌట్‌గా నిలిస్తే సూర్య 30 పరుగులుచేసి ఇన్నింగ్స్‌లోరాణించాడు. ఇక ఇంగ్లండ్ మ్యాచ్‌లో కోహ్లీ అర్థశతకం బాదినా భారీ అంచనాల నడుమ బరిలోకి దిగినసూర్య 14 పరుగులకే పెవిలియన్‌చేరడం తీవ్ర ప్రభావంచూపింది. హార్థిక్ పాండ్యా 33 బంతుల్లో 63 పరుగులుచేసాడు. టీమిండియా అతికష్టం మీద 168 పరుగులుచేసింది. పేసర్ లేకుండానే టీమిండియా ప్రపంచకప్ బరిలోకి దిగింది. సీనియర్‌పేసర్ షమీ జట్టులోకి వచ్చాడు. డెత్ ఓవర్ల స్పెషలిస్టు భువనేశ్వర్‌కుమార్, యువ ఫాస్టబౌలర్ అర్ష్‌దీప్‌సింగ్, సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్, స్పిన్ ఆల్‌రౌండర్ అక్షర్‌పటేల్; పేస్ ఆల్‌రౌండర్ హార్థిక్ పాండ్యాలతో బలంగానే ఉన్నా బౌలింగ్ విభాగం విఫలం అయింది. లెగ్‌స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్‌ను బెంచ్‌కేపరిమితంచేసారు. ఫైనల్‌కు చేరాల్సిన సెమీస్‌లో ఇంగ్లండ్‌తోజరిగిన మ్యాచ్‌లో బౌలర్ల తీరు ఎంత తక్కువ చెప్పితే అంత మంచిది. టోర్నీ ఆసాంతం పవర్‌ప్లేలో దూకుడు చూపించలేకపోయింది. ఫీల్డింగ్‌కూడా చెత్తగా ఉంది. ఒకటిరెండు మ్యాచ్‌ల్లో కొన్ని సూపర్‌క్యాచ్‌లు మినహా అద్భుతాలేమీ జరగలేదు. ఇంగ్లండ్‌తోసెమీస్‌లో ఆడుతుంది టీమిండియాయేనా అన్న సందేహం వచ్చింది. పవర్‌ప్లేలో అయితే వికెట్‌నష్టపోయి 38 పరుగులేచేసింది. పాండ్యా మెరుపులు ఒక్కటే ఈమ్యాచ్‌లో టీమిండియా ఫ్యాన్స్‌కు కాస్త ఊరటనిచ్చింది. ఈ పరిణామాలతో ఓవైపు దాయాది పాక్ ఫైనల్‌కు చేరడం, టీమిండియా సెమీస్‌లోనే ఇంటిబాట పట్టడంతో రోహిత్‌శర్మ కెప్టెన్సీపై తీవ్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత ఏడాది కోహ్లీసేన సెమీస్ చేరకుండానే వెనుదిరిగిన అంశం తెలిసిందే. ఈసారైనా ట్రోఫీ సాధిస్తారన్న ఆశలను టీమిండియా రోహిత్‌సేన ఆవిరిచేసింది. ఆశలన్నీ అడియాసలుగానే మిగిలిపోయాయి.

## ఒత్తిడిని జయించలేకపోవడం వల్లే ఓటమి



### పోస్ట్‌మ్యాచ్ ఇంటర్వ్యూలో కెప్టెన్ రోహిత్

**అడిలైడ్:** ఇంగ్లండ్‌తో సెమీస్ గెలవలేకపోవడం ఘోర వైఫల్యం అని రోహిత్‌శర్మ అంగీకరించాడు. బంతితో ఏమాత్రం రాణించలేకపోయామని రోహిత్‌శర్మ అంగీకరించాడు. నాకౌట్ దశలోకి వచ్చేసరికి ఒత్తిడిని జయించాల్సిన అవసరం ప్లేయర్లకు ఉంటుందని, ఇక్కడ అది ఫలించలేదని విశ్లేషించాడు. ఒత్తిడిని ఎలా జయించాలనే అంశంపై ఇంకా పాఠాలనునేర్పించాల్సిన అవసరం లేదనీ గుర్తుచేసాడు. ఐపిఎల్ ప్లే ఆఫ్స్ వంటి ఒత్తిడి మ్యాచ్‌లు ఆడిన అనుభవం తమ జట్టుప్లేయర్లకు ఉందని ఒత్తిడిని అధిగమించే సామర్థ్యం వారికి ఉందని అన్నాడు. కొత్త బంతితో ఇన్నింగ్స్ ప్రారంభించిన విధానంకూడా సరిగ్గాలేదని రోహిత్ అన్నాడు. కొంత నెర్వస్ ఫీలయ్యారన్నాడు. అదేసమయంలో ఇంగ్లండ్ ఓపెనర్లు అద్భుతంగా ఆడారని ప్రశంసించాడు. భువనేశ్వర్ సంధించిన తొలి ఓవర్ స్వింగ్ అయినా బంతిని సరైన చోట ల్యాండ్‌చేయలేకపోయినట్లు అంగీకరించాడు. బ్యాటర్లు ఎలాంటి షాట్లు ఆడకుండా కట్టిపడేసేలా ప్రణాళికలు రూపొందించుకున్నామని అయితే అమలుచేయలేకపోయామన్నాడు. స్క్వేర్‌లెగ్ దిశగా భారీ పరుగులను ఇంగ్లండ్‌ఓపెనర్లురాబట్టుకున్నారని, అక్కడ కట్టడిచేయలేకపోయామని అన్నాడు. తాము ముందుగానే పసిగట్టినా బ్యాటర్ల దూకుడును నిలువరించలేకపోయినట్లు చెప్పాడు. బంగ్లా మ్యాచ్‌లో ఈ విషయంపై సక్సెస్ అయ్యామని, ఎక్కువ నెర్వస్ ఫీలవడంకూడా మ్యాచ్ ఓటమికి దారితీసిందని రోహిత్‌శర్మ అన్నాడు.

## ఐసిసి నంబర్‌వన్ ఎస్కైవై!



### 869 పాయింట్లతో టి20 ఫస్ట్‌ర్యాంక్

**న్యూఢిల్లీ:** టీమిండియా ఆటగాళ్లు సూర్యకుమార్ యాదవ్, అర్ష్‌దీప్‌సింగ్‌లు మంచి ర్యాంకులతో కొనసాగుతున్నారు. ఐసిసి విడుదలచేసిన టి20 బ్యాటింగ్ ర్యాంకుల్లో సూర్యకుమార్ అగ్రస్థానం సుస్థిరంచేసుకున్నాడు. ఆసీస్‌వేదికగా జరుగుతున్న టి20 ప్రపంచకప్‌లోనూ కేవలం ఐదు మ్యాచ్‌ల్లో 200కిపైగా స్ట్రైక్‌రేట్‌తో 225 పరుగులుచేసాడు. ఐసిసి ర్యాంకుల్లో 869 పాయింట్లుసాధించి తన తొలిర్యాంక్‌ను సూర్య నిలబెట్టుకోగలిగాడు. సూర్య తర్వాత మహ్మద్‌రిజ్వాన్ 830, డేవాన్ కాన్వే 779, బాబర్ ఆజమ్ 762, ఐడెన్ మార్క్రమ్ 748, టాప్ ఐదుగురి జాబితాలో ఉన్నారు. టి20 ప్రపంచకప్‌లో శ్రీలంక గ్రూప్‌స్టేజ్‌నుంచే వెనుదిరిగింది. ఆజట్టు టాప్ స్పిన్నర్ వనిందు హసరంగా మాత్రం ఐసిసి ర్యాంకుల్లో దూసుకుపోయాడు. బౌలింగ్ విభాగంలో అగ్రస్థానంలో ఉన్న రషీద్‌ఖాన్ 698 పాయింట్లను అధిగమించి హసరంగ 704 పాయింట్లుసాధించాడు. భారత యువబౌలర్ అర్ష్‌దీప్‌సింగ్ తన కెరీర్‌లోనే ఉత్తమ 23వ ర్యాంక్‌కు చేరాడు. ఇక ఆల్‌రౌండర్ల జాబితాలో హార్థిక్ పాండ్య 187పాయింట్లతో మూడో ర్యాంక్‌తో టాప్‌ఐదులో ఉన్నాడు. బంగ్లాదేశ్ కెప్టెన్ షకీబ్ అల్‌హసన్ 252 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు.

## డిపాజిట్ల రూల్స్ మార్చిన ఆర్‌బిఐ

**న్యూఢిల్లీ, నవంబరు 10:** ఆర్‌బిఐ కొంతకాలం క్రితం ఎఫ్‌డికి సంబంధించిన నిబంధనలను మార్చింది. రెపోరేటును పెంచుతూ ఆర్‌బిఐ నిర్ణయం తీసుకున్న తర్వాత అనేక ప్రభుత్వ, ప్రభుత్వేతర బ్యాంకులు కూడా ఎఫ్‌డిలపై వడ్డీరేట్లను పెంచడం ప్రారంభించాయి. ఆర్‌బిఐ ఫిక్స్‌డ్ డిపాజిట్ నిబంధనలలో పెద్ద మార్పు చేసింది. ఇప్పుడు మెచ్యూరిటీ పూర్తయిన తర్వాత మీరు మొత్తాన్ని క్లెయిమ్ చేయకపోతే, మీరు దానిపై తక్కువ వడ్డీని పొందుతారు. ఈ వడ్డీ సేవింగ్స్ ఖాతాపై వచ్చే వడ్డీకి సమానంగా ఉంటుంది. ప్రస్తుతం బ్యాంకులు సాధారణంగా 5 నుంచి 10 సంవత్సరాల సుదీర్ఘకాల వ్యవధి కలిగిన ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 5శాతం కంటే ఎక్కువ వడ్డీని అందిస్తాయి. పొదుపు ఖాతాపై వడ్డీరేట్లు 3శాతం నుంచి 4శాతం వరకు ఉంటాయి. ఈ మేరకు ఆర్‌బిఐ ఉత్తర్వులు జారీచేసింది. ఆర్‌బిఐ ఇచ్చిన సమాచారం ప్రకారం, ఫిక్స్‌డ్ డిపాజిట్ మెచ్యూర్ అయి ఆ మొత్తాన్ని చెల్లించకపోయినా లేదా క్లెయిమ్ చేయకపోయినా పొదుపు ఖాతా ప్రకారం దానిపై వడ్డీ రేటు లేదా మెచ్యూర్డ్ ఎఫ్‌డిపై నిర్ణయించిన వడ్డీరేటు, ఏది తక్కువ అయితే అది ఇవ్వబడుతుంది. ఈ కొత్త నిబంధనలు అన్ని వాణిజ్య బ్యాంకులు, చిన్న ఆర్థిక బ్యాంకులు, సహకార బ్యాంకులు, స్థానిక ప్రాంతీయ బ్యాంకుల్లో డిపాజిట్లపై వర్తిస్తాయి. ఇంతకు ముందు మీ ఎఫ్‌డి మెచ్యూర్ అయినప్పుడు, మీరు దానిని ఉపసంహరించుకోకపోతే లేదా క్లెయిమ్ చేయకపోతే, మీరు ఇంతకుముందు ఎఫ్‌డిచేసిన అదే కాలానికి బ్యాంకు మీ ఎఫ్‌డిని పొడిగించేది. కానీ ఇప్పుడు మెచ్యూరిటీలో డబ్బును విత్‌డ్రా చేయకపోతే దానిపై ఎఫ్‌డి వడ్డీ లభించదు.



## ఇండిగో పెయింట్స్‌లో 'ఐసిఐసిఐ ప్రు' వాటా పెంపు

**ముంబై, నవంబరు 10:** ఇటీవల భారత కంపెనీల్లో అనేక అంతర్జాతీయ సంస్థలు పెట్టుబడులు పెడుతున్నాయి. ఇదే క్రమంలో ప్రముఖ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్, సెక్యూరిటీస్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీ గోల్డ్‌మన్ శాచ్స్ ఇండిగో పెయింట్స్ లిమిటెడ్ షేర్లను కొనుగోలు చేసింది. గోల్డ్‌మన్ శాచ్స్ కన్ను ఇండిగో పెయింట్స్‌పై పడింది. తాజాగా కంపెనీకి సంబంధించిన 2,67,000 షేర్లను ఒక్కొక్కటి 1,343 రూపాయలు చెల్లించి కొనుగోలు చేసింది. దీంతో మొత్తం పెట్టుబడి విలువ 35.85 కోట్ల రూపాయలకు చేరింది.



ప్రముఖ ఇన్సూరెన్స్ సంస్థ ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ కూడా ఇండిగో పెయింట్స్‌లో తన వాటాను పెంచుకుంది. ఒక్కో షేరును రూ.1,343 చొప్పున బ్లాక్ డీల్‌లో కొనుగోలు చేసింది. ఈ క్రమంలో ఐసిఐసిఐ ఏకంగా 2,50,000 షేర్లను కొనుగోలుచేసింది. దీంతో ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీ వాటాల విలువ రూ.33.57 కోట్లకు చేరుకుంది. జులై-సెప్టెంబర్ 2022 కాలంలో ఇండిగో పెయింట్స్ కంపెనీలో బీమా కంపెనీ 6,75,906 షేర్లు లేదా 1.42 శాతం వాటాను కలిగి ఉంది. తాజా కొనుగోలుతో మరో 0.53 శాతం వాటా పెరగనుంది. అబుదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ, అశోక ఇండియా ఆపర్చునిటీస్ ఫండ్, స్మాల్-క్యాప్ వరల్డ్ ఫండ్, ఇండిగో పెయింట్స్‌లో వాటాను కలిగి ఉన్న ఇతర ప్రముఖ విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు. జులై-సెప్టెంబర్ 2022 త్రైమాసికంలో ఇండిగో పెయింట్స్ కంపెనీలో అబుదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ 6,41,953 షేర్లు లేదా 1.35 శాతం కలిగి ఉంది. ఇండిగో పెయింట్స్ జనవరి 2021లో ఐపిఓగా మార్కెట్లోకి ఎంట్రీ ఇచ్చింది. అప్పట్లో షేర్ ధర బ్యాండ్ రూ.1488-రూ.1490 మధ్య కంపెనీ నిర్ణయించింది. అయితే ఫిబ్రవరి 2021లో స్టాక్ ఎక్చేంజీల్లో రూ.2607.50 వద్ద లిస్ట్ చేయబడింది.

## మార్కెట్లను వీడని నష్టాలు



**ముంబై, నవంబరు 10:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిసాయి. ఉదయమే ప్రతికూలంగా ప్రారంభమైన సూచీలు రోజంతా అదే ధోరణిని కనబరచాయి. అమెరికాలో ద్రవ్యోల్బణం గణాంకాలు వెలువడనున్న నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఈక్విటీ మార్కెట్లు అప్రమత్తమయ్యాయి. ఆసియా-పిసిఫిక్ సూచీలు అదే దారిలో కొనసాగాయి. ప్రస్తుతం ఐరోపా మార్కెట్లు కూడా అప్రమత్తత పాటిస్తున్నాయి. చివరికి సెన్సెక్స్ 419.85 పాయింట్లు నష్టపోయి 60,613.70 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 128.80 పాయింట్లు క్షీణించి 18,028.20 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 81.76 రూపాయల వద్ద నిలిచింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, భారతీ ఎయిర్ టెల్, డాక్టర్ రెడ్డీస్, హిందుస్థాన్ యూనిలీవర్, హెచ్‌డిఎఫ్‌సి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. యాక్సిస్‌బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్, టైటాన్ కంపెనీ, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, అల్ట్రాటెక్ సిమెంట్స్, మారుతి సుజుకి, టాటా స్టీల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

## యాక్సిస్ బ్యాంకు షేర్లు డల్


**ముంబై, నవంబరు 10:** యాక్సిస్ బ్యాంకు షేర్లు భారీగా నష్టపోయాయి. గురువారం బ్యాంకు షేరు దాదాపు 3శాతం క్షీణించి, 848.20 రూపాయల వద్ద ఉంది. అయితే మార్కెట్లో స్టాక్ నష్టాలకు కేంద్ర ప్రభుత్వం తన వాటాలను విక్రయించాలని ఆలోచనలో ఉండడమేనని వెల్లడైంది.

యాక్సిస్‌లో ప్రభుత్వం స్పెసిఫైడ్ అండర్‌టేకింగ్ ఆఫ్ ద యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా కింద దాదాపు 1.55శాతం వాటాను కలిగి ఉంది. అంటే మొత్తం 4.65 కోట్ల షేర్లను కలిగి ఉంది. ఈ పెట్టుబడుల విలువ దాదాపు రూ.4 వేల కోట్ల కంటే పైనే. ఒకవేళ ఇదే గనుక జరిగితే ప్రభుత్వం పూర్తిగా యాక్సిస్‌బ్యాంకు నుంచి వైదొలిగినట్లుఅవుతుంది. అమెరికాలోని బోస్టర్ ఆధారితబైన్ కేపిటల్ ఈ రోజు మార్కెట్లో బ్లాక్ డీల్ ద్వారా యాక్సిస్ బ్యాంకులో 1.24శాతం వాటాను విక్రయించింది. ఈ షేర్ల విక్రయ విలువ దాదాపు రూ.3,400 కోట్లుగా ఉంది. వరుసగా కంపెనీ షేర్ల ధర పతనం కావడంపై ఇన్వెస్టర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చాలా మంది రిటైల్ ఇన్వెస్టర్లు భారీగా తమ సంపదను కోల్పోయారు. పదిరోజులకాలంలో యాక్సిస్‌బ్యాంకు పెట్టుబడిదారుల్లో కలవరం మొదలైంది. ప్రస్తుతం యాక్సిస్ బ్యాంకు మార్కెట్ విలువ రూ.2.61 లక్షల కోట్లుగా ఉంది.



## బేయర్ షేరుకు రూ.100 డివిడెండ్

**ముంబై, నవంబరు 10:** దేశంలో పంట రక్షణలో బేయర్ అగ్రో కెమికల్స్ పరిశ్రమలో అగ్రగామిగా ఉంది. పంట సంరక్షణ, విత్తనాలు, పర్యావరణ శాస్త్రాల్లో కంపెనీకి మంచిగుర్తింపు ఉంది. తాజాగా ఫలితాలు విడుదల చేసిన కంపెనీ ఒక్కో షేరుకు రూ.100 మధ్యంతర డివిడెండ్‌ను ప్రకటించింది. దీనికి సంబంధించి కంపెనీ బోర్డు డైరెక్టర్లు సెబీకి తెలిపారు. దీనికి ఈ నెల 19ని రికార్డు తేదీగా కంపెనీ నిర్ణయించింది. షేర్‌హోల్డర్లకు డిసెంబర్ 8న డివిడెండ్ బదలీ చేయబడుతుందని కంపెనీ తెలిపింది. ప్రస్తుతం కంపెనీ మార్కెట్ విలువ 21,344.80 కోట్ల రూపాయలుగా ఉంది. ఈ ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో కంపెనీ లాభం 162.6 కోట్ల రూపాయలుగా నమోదైంది. గత సంవత్సరం ఇదే కాలానికి కంపెనీ లాభం రూ.154.1 కోట్లుగా ఉంది. ఈ కాలంలో లాభాల్లో 5.51 శాతం వృద్ధి నమోదైంది. గురువారం ఎన్ఎస్ఇలో ఈ షేరు రూ.4,735 వద్ద ట్రేడయింది. షేర్ యేడాది గరిష్ట ధర రూ.5,667.75 వద్ద ఉండగా, యేడాది కనిష్ట ధర రూ.4,218.05గా ఉంది.



## ట్విట్టర్ ఖాతాలకు 'అధికారిక' ట్యాగ్..మళ్లీ వెనక్కి

**వాషింగ్టన్, నవంబరు 10:** ట్విట్టర్‌ను కొనుగోలు చేసిన అపర కుబేరుడు ఎలాన్ మస్క్, ఇప్పటికే ఈ మాధ్యమంలో అనేకమార్పులకు శ్రీకారం చుట్టారు. ట్విట్టర్ ఖాతాల బ్లూ టిక్ కోసం నెలకు 8 డాలర్లు వసూలు చేస్తామని వెల్లడించారు. అయితే దీని వల్ల నకిలీ ఖాతాలు కూడా బ్లూ టిక్‌ను పొందే ప్రమాదముందని ఆందోళనలు వ్యక్తమయ్యాయి. దీంతో ట్విట్టర్ 'అధికారిక' ట్యాగ్ అనే ఫీచర్‌ను తీసుకొచ్చింది. ప్రభుత్వ అధికారిక ఖాతాలు, ప్రముఖ వ్యాపార ప్రొఫైళ్లకు ఈ ట్యాగ్‌ను జత చేయనున్నట్లు సంస్థ ప్రకటించింది. అన్నట్లుగానే బుధవారం సాయంత్రం నుంచి కొన్ని ఖాతాలకు ఈ అధికారిక ట్యాగ్‌ను జత చేశారు. భారత్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోడీతో పాటు పలువురు కేంద్ర మంత్రులు, రాజకీయ, క్రీడా ప్రముఖులు పలు మీడియా సంస్థల ఖాతాలకు ఈ ట్యాగ్ కనిపించింది. అయితే వీరితో పాటు కొందరు ప్రభుత్వేతర వ్యక్తుల ఖాతాలకు కూడా ఈ బ్యాడ్జ్ జతచేయడం గందరగోళానికి దారితీసింది. దీంతో గంటల వ్యవధిలోనే ఈ ఫీచర్‌ను ట్విట్టర్ తొలగించింది. ఈ మార్పును గుర్తిస్తూ అమెరికన్ యూట్యూబర్ మార్కస్ బ్రౌన్‌లీ ట్వీట్ చేశారు. తొలుత తన ఖాతాకు అధికారిక ట్యాగ్ వచ్చిందని పేర్కొన్న బ్రౌన్‌లీ ఆ తర్వాత అది కనిపించకుండా పోయిందని తెలిపారు. దీనికి ఎలాన్ మస్క్ కూడా స్పందించారు.ఇప్పుడే దాన్ని తొలగించామని రాసుకొచ్చారు.



## వాణిజ్యం

### రూ.55,575 కోట్ల జిఎస్‌టి ఎగవేత

**న్యూఢిల్లీ, నవంబరు 10:** రెండేళ్లలో 55,575 కోట్ల రూపాయలు విలువ చేసే జిఎస్‌టి మోసాలను గుర్తించినట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. ఖజానాకు ఈ రకంగా నష్టం కలిగించిన దాదాపు 700 మందిని అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. జిఎస్‌టి ఇంటెలిజెన్స్‌కు చెందిన డైరెక్టరేట్ జనరల్ (డిజిజిఐ) అధికారులు 22,300 నకిలీ జిఎస్‌టి ఐడి నంబర్లను గుర్తించినట్లు వెల్లడించారు. జిఎస్‌టి సంబంధిత మోసాలను గుర్తించేందుకు 2020 నవంబరు 9న ప్రభుత్వం ప్రత్యేక డ్రైవ్‌ను ప్రారంభించింది. నాటి నుంచి ఇప్పటి వరకు ఈ మోసాలను గుర్తించినట్లు తెలిపారు. ఈ కేసుల్లో ఎంత మొత్తం రికవరీ చేశారనే అంశాన్ని జిఎస్‌టి అధికారులు వెల్లడించలేదు. విశ్వసనీయ సమాచారం, డిజిజిఐ, డిఆర్‌ఐ, ఆదాయ పన్ను, ఇడి, సిబిఐ మధ్య సమన్వయం వల్లే నిందితుల గుర్తింపు సాధ్యమైందని తెలిపారు. జిఎస్‌టి ఎగవేతను అరికట్టేందుకు అధికారులు పలు చర్యలు చేపట్టిన విషయం విదితమే. రిజిస్ట్రేషన్ తనిఖీ, ఇ-వే బిల్లులు, జిఎస్‌టి రిటర్నుల ధ్రువీకరణ, ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ క్లెయింపై పరిమితి వంటి చర్యలతో ఎగవేతను అరికడుతున్నారు. ఫలితంగానే నెల వారీ జిఎస్‌టి వసూళ్లు రికార్డుస్థాయిలో పెరుగుతున్నాయని అధికారులు తెలిపారు.



### క్షీణించిన టాటా మోటార్స్!

**న్యూఢిల్లీ, నవంబరు 10:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో టాటా మోటార్స్ ఫలితాలు అనుకున్నస్థాయిలో లేకపోవడంతో గురువారం సంస్థ షేరు 5శాతం పతనమైంది. జాగ్వార్ ల్యాండ్ ఓవర్ అమ్మకాలు ఆశ్చర్యపరిచినా, దేశీయ లాభాలు ఈ అంచనాలను అందుకోలేక మార్కెట్‌ను నిరాశపరిచాయి. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన జులై-సెప్టెంబర్‌లో నికర నష్టాలు భారీగా తగ్గి రూ.945 కోట్లకు పరిమితమయ్యాయి. గతేడాది ఇదే సమయంలో ఏకంగా రూ.4,442 కోట్ల నష్టం వచ్చింది. ఆదాయం కూడా రూ.62,246 కోట్ల నుంచి 80,650 కోట్ల రూపాయలకు చేరింది. ఇక స్టాండెలోన్ నికర నష్టాలు కూడా రూ.659 కోట్ల నుంచి తగ్గి రూ.293 కోట్లకు పరిమితయ్యాయి. మొత్తం ఆదాయం 11,197 కోట్ల రూపాయల నుంచి 15,142 కోట్ల రూపాయలకు చేరింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.